Issued on 1ɔ 2-61

Volume VIII
No 1

30ht June, 1960
(Thursday)
9th Ashadha
1882 S E

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Part II —Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Papers laid on the Table Annual reports on the working and affairs of the Hyderabad Allwyn Metal Works Ltd and the Hyderabad Asbestos Cement Products L'd Rules made under clause (V) of sub-section (4) of section 126 of the Hyderabad Gram Panchayat Act, 1956	[1—2]
Government Bill The Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1960 (as reported by the Joint Select Committee) —Discussion not concluded	[2—64]

Note – *at the commencement of the speech denotes confirmation not received in time from the Member

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

(Part II—Proceedings other than Questions and Answers)

OFFICIAL REPORT

Seventh day of the Tenth Session of the
Andhra Pradesh Legislative Assembly

Andhra Pradesh Legislative Assembly

Thursday, the 30th June 1960

The House met at Half Past Eight of the Clock.

[Mr Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(See Part I)

PAPERS LAID ON THE TABLE

Annual Reports on the working and affairs of the Hyderabad Allwyn Metal works Ltd., and the Hyderabad Asbestos Cement Products Ltd.

**The Chief Minister (Sri D. Sanjivayya)*:- I beg to lay on the Table the Annual Reports on the working and affairs of the Hyderabad Allwyn Metal works Ltd., and the Hyderabad Asbestos Cement Products Ltd., the Audit Reports and the comments upon or supplement to the Audit Report made by the Comptroller and the Auditor General of India thereto for the periods 1956-57, 1957-58, 1958-59 and 1956, 1957 and 1958 respectively in compliance with section 639(2) of the Company's Act, 1956.

Mr. Speaker:- Papers laid on the Table.

Rules made under clause V of Sub-Section (4) of Section 126 of the Hyderabad Gram Panchayat Act, 1956.

**The Minister for Planning (Sri P. Ranga Reddy)*:- I beg to lay on the Table under sub-section (1) of section 126 of the Hyderabad Gram Panchayat Act, 1956, a copy of the Rules made in exercise

of the powers conferred by clause (v) of sub-section (4) of section 126 of the said Act and notified in the Andhra Pradesh Gazette, Rules Supplement to Part-I dated the 17th March, 1960 and Andhra Pradesh Gazette No 5 Rules Supplement to Part-I, dated the 26th May, 1960

Mr. Speaker Papers laid on the Table

GOVERNMENT BILL

The Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1960 (as reported by the Joint Select Committee,

**The Deputy Chief Minister (Sri K V Ranga Reddy)* – I beg to move that the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1960 as reported by the Joint Select Committee be read a second time.

Mr. Speaker Motion moved

(Pause)

మిస్టర్ స్పీకర్ :— 5 రోజులు జనరల్ డిస్కషన్ తరువాత 3 రోజులు clause by clause చర్చిస్తాము. బిల్లు పూర్తిచేస్తాము. తమరంతా సవరణలు ఎల్లుండి సాయంత్రము 2 గంటలలోపల ఇవ్వండి.

(శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) :— సాయంత్రమయితే బ్రాసుకోవడానికి వీలుగా వుంటుంది. 3వ తారీఖు 10 గంటలకు ఇస్తాము అధ్యక్షా

మిస్టర్ స్పీకర్ :— పరశివ తారీఖు 10 గంటలకు ఆఫీసులో ఇవ్వండి.

(శ్రీ కె. వి. రంగారెడ్డి :— అధ్యక్షా, జాయింటు సెలక్టు కమిటీ నుంచి వచ్చిన దివోట్టవల్ల సూర్యవు బిల్లులో చాల మార్పులు కలిగినవి. నేను వాటిని గురించి విపులముగా మనవిచేయదలచుకోవ్వాను. ఈ బిల్లు చాల ముఖ్యమైనది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో వుండే మొత్తము ప్రజలు జీవితానికి సంబంధించినది అని చెప్పి తే. అతిశయోక్తి కాదు. పెద్దమనుషులు కొందరు మాటికి 250 మంది వున్నప్పటికి దాని బిల్లు ఉంటే అయ్యింది మాటికి మాత్రమేనంటే సంబంధించినది కనుక ఇది చాల ప్రాముఖ్యమైన బిల్లు అని మనవిచేస్తున్నాను. దీని ఉద్దేశాలు రెండు ఒకటి, ఉన్నతి పాటా వారాలనేది. రెండవది, పేద ప్రజలకు భూమి అవివాలనేది. ఉన్నతి చాలా వారాలనే దృష్టితో ఎవరూ సెక్షను చేసుకోవ్వారో వారి భూమికి యజమానులుగా ఉంటే ఉన్నతి ఎప్పుడు ఆపుతుందనే సిద్ధాంతము అంగీకరించవలసిన

బీదలకు భూములు రాబట్టేదానిలో ఉత్పత్తికి భంగకరము కాకుండా చూడవలెనని అంగీకరించ బడింది కౌలుదారులు అందరు కూడ భూమికి యజమానులు అయ్యేఅవకాశము కలిగించబడింది ఉత్పత్తి దెబ్బతినకుండా exemptions పెట్టబడినవి

భూమికి యజమానులుగా వుండే విషయంలో— హైదరాబాద్ యాక్టులో చెనన్సి, సీలింగ్ రెండూ వున్నాయి ఆ రెండూ ఒకే యాక్టులో చూపించారు ఇప్పుడు సీలింగ్‌ను వేరు, చెనన్సీని వేరు చేశారు అందువల్ల భూమికి యజమానులు అయ్యే భాగం చెనన్సీలో పోయింది సీలింగ్ భాగం సీలింగ్‌లో వుంది ఇప్పుడు వున్నది సీలింగ్ బిల్లు కనుక సీలింగ్ వరకే మనవిచేస్తున్నాను

దీనిలో ఏకరాల మీద సీలింగ్ పెట్టాలా లేక ఆదాయం మీద సీలింగ్ పెట్టాలా అనేది వివాదగ్రస్తమైన విషయమైంది భారతదేశంలో వున్న అన్ని రాష్ట్రాల వారు ఇది వివాదగ్రస్తమైన విషయమని అంగీకరించారు ప్రతి state లో కూడ ఒక విధానాన్ని అవలంబించారు ఇప్పటి మన ఆంధ్రప్రదేశ్ పూర్వం రెండు రాష్ట్రాలుగా వుండేది తెలంగాణా state లో ఇదివరకు ఒక చట్టం వుంది ఆంధ్రా state లో ఇటువంటి చట్టం లేదు. అయితే రెండు states కలసి ఆంధ్రప్రదేశ్ అయినది కనుక అంత ప్రాంతానికి ఒకే చట్టం చేయాలని ప్రయత్నం చేసి ఆవిధంగా ఒక చట్టం చేయబడింది మన ఉద్దేశం, కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం కూడా రెండు రాష్ట్రాలు కలసిన తదుపరి ఈ రాష్ట్రం, ఆ రాష్ట్రం అనే భేదం సాధ్యమైనంత వరకు తొలగించాలనేది. అందువల్ల ఏ చట్టం చేసినా రెండు ప్రాంతాలకు కలిపి ఒకే చట్టం చేయాలనే అభిప్రాయం కేంద్ర ప్రభుత్వానికి, మనకు కూడా వుంది కనుక ఆ రీతిగా ఈ చట్టం చేయబడింది. దానిలో వున్న క్లాజుల గురించి ఆలోచించేముందు, గౌరవ సభ్యులు మన దృష్టిలో ఒక విషయం వుంచుకోవాలి. ఇతర రాష్ట్రాలలోని బిల్లులకంటె తెలంగాణాలో వుండిన బిల్లు కొంత విన్నంగా వుంది. దానికి కారణాలు ఏమైనప్పటికి అది అలా వుంది. ఆంధ్రరాష్ట్రంలో అసలు చట్టం లేదు. రెండు ప్రాంతాలకు కలిపి ఒక చట్టం చేయాలంటే అనేక చిక్కులకు గురికావలసి వచ్చింది. ప్రధానంగా సీలింగ్ ఎంత పెట్టాలి ? ఏకరాల మీద పెట్టాలా లేక ఆదాయం మీద పెట్టాలా ? అనే విషయంలో భేదాభిప్రాయాలు వున్నాయి. ఆదాయం మీద పెట్టినా, ఏకరాల మీద పెట్టినా ఒకటే అభిప్రాయం మాకు వుంది. అది నిజమేనని రుజువు చేయటానికి వేను ప్రయత్నిస్తాను. ప్లానింగ్ కమీషనే వారు ఒక లెక్కవేసి మాకు చూపారు కాని ఆదాయాన్ని సీలింగ్ పెట్టమని వారు ఎక్కడా చెప్పలేదు. ఈరా

యంపై సీలింగ్ పెడితే వ్యవసాయం చేసేవాడు రు 3600 కంటే ఎక్కువ సంపాదించకూడదని పెట్టవలసి వస్తుంది వ్యవసాయం చేసేవాడికి రు 3,600/లే కాదు, రు 3,60,000 లు సంపాదించుకొనే అవకాశం వుంది కాబట్టే వ్యవసాయం చేసే భూమిపై సీలింగ్ పెట్టాలని చెప్పారు అంటే రు 3,600 ఆదాయం పరిమితిగల భూమిని వారికి ఇవ్వాలని అన్నారు. అంటే 3,600 ఆదాయంవచ్చే ఎకరాలను వారికి ఇవ్వాలని వారు చెప్పారు కాని 3,600 ఆదాయాన్ని వారికి ఇవ్వమని ఎక్కడా చెప్పలేదు తెలంగాణా యాక్టులో కూడా రు. 3,600 లనే కొంత బద్దిగా తీసుకొని తరి భూమి అయితే ఇంత, కుష్కి అయితే ఇంత అని చూపించారు అందువల్ల ఎకరాలని నిర్ణయించారన్న మాట. తెలంగాణా యాక్టులో రు 3,600 లను చూపించవలసిన అవసరం ఎందుకు కల్గించంటే ఎకరాలను నిర్ణయించే ఎలి లాండ్ కమిషన్ వారిపై వదిలిపెట్టబడింది లాండ్ కమీషన్ వారు ఎకరాలను నిర్ణయించేటప్పుడు రు 3,600 లను చూసుకోవాలని నిర్ణయించారు, అంతే కాని 3,600 ఆదాయంమీదనే ఇది వుండాలని నిర్దేశించలేదు. ఇప్పుడు ఎకరాలను నిర్ణయించేపని లాండ్ కమీషన్ మీద వదలలేదు మేమే నిర్ణయించాము కనుక రు 3,600 లను దృష్టిలో పెట్టుకొన్నామా, లేక రు 4,800 లను దృష్టిలో పెట్టుకొన్నామా అనేది చూపించవలసిన అవసరం లేదు అలా మీరే ఎందుకు నిర్ణయించారని గౌరవ సభ్యులు అడగవచ్చు తెలంగాణాలో అవి లాండ్ కమిషన్‌కు వదలటంవల్ల దానిలో అనేక అవకతవకలు ఏర్పడ్డాయి. ఆ అవకతవకలు లేకుండా వుండటానికి మేమే చట్టంలో ఎకరాలను నిర్ణయించాము. దానిని పెంచే, తగ్గించే అధికారం కమీషన్‌కు లేదు. తెలంగాణాలో లాండ్ కమిషన్ వారు wet land ను రెండు విభాగాలుగా చేశారు. 8-16 అణాల మధ్యగల భూమికి family holding 8 ఎకరాలు వుండాలని, 8 అణాల కంటే తక్కువ ఎంతవున్నా 9 ఎకరాలు వుండాలని అన్నారు. దానికి 4½ పెట్టు సీలింగ్ అన్నారు. సాధారణమైన జ్ఞానంకలవాడు కూడా దీనిలో వున్న తప్పును తెలుసుకోంటారు. 8 అణాల వంట వచ్చేదానికి ఎన్ని ఎకరాలు వుంటుందో 16 అణాలు వచ్చేదానికి అన్ని ఎకరాలే family holding అని చెప్పటం అశాస్త్రీయంగా వుంది. అందువల్ల 8 అణాల వానికి 16 అణాల వానిలో సగం కలిపేటప్పటికి అవుతుంది. 16 అణాల వానికి 20 ఇస్తామంటే 8 అణాల వానికి 10 ఇచ్చినట్లే అయింది. అందువల్ల ఇద్దరికీ ఎంత తేడా వున్నదో చెప్పవచ్చును. ఒక వ్యక్తిపై సీలింగ్ పెట్టడం వారి జీవితాన్ని నిర్భంధంలో పెట్టినట్లుంది. వారికి ఇంత భూమివుంది అనే హక్కుండాలి కదా. ఆ విధంగా వారికి గ్యారంటీ ఇవ్వటంలేదు. లభిస్తే పంట లభిస్తుంది, లేకపోతే అదే వుండదు అని చెప్పి వారి జీవితాలను

ఎంచుకోవటంలో పెట్టటం న్యాయమైన పద్ధతి కాదు దానికి ఎటువంటి నిర్ణయం లేదు అందుకోసం రు 8,600 లను కొలమానంగా తీసుకొని ఆ రు 8,600 లు ఎక్కువుండకూడదు అనటానికి దొరకాలి, యింకా ఎక్కువ దొరకవలసిన అవసరం లేదు తక్కువ కూడా దొరకకూడదు అనే సిద్ధాంతాన్ని అంగీకరించే ఎకరాలను నిర్ణయించాము అంతే గాని యింకా మార్పులు దీనిలో చేయలేదు ఈ మధ్యనే ఎప్పటి (హైదరాబాద్) ముఖ్యమంత్రిగారు ఎచ్చినపుడు దానిని మెచ్చుకొన్నారు "ఎప్పుడు తొందరపడి పొరబాటు చేశాము Dry land అనేటప్పుడు తరం దాగా మాశాము Wet land విషయంలో పొరబాటు జరిగింది ఇప్పుడు బాగా చేశారు" అని వారు ప్రశంసించారు తెలంగాణాలో వున్న దానికంటే ఎక్కువ భూమి ఇవ్వటానికి మనవి చేస్తున్నాను ఒకవేళ హెచ్చిస్తే dry లో హెచ్చించేవారు ఇన్ని ఎకరాలు పెట్టాలని బిల్లులో పెట్టాము కాని wet లో మాత్రం ఇంతకు పూర్వం మనవి చేస్తున్నట్లుగా ఎక్కువ తక్కువగా రావటానికి అవకాశాలు రాకుండా వుండటానికి 8 ఎకరాలను బేసిక్‌గా తీసుకొని నిర్ణయించాము తెలంగాణాలో మంచి భూమి అయితే 10 అణాల భూమి అని ఆంధ్రలో మంచి భూమి లాంటిదే ఒకటవ తరం భూమి అని అంటారు 16 అణాల భూమి కాకుండా 18, 12 అణాల భూమిని ఆంధ్రలో 4, 5 తరం అంటారు ఈ విధంగా తరంకు, తరంకు ఎంత తగ్గుతుందనే విషయం సెటిల్ వారికి అప్పగించి తెలంగాణా చట్టంలో వున్న మాదిరిగా 8 ఎకరాలనే మేము ఈ చట్టంలో తీసుకువచ్చాము. తరం విధానం, అదీ వారి విధానాన్ని చూచేది నిపుణులే. అవన్నీ నిపుణులే నిర్ణయించారు కాని మేము నిర్ణయించినది కాదు. రు. 8,600 లకు 8 ఎకరాలని తెలంగాణా యాక్టులో అంగీకరించాము. దీనిలో కూడా అదే అంగీకరించారు నిపుణుల సలహా మేరకే ఇలా చేశాము కనుక రు. 8,600/- అందరికీ ఇవ్వటానికి గ్యారెంటీ వుందని మనవి చేస్తున్నాము.

ఖచ్చితముగా చెప్పాలంటే అప్పుడు తెలంగాణా బిల్లులో అంచాలుగా ఇన్ని ఎకరములని పెట్టారు ఇప్పుడు scientific గా పెట్టబడినవి. అంకెలలో ఇందులో భేదము వుంటే లేదు. మరొక విషయము కూడా ఆలోచించాము. అప్పుడు Land Commission అనేది ఒకటి ఏర్పాటు చేశాము. ఎక్కడెక్కడ ఎన్ని ఎకరములు నిర్ణయించాలో విచారించి, నిర్ణయించమని ఆ అధికారము వారికే ఇవ్వాలి అనుకున్నాము. అయితే వారు వేరేది ఏమీటంటే ప్రతీబిల్లును ప్రతీకుటుంబమును విచారించి, భూములయొక్క సారవంతమును పరిశీలించి ఒక్కొక్క కుటుంబానికి ఎంతవరకు family holding ఉండాలి అని నిర్ణయించారు. వారు ఇట్లా నిర్ణయించారంటే భూమిలేని వారికి ఒకటినుండి 10 ఎకరములు వరకూ ఉన్నవి

గనుక ఆ శాబూకా మొత్తము మీది family holding కు, ఒకటవతరం భూమి 7 ఎకరములు అన్నారు 15వ తరమునకు 70 ఎకరములు ఇచ్చినా లాభములేదు అని, ఒకటవ తరమునకు 7 ఎకరములు ఉంటే లాభము ఉన్నదని నిర్ణయించారు ఈ విధముగ ఒక family జీవితము మీద నిర్బంధములు పెట్టుతున్నప్పుడు, తరములు ఎట్లా ఉన్నప్పటికినీ అణాచారి ఎట్లా ఉన్నప్పటికినీ, ఆవిధముగ కళ్లుమూసుకుని నిర్ణయిస్తే దానివల్ల ఎంతమంది దెబ్బతింటున్నారో ఆలోచించాలి అందులో న్యాయము లేదని మనకు తప్పకుండా బోధపడుతుంది అలాంటిదానికి అవకాశము లేకుండా ఏ holding పైన అయినా సరే ఒక్కొక్క family కి రు 3,600 ఆదాయము రావాలని, ఆ పద్ధతిని అవలంబించాము ఈ సంగతి చాలామంది పత్రికలలో కూడ చదివే ఉంటారు అది చదువుకుని ఎకరములమీద పెట్టారెమి, ఆదాయము మీది ఎందువల్ల పెట్టలేదు అని అన్నారు దానికి నేను మనవిచేసేది ఏమిటంటే, ఎవ్వరికైనను రు 3,600 ఆదాయము కంటే ఎక్కువగ ఇవ్వమని నేను అనుగనుక, రు 5,400 రూపాయల ఆదాయము అనేది తీసివేశాము. అంచుమళ్లీ 3,600 ఆదాయము సరియైనదేనని నా అభిప్రాయము. ఇప్పుడు ఈ బిల్లు సరియైనది అవునా కాదా అనే దృష్టితో చూడాలికాని, మరొక దృష్టితో చూడకూడదని అంటున్నాను. పూర్వము హైదరాబాదులో ఉండే Act కు కొన్ని మార్పులు చేశారనే దృష్టితో చూస్తే లాభములేదు, అంతేకాకుండా మరొక విషయం చూడండి హైదరాబాదు బిల్లు ద్వారా families కు నష్టము కలిగించాలనే దృష్టితో చూడలేదు. ప్రభుత్వము యొక్క రికార్డులను బట్టిచూస్తే, సామాన్యంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సంవత్సరము పంట పోతుంది. అంతేకాకుండా average మీద చూస్తే ప్రతి సంవత్సరము 1/3 పంట నష్టము కలుగుతున్నది. 2/3 మాత్రమే లభిస్తున్నది. ఎంత పంటపండుతుంది అనేది ఊహించి ఇన్ని ఎకరములు అని నిర్ణయించామేకాని, అందులో 1/3వ పంట మాత్రమే తప్పకుండా పోతుందని లెక్కలవల్ల తేలుతున్నది. మాని wet land అయితే ఇన్ని ఎకరములని చెబుతున్నాము. మన రికార్డు చూస్తే వర్షాలు లేక పంటలు లేకపోయినా పర్జాలుండి, మరి ఇతర కారణములవల్ల పంటలు పండకపోయినా, పంటలు వేసిన తరువాత, వాటికి చీడపురుగు పట్టి పంటలు పోయినా, ఇంకా యితర కారణములవల్ల పంటలుండకపోతే రెమిషను ఇచ్చివేస్తున్నారు. చూస్తే average మీద కూడా 1/3 వ వంతు పంట పోతున్నట్లుగా వస్తున్నది. ఈ విషయము గురించి మేము రెండుమూడు సంవత్సరాలు తీసుకొన్నాము. పంటలు పోతుంటే 1/3 వ వంతు పంట పోతుందని చెప్పారు. 1/3 పోతుందని మొత్తము మీద అందరు ఒప్పుకొన్నారు. అందులో

కొంతమంది 1/3 పోతుందని అన్నారు వారిలో కొందరు 1/3 వ వం[illegible] కొంచెము తక్కువ పోతుందని అన్నారు మరికొంతమంది 1/6 వ వంతు మాత్రమే నష్టము అవుతుందని అన్నారు ఇంతమంది ఇన్నిరకాలుగా సాక్ష్యము ఇచ్చారు వారు చెప్పిన ప్రకారమే పండే పంటను అంచనాగా చెప్పటానికి అందులోనుంచి 1/6 వ వంతు తీసివేసి లెక్కకట్టుతే రు 3,600 రూపాయలు ఆదాయము వచ్చే భూమి 26 ఎకరములు ఉంటుందని నిర్ణయించాము దీనికి వివరములు చెప్పాలంటే కమ్యూనిస్టులము అని చెప్పినవారి సాక్ష్యము తీసుకున్నాము కాంగ్రెసు వారము అని చెప్పినవారి సాక్ష్యము తీసుకున్నాము ఇందులో ఇంకా కొంత మంది, ఏ పార్టీకి కూడ చెందనివారము అని చెప్పినవారి సాక్ష్యము తీసుకున్నాము. కమ్యూనిస్టులు 330 రూపాయలు అని, రు. 370 లు అని, 400 అని, 500 అని, ఈ విధముగా ఆదాయము వస్తుందని అన్నారు కాంగ్రెసువారు ఇచ్చిన సాక్ష్యమును బట్టి చూస్తే 200 అని, 240 అని, 100 అని, ఈ విధముగ చెప్పారు ఇక పోతే ఏ పార్టీకి చెందనివారు రు 200/- అని, రు. 240 అని, 300 అని అన్నారు వీరు అందరు చెప్పిన వాదాలన్నింటిని సేకరించాము ఎవరు పట్టినా కొంత ఎక్కువ అతిశయోక్తి గాను, కొంత తక్కువ అతిశయోక్తి గాను చెప్పారు. కొందరు చాలా పంట పండుతుందని, కొందరు ఏమీరాదని, పండేది చాలా తక్కువేనని అన్నారు అంతమంది సాములు కూడ వివిధ రకాలుగా చెప్పారు గనుక, ఎవరిది కూడ నిశ్చయము అని చూడకుండా, వ్యాయముగ చెప్పివారు అని మాకు తోచినవారి సాక్ష్యమును basic గా తీసుకున్నాము. ఏ పక్షపాతము లేకుండా చెప్పినవారి సాక్ష్యమును మేము నమ్మినాము. అలాంటివారి సాక్ష్యము కూడ considerationలోనికి తీసుకున్నాము. వీరు అందరు ఇచ్చిన figures ను average కట్టాము. Average ఎంత వస్తుందో మాపి, దానినిబట్టి, record లను బట్టి 1/6 తీసివేసిన తరువాత చూస్తే రు. 3,600 లు ఆదాయము అని తేలింది. అదే ఆదాయముగా తీసుకుని, ఆ basis మీద నిర్ణయించాము. ఈ ఆదాయము వచ్చే భూమి ఎంత ఉంటుందని లెక్క వేస్తే 26 ఎకరములు అని అనుకున్నాము. దానికి సమానమైన భూమిని basis గా తీసుకున్నాము. అప్పుడు కూడ రు. 3,600 రూపాయలే వస్తున్నది. అందువల్ల రు. 3,600 రూపాయలు ఆదాయమునే నిశ్చయించాము.

ఇకపోతే dry lands విషయమును గురించి నేను ఎక్కువగా చెప్పనక్కరలేదు. సెలక్టుకమిటీలోకి Opposition Party వారు dry lands ను గురించి మాకు వీలుంటే ఇవ్వండి అని అన్నారు. ఎందుకంటే ఇంగ్లాండులో ఎన్ని ఎకరములు అయితే పోషించటానికి ఒక [illegible]

పెట్టాము కాని మేము కూడ కొంతవరకు consider చేశాము హైదరాబాదు చట్టము లోని dry lands ను గురించి ఇచ్చిన definition ను తీసుకోలేదు కాని ఈ బిల్లులో dry landsఅంటే definition వివరంగా చెప్పాము కారణము ఏమిటంటే, తెలంగాణాలో dry lands ను గురించి జి ఓ లు ఉన్నవి నియమములు కూడ వున్నవి అందులో dry lands అంటె ఫలానా భూములు అని నిర్వచించ బడినవి గనుక అక్కడ చూపించవలసిన అవసరము లేకపోయింది కాని ఆంధ్రలో అలాంటివి ఏమీలేవు ఆంధ్ర ప్రాంతములో సామాన్యముగ dry crops చేసే భూములకే dry landsఅని అంటారు అంతేకాకుండా శిస్తునుబట్టి కూడ dry-lands అని అంటారు. అక్కడ చట్టము అవసరము లేకపోయింది ఈ విషయమును గురించి కూడ ఆలోచించాము కాబట్టి ఇప్పుడు మనము ఏ చట్టము అయితే చేస్తున్నామో, దానిని ఆంధ్ర తెలంగాణాలకు, రెండింటికి చేర్చి ఒకే చట్టమును చేస్తున్నాము తెలంగాణాలో drylands అంటే ఏమేమిటో స్పష్టము చేశాము అంతే కాని ఎకరాలు ఇచ్చి అని ఏమీ చెప్పలేదు శాఖల క్రింద wet-cultivation జరిగే భూములు, dry lands చేయుతవి అని స్పష్టము చేశాము అంతేకాకుండా వర్షాలు అప్పుడప్పుడు కురిసినప్పుడు పంటలు పెట్టుకునే భూములు కూడ dry lands క్రింద చేర్చబడినవి ఎర్వములు కొద్దిగా పడినప్పుడు cross-bunding చేసే భూములను కూడ dry lands క్రిందనే చేర్చాము. అలాంటి భూములకు కూడ కొన్ని నియమములు ఉన్నవి కాని ఆంధ్రలో ఆవిధముగ లేవు. తెలంగాణాలోని అలాంటి భూములు ఈ బిల్లులో చేర్చియున్నాము. అంతేకాని క్రొత్తగా ఏమీచేర్చలేదు. అందులో మార్పులు కూడ చేయలేదు. ఎకరముల పరిమితి కూడ అట్లాగే ఉంచాము. Wet lands మీద ఆదాయ పరిమితి కూడ 3,600 రూపాయలకంటే పెంచే ప్రయత్నము చేయలేదు, అది పృష్టముగానే ఉన్నది.

అయితే కొంతమంది వీరవాళ్ళకు భూమి లభించకుండా చేస్తున్నారు అని అనుకొంటున్నారు. వీరవాళ్ళకు భూమి లభిస్తుందా లేదా అనేది వేరు. మేము ఉద్దేశపూర్వకంగా ఈ బిల్లు ద్వారా వీరవాళ్ళకు కాని లభించకుండా చేసామో లేదా అవే వెసులుబాటు వుంది. అందుకోసరమే అటువంటి ఇంటిలో ఏమీ లేదని నిరూపించమన్నాము. అందులో అవకాశం కలిగే provisions ఏమి అందులో పెట్టలేదు. మనంచేస్తున్నామో అది ఫలానా తెలంగాణాలో, ఆంధ్రలోనుండి tenancy, culling ఒకవేళవున్నట్లో అందులో transfer ఏమైనా చేయకూడదు. ఎప్పుడు కొనుకొని అనేటువంటి provisions కూడా వున్నవి. కాని ఇచ్చిన tenancy వేరు, culling వేరు అనేటట్లయితే ఈ సిలింగు విషయంలో ఆ

section పెట్టే అవకాశం లేకపోయింది కాని అది tenancy బిల్లులో పెట్టాము కాబట్టి transfer కు అవకాశం ఉన్నదా లేదా అంటే, తెలంగాణా Act లో ఉన్న ప్రకారమే, మేముకూడా provisions పెట్టాము, కాని ఈ బిల్లులో పెట్టే అవకాశం లేదు, ఆ బిల్లు కూడా ఇదే session లో ప్రవేశపెడుతున్నాము, కనుక దానికొరకు ఆక్షేపణచేసే అవకాశము ఇందులో లేదు / ఇంకొక ఆక్షేపణ కూడా చేసి ఉన్నారు, తెలంగాణా కౌలుదార్లందరు కూడా ఈ సీలింగు బిల్లు Act అయిన తక్షణమే automatic గా పట్టాదార్లు అవుతారని, ఎలా పెంచవచ్చు గారు చేసిన బిల్లులో అది ఒక section గా ఉండినది దానిని ఇప్పుడు మార్చివేసినాము ఎందుకనగా అది కౌలుదార్లకు సంబంధించినది గనుక దానిని Tenancy Bill లో పెట్టినాము ఇందులో అది అవసరం లేదనుకున్నాను కాని ఆ ఉద్దేశమును మేము మార్చలేదు. కౌలుదార్లు automatic గా పట్టాదార్లు అయ్యేదానికి వ్యతిరేకంగా ఏమీ provisions చేయలేదు ఆ చట్టము పేరు ఈ చట్టము పేరు గనుక, ఏ చట్టానికి సంబంధించింది ఆ చట్టములో ఉండవలెనని ఆ చట్టములో అది పెట్టాము గాని అంతకంటే మార్పేమీ చేయిలేదు. అప్పుడు తెలంగాణా చట్టం ప్రకారం automatic గా పట్టాదార్లు కావాలంటే, వారు ఒక family holding ఎరకే వాళ్ళకు పట్టాలభిస్తుంది, కాని ఇప్పుడు ఈ బిల్లులో వాళ్ళ స్వాధీనంలో ఎంత భూమి ఉన్నప్పటికినీ, 3 family holdings వరకు వాళ్ళకు పట్టాలభిస్తుందని పెట్టినాము. కనుక ఈ బిల్లు చట్టము అయిన తరువాత వారికి automatic గా పట్టా మాకున్న లభించినట్లయితే, ఒక family holding కు బదులు మూడు family holdings వరకు వారికి లభిస్తుంది, కనుక ఇందులో కౌలుదార్లకు ఉపయోగమే ఉన్నది. ఇది కౌలుదార్లకు నష్టమైన విషయం కాదని మనవిచేస్తున్నాను.

తరువాత exemptions విషయంలో, ఈ report లో వానివానిని పట్టి exemptions వద్దని opposition మిత్రులు అంటున్నారు. అవి అవసరం అనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను. Tea, coffee, rubber ఇవి exemption చేయవలెనని వారు అంటున్నారు. ఎందుకంటే, అవి ఇక్కడ లేవు గనుక, వాళ్ళకు కొంత శ్రద్ధ కలుగుతుందనే ఉద్దేశంతో వాటిని exempt చేయమన్నారు. అవి చేసినా ఒకటే, చేయకపోయినా ఒకటే. ఆ మాదు మన ప్రాంతంలో లేవు. Exemptions ఎందుకు అనవసరమంటే, మొరటిది ఉన్నది పట్టుకోవాలి అనే ఉద్దేశము ఉన్నది. ఉన్నది పట్టుకోవాలనే ఉద్దేశం ఉంది అందుకే అంగీకరించే ఉన్నారు. రెండవది, వీటివారికి భూమి లభించడానికి వీలుగా లేకుండా ఉంచవలెనని అన్నాము. Exemptions ఎందుకు అవసరం

మంచే, మంచిది ఒక farm ఉంటే దాంట్లో బాగా ఎక్కువగా ఉత్పత్తి చేస్తూ ఉంటే, అటువంటి దానిని ముక్క లుముక్కలుగా చేసి వారికీ, వీరికీ ఇస్తే ఆ ఉత్పత్తికి భంగమవుతుంది. కనుక అటువంటి మంచి farms ను disturb చేయ కూడదని వాటికి exemption ఉన్నది అదేవిధంగా తోటలు exemption చేయబడినవి ఎందుకంటే, ఒక వంద ఎకరాలు గల తోట ఉన్నదనుకోండి, దానిని అనేక ముక్కలు చేసి పదిమందికి ఇచ్చినట్లయితే, దాని పరిణామం ఎమవుతుంది? అందులోని చెట్లన్ని కొట్టుకొనిపోయి పాయిలో పెట్టుకోవడం జరుగుతుంది దాని వల్ల ఏదైతే మనకు national wealth ఉండెనో అది పోతుంది తోటలవల్ల కలిగేటటువంటి ఫలితము కలగకుండా పోతుంది కనుక తోటలకు exemption కావాలన్నారు Planning Commission వాళ్ళు land reforms ceiling exemptions ఇవి ఒకే దానికొకటి సంబంధించే ఉన్నాయనీ ఇవి విడదీయరాని భాగములని అన్నారు

అని చెప్పినారు. కనుక తోటలకు exemption ఇవ్వకపోతే మనం అనుకొన్న purpose కే భంగం కలుగుతుంది. కనుక తప్పనిసరిగా వాటికి exemptions ఇవ్వ వలెను. మన దేశాభివృద్ధికి ఈ exemptions అవసరమని మనవిచేస్తున్నాను తరువాత ప్రతిఫలము ఇవ్వడానికో చాలా తగ్గించవలెనని అన్నారు. ప్రతిఫలము ఇచ్చే దానిలో తగ్గించే చెట్టాము. తెలంగాణాలో ఎక్కువగాఉన్నదనేది నేను ఒప్పుకొంటున్నాను. Gross income కు 10 రెట్లు ఇవ్వవలెనని అంటున్నారు తెలంగాణాలో ఏమిటున్నారంటే ఆ శిస్తునుబట్టి రేగడకు 15 రెట్లు, wet కు 24 రెట్లు ఇవ్వవలెనని అన్నారు. అయితే 24 రెట్లు ఇచ్చివాగాని, ఆది 3, 4 వందలే అవుతుంది. అక్కడ 10 రెట్లు ఇచ్చినా 4, 5 వేలు అవుతుంది. అందుకని 10 రెట్లు కాకుండా, అందులో సగం 5 రెట్లు మాత్రమే పెట్టాము. తెలంగాణాలో దానికంటే కొంచెము ఎక్కువ అవుతుంది. కాని ఈ రెండు ప్రదేశాలను ఒకటిగా ఒకే స్థాయికి తీసుకురావలెనంటే ఎక్కడకొంచెం, ఇక్కడకొంచెము తగ్గించి, ఇక్కడ కొంచెము increase చేసినాము. వారు కోరిన పైసలంతా ఇవ్వడానికవ్వదు. వీరుకోరిన ప్రతిఫలంలో సైతం కొంతవదులుకోవలసిన అవసరం ఉంటుంది. అటువంటి కారణాలు, "సాధ్యమైనంత వరకు మేము ఇచ్చాము, నీవే రాసుకోవలసింది" అనే పరిస్థితిలో చేయడం కాదు. అందులో compromise ఉండదు. అందుకొరకే తాత్కాలిక ప్రతిఫలము చాలా తగ్గించినారని వారు అంటున్నారు. తెలంగాణాలో ఏదో భూమి పెన్షనిదాగని వీళ్లు అంటున్నారు. ఇద్దరిని ఏమానంగా తీసుకొనవలసినదిగా నేను ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. కనుక ఇది ఎక్కువ, ఇది తక్కువ అని వాదించవలసిన పనిలేదు. ఇంకా ఇంకా ఈ చర్చను పొడిగించడం కూడా ఇష్టం లేదు.

శాశ్వతమైనది కాదు, వేసవాక్యగు కాదు కొంతకాలము తరువాత, మన అవసరాలను బట్టి, మన అలవాట్లను బట్టి ఎక్కువైనా కొంత తగ్గించవచ్చు, కొంత పెంచించవచ్చు కాని ఇప్పుడు మాత్రం ఇంతకంటే పెంచించే దానికి గాని, తగ్గించే దానికి గాని అవకాశంలేదు గౌరవసభ్యులు దీనిని బాగా ఆలోచించవలసిన మనవి చేస్తున్నాను తెలంగాణాలో ఉన్న 38 (e) ఇప్పుడే ప్రవేశపెట్టవలెనని అన్నారు, అంటే automatic గా పట్టాదార్లను చెయ్యవలెనని తెలంగాణాలో అన్నారు కాని, ఇప్పుడు గ్రుడ్డిగా చేస్తే ఒక family holding వరకే పట్టా హక్కు వస్తుంది ఇది Act అయిన తరువాత చేస్తే ఏ family holdings కు పట్టా దొరుకుతుంది కనుక వారు చెప్పింది కౌలుదార్లకు, రైతులకు లాభంకలైన విషయం కాదు అందుకొరకే, ఈ చట్టము అయిన తరువాత automaticగా 38 (e) ప్రకారం కౌలుదార్లకు పట్టాదార్లు కావటానికి అవకాశం కలిగించినామని మనవి చేస్తున్నాను ఇందులో ముఖ్యమైన విషయాలు, (1) సీలింగు, (2) exemption, మరి (3) భూములు transfer కాకుండా చేయవలెననేవి, వీటిని గురించి ఎంతో చెప్పాను నా వద్ద కౌలుదార్లనుంచి భూములు తీసుకొనే అవకాశం తెలంగాణాలో మళ్ళి కలిగించకూడదనేది ఉన్నది అది యిదివరకే అయిపోయింది ఆవిధంగా తీసుకొనే అవకాశం లేకుండా చేసినాము కాని అది కౌలుదారీ చట్టముతో సంబంధించింది గనుక కౌలుదారీ చట్టంలో ఆ సెక్షన్ను పెట్టాము. ఈ సీలింగ్స్ బిల్లులో జీవంత మాత్రావు వారిని తొలగిస్తారని అనుకోరాదు. కౌలుదారీ చట్టం కొత్తది వచ్చేవరకు హైదరాబాద్ కౌలుదారీ చట్టం ఉంటుంది. దానికింద ఎగ్జెమ్షన్ చేసే అవకాశం మైసూర్ పోయింది కనుక కౌలుదారీ చట్టం ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు ఒకటి అయ్యేవరకు ఇప్పుడు ఉన్నవారిని తొలగిస్తారని లేదు. ఈ చట్టం అప్పటివరకు ఉంటుంది. వారిని తొలగించే ఉద్దేశం ఉందని భావించడం సరికాదు. ఈ విధంగా కౌలుదార్లకు నష్టము కాకుండ, భూస్వాములకు నష్టం కాకుండ, ఉత్పత్తి పెరిగేందుకు పేదలకు భూమి లభించేందుకు అన్ని విషయాలు దృష్టిలో ఉంచుకొని ఈ సీలింగ్ బిల్ తయారు చేయబడింది. నా దృష్టిలో భారతదేశంలోని యితర రాష్ట్రాలకంటె, పొరుగున ఉన్న మద్రాసు రాష్ట్రం బిల్లుకంటె లత్ వీలైనంత మన బిల్లు శ్రేష్ఠంగా ఉన్నదని మనవిచేస్తున్నాను. దీనిని కేవల రాష్ట్రాలవారు మాచి వారి బిల్లుకంటె యిది బాగుందని చెప్పారు. అందువల్ల ఈ బిల్లును అంగీకరించవలెనని కోరుతున్నాను.

*శ్రీ శ్రీ వల్లభనేని (పల్లంది దేవుడు) :— మంత్రిగారు అన్ని విషయాలు దృష్టిలో పెట్టుకొన్నామన్నారు. వారి దృష్టిలో ఎన్ని ఎకరాలు ఉంటే సీలింగ్ వల్ల మినహాయింపని అంటున్నారు ?

శ్రీ కె. వి. రంగారెడ్డి — హైదరాబాద్ రాష్ట్రం ఉన్నప్పుడు 15,20 ఎకరాలు వస్తుందని అంచనా వేశాము ఖమ్మం జిల్లాలో అయితే 30 ఎకరాలు వస్తుందని అంచనా వేస్తే రుదకు 6 వేల ఎకరాలు దొరుకుతుందని అంచనా ఉంది పరిష్కారం అయ్యేవరకు, 6,7 పందులు వస్తుందేమోనని కరాచౌకటరావు గారు ఉండగా చెబితే విన్నాను ఆ విధంగా ఎన్ని ఎకరాలు వస్తుందనేది చట్టము మీద ఆధారపడిలేదు ఎన్ని ఎకరాలు వస్తుందో అదకు తేల్తుంది. రు 8600 తే కాదు, 27 ఎకరాల మీద సీలింగ్ పెట్టినా, 70 ఎకరాల మీద సీలింగ్ పెట్టినా, 7 ఎకరాల మీద పెట్టినా, అంతే దొరుకుతుందని చెప్పగలుగుతాను ఒకనికి నలుగురు కొడుకులు ఉంటే వారికి పంచడానికే సరిపోవచ్చును సీలింగ్ పైన మిగలదు ఇదివరకయితే కొడుకులకు తండ్రి చనిపోయిన తరువాత భూమి ఎస్తుందని ఉపేక్షించి ఊరుకొనేవారు కాని ఇప్పుడు చట్టము వస్తోందని, కొడుకులకు యిప్పుడే యిప్పుడంటే సీలింగ్ పెట్టి ప్రభుత్వం లాక్కొంటుందని, కొడుకులకు లిండిలేకుండా పోతుందని, తండ్రి జీవించి ఉండగానే కొడుకులకు పంచి యిస్తున్నారు కొడుకులకు యివ్వకుండ చట్టము చేసి ఆపుట సాధ్యం కాదు. ధర్మశాస్త్రం ప్రకారం కొడుకు పుట్టినప్పుడే ఆస్తిమీద హక్కు ఉన్నది అతని హక్కు అపహరించే కొరకు అవకాశం ఉండని నేను మాత్రం భావించను వేము కూడ లాయరును కాబట్టి తెలుసు ధర్మశాస్త్రములో మార్పు చెస్తే తప్ప, ఉన్న హక్కులు యింకొకవిధంగా పోగొట్టలేరు ఎక్కువ భూమి స్వాధీనంలో ఉంచుకొని, పేదవారికి యివ్వటకు మిగల్చకూడదని ఎవరూ ప్రయత్నం చెయలేదు హక్కుదార్లకు పంచి యిచ్చారు కౌలుదార్లకు భూమిని చాలమంది అమ్మాడు ఈ బిల్లు ఉద్దేశంకూడ అదే

శ్రీ ఎనవమానయ్య (ఆందోలు) — Point of order, Sir. మంత్రిగారు చెబుతూ సీలింగ్ 30 ఎకరాలకు 7 ఎకరాలకు భేదములేదని చెప్పారు. 23 భేదము ఉన్నదని అందరికీ తెలుసు

మిస్టర్ స్పీకర్ :— Point of order లేదు అట్లా అంటే గాని మాట్లాడ నివ్వరని ఆ చేరుతో తేవడం చెడ్డ అలవాటు

శ్రీ కె. వి. రంగారెడ్డి :— భూమి ఒకరిద్దరి వద్దనే ఉంటే ఉత్పత్తి తెబ్బ తింటుంది గనుక ఒక పరిమితికంటె ఎక్కువ ఉండకూడదని ఈ బిల్లు యొక్క ఉద్దేశం. ఇతర రాష్ట్రాలలో 30 ఎకరాలకు సీలింగ్ పెట్టారు. అంతకు ఎక్కువ ఉంటే పట్టాదారు స్వయంగా పంచివేయాలి, అమ్ముకోవాలి, లేక దానం ధర్మం చేయాలి. అయితే ఈ కండిషన్ పెట్టారు. అమ్మినా, ధర్మంగా యిచ్చినా,

సీలింగ్‌కు మించిన భూమిని భూమి లేని పేదవారికి (landless poor కు) ఇవ్వాలన్నారు తండ్రిపేర భూమి ఉన్నప్పుడు కొడుకులు భూమి ఉన్నవారు కాకపోతున్నారు వారికి తండ్రి ఉన్నప్పుడు వారిపేర ఆస్తి వేసిపోయి ఆస్తి ఉన్నదని ఒప్పుకుంటే తీసుకొనే హక్కు ఎవరికి ఉండదు ఆస్తిలేదని అనుకుంటే వారు landless poor క్రింద వస్తారు వారికి భూమియిస్తే ఏమి దోషమో నాకు అర్థంకావడం లేదు దానివల్ల ఏమి స్పష్టం అవుతోందంటే ఒక రెవెన్యూ ఎక్కువ భూమి ఉండకూడదు ఆయన సమృద్ధితో యిచ్చినాసరే లేక ప్రభుత్వం తీసుకొని యిచ్చినాసరే, భూమి పంపకం కావలెను ఎందుకంటే అయిన భూమి ఎవరికి వస్తే వారు యజమానిగా ఉంటారు సీలింగ్ పెట్టి, మిగులు భూమిని ప్రభుత్వం పంచియిచ్చినా, లేక స్వయంగా వారే పంచి, భాగస్తులను యజమానులుగా చేసినా ప్రభుత్వ ఉద్దేశం పూర్తి అవుతుంది. కమిటీలో ఏమి భేదములేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ ఎల్లమందారెడ్డి — అధ్యక్షా, ఈ బిల్లు సెలక్ట్ కమిటీలో ఉన్నప్పుడు భూముల classification కు సంబంధించిన సమాచారం యివ్వమని అడిగితే యివ్వలేము అన్నారు. ఆ సమాచారం లేకుండా మనం చర్చించడం అసమంజసంగా ఉంటుంది కాబట్టి రెండు మూడు రోజులలో కనీసం దొరికినంత వరకైనా తెప్పించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె వి రంగారెడ్డి — ఈ విషయం గురించి సుందరయ్యగారు కూడా ప్రస్తావించారు తరం I లో ఎంత భూమి ఉన్నదని అడిగారు. ఒక వ్యక్తికి ఉన్న భూమి అన్ని తరములది ఉంటుంది. ఈ విధంగా లెక్కలు వేయాలంటే ప్రతి గ్రామములోను సేకరించవలసి ఉంటుంది. చాల శ్రమ పడుతుంది. ప్రతివానికి (staff) అమలాపెట్టి తరం నిర్ణయించవలసి యున్నది. అది వెంటనే సాధ్యం కాదు. ఇప్పుడు రెండు జిల్లాలకు వచ్చినవి. ఈ డిస్ట్రిబ్యూషన్ అయ్యేటప్పుడు లేదా ఎన్ని జిల్లాలకు వస్తే ఆ సమాచారం అంతా వీలున్న ఎడుట యిస్తాము.

*శ్రీ ఎం నాగిరెడ్డి (మాచెర్ల) — అనలు, ఏ గ్రామానికి ఆ గ్రామం వేరుగా వేలసిన అవసరం లేదండి. తాలూకా ఆఫీసుల్లో ఆ గ్రామాలకు సంబంధించిన సర్వే నెంబర్ల మొత్తం రికార్డ్స్ ఉంటాయి ఆ రికార్డ్స్‌లో ప్రతి సర్వే నెంబరుకు ఎంత భూమి ఉన్నది ఆవేది ఉంటుంది. ఏ సర్వే నెంబరు ఏ వానిపేర కనస్ట్రక్ట్ అయిందో అన్నది అందులో ఉంటుంది. కాబట్టి తహసీల్ దార్లకు పట్టి ఇవ్వడానికి ఇచ్చి నాలుగు రోజులలో ఆ వివరాలు తయారుచేసి పంపమంటే పంపడానికి చాలా అవకాశాలు ఉన్నవి. చాలు తెలుసు. దేవ మునులను పోకొట్టా చాలు.

కాబట్టి తహశీల్ దార్లకు స్పెషల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి ఆ ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించే ఏర్పాటు చేయించండి

శ్రీ కె వి రంగారెడ్డి :– ప్రతి నెంబరుకు—ఇది పతరమ్ అని వ్రాసిఉన్న మాట నిజమే కాని ఒక్కొక్క గ్రామంలో చాలా నెంబర్లు ఉంటాయి ప్రతి నెంబరుకు దాని గోశ్వారా తీయవలసి ఉంటుందికదా ప్రతి ఊరికి గోశ్వారా తీయవలసిఉంటుంది తాలూకామీద గోశ్వారా తీసే వీలులేదు ప్రతి ఊళ్ళో తరమ్ నెంబరు ఒకటిలో ఎన్ని సర్వే నెంబర్లు ఉన్నవి? తరమ్ నెంబరు రెండులో ఎన్ని సర్వే నెంబర్లు ఉన్నవి?—అని యీ విధముగా ప్రతి గ్రామం గోశ్వారా తీయవలెను. అన్ని గ్రామాలకు కలిపి గోశ్వారా తీయవలెను అవన్నీ చేయటానికి కనీసం నెలరోజులైనా పడుతుంది అయినప్పటికి మేము ఆర్డర్స్ ఇచ్చాము వాయి చేస్తూఉన్నారు ఆ లెక్కలు ఎంత తొందరగా తయారైతే అంత తొందరగా వాటిని సభ్యులకు అందజేస్తాము

మిస్టర్ స్పీకర్ :– తెలంగాణాలో రెండు జిల్లాలు, ఆంధ్రలో రెండు జిల్లాలలో లెక్కలు ఇవ్వండి శాంపుల్‌గా ఆ వాలుగు జిల్లాల లెక్కలు ఇస్తే గౌరవసభ్యులకు కొంత ఐడియా తెలుస్తుంది

శ్రీ కె వి రంగారెడ్డి :– వరంగల్, గుంటూరు జిల్లాలకు సంబంధించిన లెక్కలు వచ్చినవి. మిగతా జిల్లాల లెక్కలు రాగానే సభ్యులకు అందజేయ బడతాయి.

మిస్టర్ స్పీకర్ :– ఇక యీ బిల్లును మాయిదావేయాలా, తిరిగి సెలక్ట్ కమిటీకి పంపించాలా, లేక పబ్లిక్ ఒపీనియన్‌కు పంపించాలా, అన్న సమస్యను ఈ సందర్భంలో తీసుకోవటం జరుగుతుంది. కొందరు సభ్యులు వీటికి సంబంధించిని కొన్ని మోషన్స్ ఇచ్చారు. వాటిపైన కొంత చర్చజరిగి తర్వాత ఓటు తీసుకొందాము. వ్యవసాయశాఖామాత్యులవారు ఈ మోషన్ ఇచ్చారు.

"That the Bill as reported by the Joint Select Committee be referred to the Supreme Court for obtaining its opinion thereon"

అని ఈ బిల్లును సుప్రీంకోర్టు అభిప్రాయానికి పంపించాలి అని వారు కోరారు. ఆ మోషన్ ఇచ్చింది కాబట్టి మీరు (రాజాశ్రీ గారు) దాన్ని గురించి మాట్లాడండి. మన యీ బిల్లు ప్రకారం అల్లా చేయవచ్చునా లేదో చెప్పండి. మన కాన్‌స్టిట్యూషన్ ప్రకారం అల్లా చేయవచ్చునో లేదో చెప్పండి.

*శ్రీ బి ముత్యాలరావు (గవ్వలు–రిజర్వ్‌డ్) – వారు మాట్లాడకముందు తమరు యీ బిల్లును సుప్రీమ్‌కోర్టుకు మనం పంపవచ్చునో లేదో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ – మొదట వారిని మాట్లాడనివ్వండి ఆ తర్వాత ఎట్లాగూ నేను చెబుతాను

*శ్రీ బి వి శివయ్య (మార్టూరు) – అధ్యక్షా బిల్లు సెలక్ట్ కమిటీ నుండి వచ్చిన తర్వాత, అసెంబ్లీలో ఏ ప్రొసీజర్ ఫాలో కావాలి? దానికి ఏవైనా మోషన్స్ పెట్టటానికి అవకాశం ఉన్నదా? ఈ విషయాలను గురించి మన అసెంబ్లీ రూల్సు 127 లో చెప్పారు 127–2 లో ఏమి ఉన్నదంటే–

"If the member-in-charge moves that the Bill as reported by the Select Committee be read a second time, any member may move as an amendment that the Bill be recommitted or be circulated or re-circulated for the purpose of obtaining opinion or further opinion thereon"

అని ఉన్నది మేము ఇచ్చిన అమెండ్‌మెంట్‌లో యీ బిల్లును సుప్రీమ్ కోర్టు ఒపీనియన్‌కు పంపాలి అని కోరాము

"That the Bill be re-committed or be circulated or re-circulated for the purpose of obtaining opinion or further opinion thereon."

అని అన్నప్పుడు – తిరిగి దానిని సెలక్ట్ కమిటీకి పంపించవచ్చును, లేదా పబ్లిక్ ఒపీనియన్‌కు పంపించవచ్చును, లేదా లీగల్ ఎక్స్‌పర్ట్స్‌కు ఒపీనియన్‌కు పంపించవచ్చును ఆ అవకాశం 127–2 సబ్‌క్లాజ్ కలిగిస్తున్నది మన కాన్‌స్టిట్యూషన్‌లో కూడ ఆర్టికల్ 31 లో ఏమిచెప్పారంటే–

"31 (3) No such law as is referred to in clause (2) made by the Legislature of a State shall have effect unless such law, having been reserved for the consideration of the President, has received his assent."

అని ఉన్నది లాండ్ రిఫార్మ్స్ గాని, సాంఘిక మైన విప్లవాత్మక మైన బిల్లులు తీసుకు వస్తున్నప్పుడు (ఆదుర్దాకొద్దీ వారుతొందరపడి ఏమైనా పొరపాట్లు చేస్తారేమోనని ఉద్దేశంతోనేవాటికి పెర్‌సెంట్ ఎసెంట్ తీసుకోనిదే అని చట్టాలు చేసి చెప్పారు. కాన్‌స్టిట్యూషన్ ఎక్స్‌పర్ట్స్ ఏ కారణంచేత ఉద్దేశింపబడిన బిల్లులు పెర్‌సెంట్ ఎసెంట్ తీసుకోనిదే, అని చట్టాలు వారని చెప్పారు. పెర్‌సెంట్ ఎసెంట్ తీసుకోవాలే మనము ఆ బిల్లులను లెజిస్లేచర్ సుప్రీమ్‌కోర్టు ఒపీనియన్‌కు పంపించా

నికి పీలులేదు అని రిస్ట్రిక్షన్ పెట్టలేదు మన అసెంబ్లీ రూల్సులో కూడ ఏ స్టేజ్‌లో అయినా బిల్లులను పబ్లిక్ ఒపీనియన్‌కు గాని, లీగల్ ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్‌కు గాని పంపించవచ్చును అని క్లియర్‌గా ఉంది పబ్లిక్ ఒపీనియన్‌యే కాదు. ఒపీనియన్ దేర్ ఆన్—అన్న మాట రూల్సులో క్లియర్‌గా ఉన్నది మనం యీ విషయంలో కాన్‌స్టిట్యూషన్ దాకా పోనవసరం లేదు. కాబట్టి యీ బిల్లుపై మనకు ఉన్న సుప్రీమ్‌కోర్టు యొక్క ఒపీనియన్ తీసుకోవటం చాలా అవసరమని నేను భావిస్తున్నాను. అటువంటి అవకాశం మనం రూల్సులో కల్పించుకొన్నామనే భావంతో యీ మోషన్ (అమెండ్‌మెంట్) మూవ్ చేస్తున్నాను

శ్రీ డి. కొండయ్య చౌదరి (కందుకూరు) — అధ్యక్షా, ఇదివరకు ఒక precedent ఉన్నది ఇదివరకు కేరళ Education Bill అసెంబ్లీముందు ఉండేటప్పుడు pass చేయకనుండే President గారు దీనిని Supreme Court కు పంపించారు. విదర్భవం ఉన్నది, "Obtaining public opinion or further opinion thereon" అని ఉన్నది. అందువల్ల opinion తీసుకోడానికి అవకాశం ఉన్నదని ఆ rule clear గా చెపుతున్నది ఇప్పుడు మనం చట్టం pass చేసిన తరువాత constitution కు వ్యతిరేకంగా ఉన్నదనో లేక యితర కారణాల వల్లనో Supreme Court కు పంపించిన పిదప దానిలో కొన్ని తప్పులు ఉన్నాయని చూపుచూపడం, అవన్ని మనం పునః పరిశీలన చేయడం, దానిమీద మళ్ళీ Select Committee వేయడం ఈ విధంగా శాసనసభా కాలం అంతా వృధా అయిపోతుంది. ఎంతోడబ్బు ఖర్చు అవుతుంది ఈ మధ్య అనేక litigations రావడానికి అవకాశం ఉన్నది. Litigations వల్ల ప్రజలు చాల యిబ్బంది పడతారు. అందువల్ల controversy లేకుండా నిర్దుష్టంగా దానికోసమే ఈ బిల్లును Supreme Court కు పంపితే బాగుంటుంది. ఇప్పుడు మనం బిల్లు pass చేస్తాము అనుకోండి Supreme Court *ultra vires* అనుకుంటే అదంతా వృధా అవుతుంది. అసెంబ్లీ కాలం వృధా అవుతుంది. డబ్బు వృధా అవుతుంది. ప్రజల కష్టము కూడ చాల దిక్కుమాలి అవుతుంది. కోర్టులలో litigations ఎక్కువ రావడానికి అవకాశం ఉన్నది. ఇది చాల సున్నితమైన బిల్లు. అనేక మైన litigations arise రావడానికి అవకాశం ఉన్నది. ఇది చాలమందికి affect అవుతుంది. Affect అయిన వాళ్ళందరు కోర్టుకు పోవడానికి అవకాశం ఉన్నది. అందువల్ల నా వృధా ప్రయాస, ఈ వృధా ఖర్చు లేకుండా ముందుగానే దాన్ని ఫ్యాయిడ్‌గా మొక్క తీసివేయడం మనుగోనమని, శాసన్మండలిలో చెప్పిన విధంగా నేరుగా Supreme Court కు పంపడానికి వీలులేక పోయినా President గారికి మనుంచి వారిద్వారా పంపిస్తే బాగా ఉంటుందేమో నని మనవిచేస్తున్నాము. అప్పుడు తమరు మరొక information కూడ చెప్పవచ్చు

నమకుంటాను రాజగోపాలాచారి గారు పంపించినటువంటి బిల్లు President గారికి చేరిన తరువాత Home Department కు refer చేసి యున్నారు అందుచేత మనం light గా తీసుకోడానికి వీలులేదు కాబట్టి తమరు శివయ్యగారి amendment ను గురించి ఆలోచించి, order లో ఉన్నదని భావించవలసిందిగా కోరుతున్నాను

*శ్రీ జె బి ముత్యాలరావు:– (గజ్వేలు–నిజామాబాద్) అధ్యక్షా ఇది కొత్తగా వచ్చిన బిల్లు కాదు Puplic opinion తీసుకోబడింది ఇంతకాలం నుండి ఎన్నో తర్జనలు, భర్జనలు జరిగిన తరువాత తీసుకువచ్చిన బిల్లు ఇది ఆ clause లో Supreme Court కు పంపించే అవకాశం లేదు అని మనవి చేసుకుంటున్నాను. ఆ clause లో "Public opinion or thereon" అని ఉన్నది దానికి wrong interprefation చేస్తున్నారు 'Or thereon' అంటే Supreme Court కాదు Supreme Court అయితే specific గా Supreme Court కు refer చేయవచ్చునని ఉండేది Public opinion or thereon does not mean reference To supreme Court కాబట్టి వారు ఎనుకు పెట్టిన motion ను మనం ఒప్పుకున్నట్లయితే wrong example ను set up చేసిన వాళ్ళం అవుతాము. ప్రతి బిల్లును Supreme Court కు పంపించాలని, public opinion తీసుకోవాలని అంటే wrong example set up చేసిన వాళ్ళము అవుతాము. కాబట్టి తమరు ఈ motion ను reject చేయాలని కోరుతున్నాను

శ్రీ పి రాజగోపాలనాయుడు:– అధ్యక్షా, opinion thereon అంటే Supreme Court కు పంపకూడదని ఎక్కడైనా ఉన్నదా?

*శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం–శ్రీకాకుళం):– అధ్యక్షా, అవసరం అనే పనికి రాదని నేను మనవి చేస్తున్నాను. Public opinion కు పంపించమని వాళ్ళు ఒక motion తీసుకురావచ్చు అంతేగాని Supreme Court కు పంపించే విషయం—గవర్నమెంటు ఫీలైన feel అయి కావాలంటే Supreme Court opinion తీసుకోవడానికి గవర్నమెంటుకు possibility ఉన్నది గాని Houseలో ప్రతి member లేచి ఈ బిల్లు Supreme Court కు పంపించాలనేది యుక్తంగా లేదు, అందుచేత అనవసర ఆలోచనలో పడిపోకూడదని నేను మనవి చేస్తున్నాను.

*శ్రీ బి. సి. రెడ్డిశేఖరం (వాడపల్లిగూడెం–శ్రీకాకుళం):– అధ్యక్షా, Supreme Court కు refer చేయడానికి ఈ House కు ఎంత మాత్రం అధికారం ఉన్నట్లు కన్పించడం లేదు President గారు assent ఇచ్చిన తరువాత ఈ బిల్లును సవరణ చేయడానికి శాసనసభకు ఆధికారం ఉన్నదా లేదా అనేటువంటి

చేయకూడదా, స్టేటు గవర్నమెంట్, లేక సెంట్రల్ గవర్నమెంట్ లేక యింకేమైన legal impediments ఉన్నాయా" అని వారి అనుకున్నట్లయితే Article 143, Constitution Act ప్రకారం Supreme Court ను consult చేయవచ్చు

Article 143 (1) If at any time it appears to the President that a question of law or fact has arisen, or is likely to arise, which is of such a nature and of such public importance that it is expedient to obtain the opinion of the Supreme Court upon it, he may refer the question to that Court for consideration and the Court may, after such hearing as it thinks fit, report to the President its opinion thereon

(2) The President may, notwithstanding anything in clause 1 of the proviso to Article 131, refer a dispute of the kind mentioned in the sub-clause to the Supreme Court for opinion and the Supreme Court shall, after such hearing as it thinks fit, report to the President its opinion thereon.

అసెంబ్లీలో చర్చ జరుగుతున్నప్పుడు "recommitted to the Select Committee or Public opinion" అని rules ప్రకారం ఉన్నది కాని President దీనియం ఎక్కడా ఉన్నట్లు కనబడదు, ఏమీ direct గా Supreme Court కు పంపించాలనేది rules లో ఎక్కడా కన్పించడంలేదు. ఆచారరీత్యాకూడా ఎక్కడ చూచినా కన్పించడంలేదు కాబట్టి దీనిని Supreme Court కు పంపించడం అనేది అట్టే మంచి పని కాదు. ప్రభుత్వానికి ఏదైన doubt వచ్చినట్లయితే President గారి assent కు పంపించినప్పుడు వారి ద్వారా Supreme Court ను consult చేయడానికి వీలు ఉన్నది గాని బిల్లు యిక్కడ Second reading అవుతూ ఉంటే Supreme Court కు పంపించాలనే దానిలో substance ఏమి లేదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. వెల్లమదాశెట్టి (కనిగిరి):-అధ్యక్షా, ఇప్పుడు న్యాయశాఖామాత్యులు legal position చెప్పారు. అసలు ఆ పద్ధతి కూడ మంచిది కాదని నా అభిప్రాయం. ఏకీభవించినట్లు ప్రతిపక్ష నాయకుడు కూడ మాట్లాడారు కూడ ఏకీభవించినట్లు లేదు. వారి అభిప్రాయం కూడ వారు బిల్లులో ఉన్నటువంటి legal aspects వున్నాయనే దానికి ప్రభుత్వానికి Legal Department ఉన్నది. అక్కడ వున్నటువంటి Assembly లోకి వెళ్ళింది. Act అయిన తరువాత ఏదైన dispute వచ్చినప్పుడు President convince అయితే ఎక్కడో rare cases లో మాత్రమే ఉంటుంది. ప్రతి విషయానికి ఈ అభిప్రాయం ఏమిటో తెలుసుకోవడం అంటే మరల వారి అభిప్రాయం ప్రకారమే బోవలసిన పరిస్థితి వస్తుంది.

వైగా యిది State subject అందువల్ల protection లో కూడ Supreme Court కు పంపించాల్సిన అవసరం లేదు దీనిని ప్యారేకించాలని, లేదు అయితే క్రోసివేయాలని కూడ మనవి చేస్తున్నాను

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) – ఉపాధ్యక్షా, బిల్లును ప్రవేశ పెట్టేటప్పుడే యిది land Bill అనేటి యిటువంటి సమస్యలు ఉంటాయని President గారి permission తీసుకుని పెట్టారు President గారి అభిప్రాయం అయితే ఆయనే refer చేసుకోవాలి గాని Assembly ద్వారానుంచి పంపించడం అనేది పద్ధతి కానేకాదు Constitution లోని list 1, 2, 3, ప్రకారం మనకు కావలసిన వాటిని మనమే నిర్ణయించుకునే హక్కు ఉన్నది. న్యాయంగా ఆలోచిస్తే దీనిలో President జోక్యం కలిగించుకోవడం కూడ రాష్ట్ర స్వాతంత్ర్యానికి అడ్డు వస్తుందని చెపుతున్నాను.

వైగా శివయ్యగారు రిఫర్ చేసిన సబ్–క్లాజు ప్రకారంగా–"No such law as is referred to in clause (2) made by the Legislature of a State shall have effect unless such law having been reserved for the consideration of the President, has received his assent" అందువలన బిల్లును డిస్కస్ చేయడానికి అడ్డం ఏమీలేదు ఒకవేళ బిల్లు పాస్ అయిన తరువాత దానిని రిజర్వుచేసి, రాష్ట్రపతియొక్క అభిప్రాయం కావలయుననుకుంటే, పంపించి, ఆయన తనయొక్క అంగీకారం పంపేంతవరకు ఆగడానికి వారు చెప్పే క్లాజులోవుంది. అయితే రాష్ట్ర స్వాతంత్ర్యములో వున్న భూసంస్కరణ బిల్లును చర్చచేసే సర్వాధికారం శాసనసభకువుంది. ఆ సర్వాధికారం మనకు వుండకూడదు, అనుమానంగా వుంది కాబట్టి రాష్ట్రపతికో, కోర్టుకో, మరొకరికో పంపవలయుననడం కాదు. రాజ్యాంగము ప్రకారం మన్రకు సర్వాధికారం వుంది. అది మనకు రాజ్యాంగం యిచ్చింది. భూసంస్కరణలకు సంబంధించి చర్చచేసే సర్వాధికారం మనకు వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రాజగోపాల నాయుడు – అధ్యక్షా, అవలీ సమస్యకు సంబంధించి ముందుమనం చూడవలసిన విషయములు రెండు వున్నాయి. మొదటిది, అసలు ఈ amendment move చేయడానికి హక్కు ఉన్నదా, లేదా అనునది. రెండవది recommend చేయవచ్చునా, లేదా? అనునది. పిట్టపై కాము చూశింగ్ యివ్వ వలసివుంది. అసెంబ్లీ రూల్సులో "be re-committed or be circulated or re-circulated for the purpose of obtaining opinion or further opinion thereon." అని వుంది. అని వున్నప్పుడు మళ్ళీకమిటీకు కూడా రిఫర్ చేయమని move చేయడానికి వీలువున్నది. అదే నేమి చెప్పేది. కాబట్టి ఈ రెండు విషయాలపై కాము రూలింగ్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

Mr Speaker – Now, I am giving my ruling శ్రీ కష్ణావతారం గారు నిన్నా Constitution లోని ఆర్టికల్ 143 గురించి మనకు చెప్పారు అది మనకు ముఖ్యం ఇప్పుడు వున్న దేమంటే– సుప్రింకోర్టుకు పంపించాలంటే దానికి స్టాంపుడ్యూటీ, ప్లీడరు వుండాలి Public opinion అనగానే వారంతట వారు పంపిస్తారు సుప్రింకోర్టు యొక్క opinion వచ్చినా మాకేమి ఆక్షేపణ లేదు Public opinion కోరకు పంపాము లాయర్స్‌కు పంపించుకో మనండి హైకోర్టుకు పంపించుకో మనండి, అక్కడికుపోయి, యిక్కడికిపోయి మీరు చెప్పండి అని అడగవలసిన అవసరం లేదు అందులో కోర్టులు దానికి స్టాంపు డ్యూటీ ఏమిటో, ప్రొసీజరు ఏమిటో! సివిల్ ప్రొసీజర్ కోడ్ క్రిందకు వస్తుంది అది. కాబట్టి కోర్టులో దాఖలు చేయండి అనేది చాలా ఖలక్రిందుల వ్యవహారం. మనం యీ బిల్లు పాస్ చేస్తే యిందులోని అంశాలు ఆల్ట్రావైర్స్, చెల్లవు, అని కోర్టుకు పోవడం ఒట్టి తరువాత సందేహంగా వున్నదని పంపించే అధికారం ఒక్క ప్రెసిడెంటు గారికి తప్ప యింకెవరికీ లేదు ఫారు తీర్పు యిస్తారు. అంతే తప్ప కోర్టుకు పోవడం అంటే, వీడో కాగితాలు పంపించడం కాదు. దానికి సివిల్ ప్రొసీజర్ కోడ్ వుంది స్టాంపుడ్యూటీ వుంది దానికి limitations ఏమిటో? వున్నదల్లా–ప్రెసిడెంటుగారి దగ్గరకు పోయినప్పుడు–అది ఎప్పుడు పోతుంది? మనం pass చేసిన తరువాత గవర్నరుగారి దగ్గరకు పోతుంది గవర్నరుగారు ప్రెసిడెంటుగారికి రిఫర్ చేసి opinion అడగవచ్చు. వారి confirmation తీసుకో వచ్చు అప్పుడు వారికి సందేహంగా వుంటే,– అందుకు ఎవరైనా objections మొదలైనవి ప్రెసిడెంటుగారి దగ్గర పెట్టుకోవచ్చు. న్యాయకుడు రాజగోపాలాచారిగారు పెట్టుకోవచ్చు–అ విధంగా పెట్టినప్పుడు ప్రెసిడెంటు గారికి సందేహం గనుక వుండి, యిందులో చాలా చిక్కు విషయములు వున్నవి అని అనుకున్నప్పుడు వారు సుప్రింకోర్టుకు ఆ ప్రొవిజన్ క్రింద (143 ఆర్టికల్ క్రింద) వారు పంపించవచ్చు అన్న, యింకెక్కడా, ఏ విధంగా, ఏ కోర్టులకు పంపించడం లేదు. సుప్రీంకోర్టుకు లేదు హైకోర్టుకు లేదు, డిస్ట్రిక్ట్ కోర్టుకు లేదు. మనకు courts తో సంబంధం లేదు. అది Judicial వ్యవహారం. అది వేరు. మనవి మూడు branches Executive, Judicial and Legislature మన branch తో వారికేమీ సంబంధం లేదు. అట్లాకాక్కు అయితే ఏ కోర్టు చర్చించుకోడానికి అధికారం లేదు. గవర్నమెంటు మనమీద ఓవర్ రూల్ చేయడానికి అధికారం లేదు. మనం Legislature మనకు సర్వాధికారాలున్నాయి. ఏ చెప్పు అలాంటి pass చేశారు. ఫెల్ అయితే మనకు గవర్నర్లు చెప్పారు. సెక్రటరీ ఆఫ్ స్టేట్ వేయవచ్చు. దేవా ఇందులో క్రిమినల్ లిటిగేషన్ వుంది అని పంపించవచ్చు. అన్నిటి మీద ఆయన ఆలోచన చేస్తారు. ఎందుకంటే దీన్లో ఒక important point అయితే ప్రెసిడెంటు

రిజర్వు చేస్తారు అందులో చాలా implications వున్నవని ఆయన అనుకుంటే సుప్రీం కోర్టుకు వెళ్ళాలి గవర్నమెంటు వారికి యింకొక branch వుంది మంత్రిగారికి పంపించండి మంత్రిగారు ఎంతో మనకు కోర్టు అంటే మనం legislature, మనకు సర్వాధికారాలున్నాయి మనది democracy మనం చేసిన చట్టాలు constitution ప్రకారంగా జరుగుతున్నవా, లేదా అని పై విచారణకు కోర్టులు వున్నవి. అందువల్ల మన సర్వాధికారాలు తీసుకుపోయి సుప్రీంకోర్టుకో, హైకోర్టుకో యివ్వడం లేదు అట్లా అయితే మనం ఒక వార్టీగా కోర్టుకు వెళ్ళడం అన్నమాట అందుకు మనమొక ప్లీడరును పెట్టుకోవాలి మనం కృష్ణావతారంగారిని పెట్టుకుందాము (నవ్వులు) కాబట్టి అదేమీ చెల్లదు ఉన్నదల్లా ఏమంటే మనం public opinion అడుగుతాము. ఎవరుపడితే వారు చెప్పవచ్చు Judge ఒర్సవల్ గా చెప్పవచ్చు, అయితే వారు చెప్పరు ఎందుకంటే, యిందులో చిక్కులొస్తాయి అయితే ఎవరు పడితే వారు చెప్పవచ్చు వ్యక్తులు చెప్పవచ్చు, ఒక association చెప్పవచ్చు ఇంక భూములతో సంబంధంవున్న రైతులు, భూస్వాములు వున్నారు వారు చెప్పరుచు అంతెగాని, public opinion అంటే అర్థం కోర్టులకుపోయి opinion తీసుకోడాని క్రిందకు రానేరాదు కోర్టులో చాలులు చేయడం అనేదానికి సివిల్ ప్రొసీజర్ కోడ్ వుంది దాని క్రింద పోవాలి. ఆర్టికల్ 143 గురించి కృష్ణావతారంగారు చెప్పారు. ఆ ప్రకారంగా ప్రెసిడెంటు దగ్గరకుపోయినప్పుడు ఆయనకు యిష్టం వుంటే ఈ ఆర్టికల్ క్రింద పంపిస్తారు. ఇంకొక ఆర్టికల్ క్రింద పంపడానికి వీల్లేదు, చెల్లదు. 'మీయా, మేమూ చెప్పేదేమిటంటే' కాబట్టి చెప్పండి అని అడగడానికి వీల్లేదు. కనుక ఈ అభ్యంతరం ఓవర్ రూల్ అయినట్లుగా దానిని తీసుకురావడానికి వీల్లేదని, చెల్లదని మీకు మనవి చేస్తున్నాను. ఇక తక్కినవి మూడువున్నవి. అవి మీరు propose చేయవచ్చు. అన్నిటిపై మాట్లాడుదురుగాని ఓటింగ్ తీసుకుని, Second Reading pass అయిన తర్వాత క్లాజులై క్లాజు తీసుకుందాము.

శ్రీ జె. బి. ముత్యాలరావు (గజ్వేల్-రిజర్వుడ్):- అధ్యక్షా, శాసనసభలోని ప్రజా ప్రతినిధుల అభిప్రాయం Public opinion కాదా?

Sri D. Kondiah Chowdary:—On a point of order, Sir. At the outset, the motion was not moved at all.

Mr. Speaker:—It was moved, I take it. ఆయన జేసి, దిస్కస్ చేస్తూ ఉపన్యాసం యిచ్చిన తరువాత యిప్పుడు move చేయలేదు అనకండి.

Sri D. Kondiah Chowdary:—The first amendment was about sending the bill for Supreme Court opinion. That was

over-ruled that was said to be not in order The second amendment is to elicit public opinion and before that is moved ..

మిస్టర్ స్పీకర్.—ఆయన ఏమి చెబుతారో నాకు తెలియదుగా, ఆయనను చెప్ప నివ్వండి

(శ్రీ జె. బి. ముత్యాలరావు – ప్రజల ద్వారా ఎన్నుకొనబడిన ప్రజా ప్రతినిధులు యిక్కడ వున్నారు. వారు తమ opinion యిచ్చినప్పుడు అది public opinion అవుతుందా, కాదా అని అడుగుతున్నాను

మిస్టర్ స్పీకర్.—Public opinion అంటే general ప్రజలది, associations ది అదీ public opinion. అయితే public opinion question కాదు యిక్కడ ఇప్పుడెవరైనా move చేస్తే చేయండి

*(శ్రీ పి. (శ్రీరామమూర్తి (విజయవాడ)).—భూసంస్కరణల విషయములలో చర్చించే, నిర్ణయించే హక్కు శాసనసభకు వుండగా, అటువంటి అధికారం, హక్కు లేదని, సుప్రీంకోర్టుకు పంపించవలయునని నిర్ణయించడంవల్ల మన హక్కులకు భంగం వస్తుందేమో ఆ విషయంకూడా ఆలోచించవలసివుంది.

**Sri P. Rajagopala Naidu (Thavanampalli).*—Sir, I beg to move;

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill as reported by the Joint Select Committee be recirculated for public opinion as the public opinion has vastly changed and the basic principal of the Bill is also radically changed."

Mr. Speaker.—Motion moved.

(శ్రీ వి. రాజగోపాలనాయుడు—అధ్యక్షా, బిల్లును Sec. 127, Sub-Sec. (2) ప్రకారం public opinionకు recirculate చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

(శ్రీ డి. కొండయ్య చౌదరి (కందుకూరు)—అధ్యక్షా, ఆదే సెక్షను ప్రకారం యీ సెలక్టు కమిటీకాని, మామూలు సెలక్టు కమిటీకాని వేసేవిధానికి అవకాశం వున్నది.

చేసిన మెమరండం మీద చేయవలసియున్నది. అన్నిటి amendments లో merits లోకి వెళ్ళడానికి లేదు. అనేది రూలు. ప్రకారం దీని memorandum order లో ఉన్నదనుకుంటా, దానిని తీసుకొని "Whether the amendment is in order or not". అనేదానిపైన చర్చకు scope ఉన్నది.

Mr Speaker –Both these are in order

**Sri D Kondiah Chowdary* –Sir, I beg to move

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill as reported by the Select Committee be recommitted to a new Select Committee for reconsideration"

Mr Speaker –Motion moved

మిస్టర్ స్పీకర్ :— శ్రీ కొండయ్య చౌదరిగారి సవరణ, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి సవరణల అర్థం ఒకటే రెండూ order లోనే ఉన్నాయి, రెండూ allow చేశాను.

Rulesలో ఉన్నా, లేకపోయినా convention ప్రకారం real opposition వారికి ప్రధానస్థానం వహించడం న్యాయం కనుక వారికి ఇస్తున్నాను

శ్రీ డి ఎల్లమందారెడ్డి (కనిగిరి) — అధ్యక్షా, వారేదో పెడుతున్నట్లు, మీరు వద్దంటున్నట్లు. . యీ లాలూచీ వ్యవహారానికి మేము తయారుగాలేము.

Sri D. Kondiah Chowdary :– I object to the word 'laloochi.'

శ్రీ డి. ఎల్లమందారెడ్డి :— I withdraw, Sir. It is we that are the real opposition–వద్దు అని చెప్పడం, కావాలని పట్టు అన్నంతపని చేయడం both are equal In action both are the same. ఇది తమరు గమనించవలసిన అవసరం ఉన్నది. మేము ఈ విషయానికి అంగీకరించడం లేదు. ఆ point ను కూడ వదులుకోవానికి మేము తయారుగా లేము. ఇప్పుడు, వేరే convention పెట్టవద్దని మాత్రం మనవి చేస్తున్నాము.

Mr. Speaker — I am going to allow the Communist party as the opposition.

**శ్రీ వి. ఎల్లారెడ్డి (ఖమ్మం)* – అధ్యక్షా, ఇప్పుడు సెలక్టు కమిటీ నుంచి వచ్చిన బిల్లు మనముందు ఉన్నది. ఈ బిల్లు వ్యవహారం ఏ విధంగా ఉన్నదో మనం వివరంగా పరిశీలించాలి. పరిశీలించేముందు ఒక విషయం గుర్తు చేసుకోవాలి. సెలక్టు కమిటీకి పంపించేముందు మనముందుకు దీని మూలాయిదా బిల్లు వచ్చింది. అది తరువాత సెలక్టు కమిటీలో పరిశీలించడానికి దానిని మనకు పంపడం జరిగింది.

(Sri P Narasinga Rao in the Chair)

ఆ బిల్లుకు, దీనికి పోల్చి చూచినట్లయితే, చాల తేడా వున్నది అ బిల్లు స్వరూపం పూర్తిగా మారిపోయిందనే చెప్పవచ్చు ఏ విధంగా మారిపోయిందో తరువాత వివరిస్తాను మారిన యీ బిల్లుకు వేరే ఒక పేరును పెట్టవలసివుంటుంది కాని భూమి సీలింగ్సు బిల్లు అని పేరు పెట్టి మనముందుకు తేవడం జరిగింది కాని, దీనిలోపలి విషయాలు చూచినట్లయితే, ఆ పేరు దీనికి తగినట్లుగాలేదు బాహ్య రూపం ఒక విధంగాను, అంత రూపము మరొక విధంగాను ఉన్నది భూస్వాములకు రక్షణ ఇవ్వడమనేది దీనిలోని విషయం విషయానికి తగినట్లుగా పేరుండాలి కాబట్టి భూస్వాముల రక్షణ బిల్లు అని పేరు పెడితే చాల సమంజసంగా ఉంటుంది, బాగా అతికినట్లు సరిపోయేది ఈ బిల్లు యీ పేరుతో ముందుకు రావడం జనాన్ని మోసగించడం తప్ప అంతకంటే మరొకటి కాదని మనవి చేస్తున్నాను రెవిన్యూమంత్రి శ్రీ రంగారెడ్డిగారు ఒక విషయం చెప్పారు. అసలు యీ బిల్లు ఉద్దేశం ముఖ్యం ఈ బిల్లు వచ్చినా అసలు ఉద్దేశం ఉండాలి, సాధించవలసిన ఉద్దేశం ఉండాలి. సాధించవలసిన ఉద్దేశమే లేకుండా ఏ బిల్లుకూడ రాదు. ఉత్పత్తిని పెంచడం, పేదలకు భూమిని పంచడం అనేవి ఈ బిల్లుయొక్క ఉద్దేశాలు. పేదలకు భూమిని పంచే విధానం ఉత్పత్తికి దెబ్బ తగులకుండా ఉండా లనేది కూడ మంత్రిగారు చెప్పారు. కాని, దానికి మళ్లీ ఒక మెలిక పెట్టివారు దీనిని బట్టి, ఈ బిల్లు ఉద్దేశమేమంటే ఉత్పత్తికి దెబ్బ తగులకుండా పేదలకు భూమి పంచకమునుపే కాని, పేదలకు భూమిని పంచడమనేది అసలు ఉద్దేశంకాదు పేదలకు భూమిని పంచితే ఉత్పత్తి పెరుగుతుందా, తగ్గుతుందా అనేది వేరు విషయం. సైవారిదగ్గర అడవంగా వున్న భూమిని తీసి పేదలకు పంచినట్లయితే ఉత్పత్తి పెరుగుతుందనేది సర్వసాధారణంగా అంగీకరించిన విషయమే. ఇది నేను చెబుతున్న విషయమే కాదు. ప్లానింగు కమీషన్ వేత నియమింపబడినటువంటి Land Panel Committee వారు కూడ చెప్పారు. వారు యీ విధంగా చెప్పారు. "We have already referred to the difference between personally cultivated holding and the holding cultivated through hired labour. Land distribution will substantially increase the former. Land distribution ద్వారా ఉత్పత్తి పెరుగుతుందనేది వారు స్పష్టంగా చెప్పారు. వారింకా చాల విషయాలు చెప్పారు. ఆ Land Panel Committee లో పెద్దలు, కాంగ్రెసు పార్టీవారు, కాంగ్రెసు సార్వికి పెద్దన మనుష్యులు తీసుకొన్నారు. వారు, వీరు, ప్రజా ప్రాతినిధ్యం వారికి సంబంధించిన వారుకాదు. వారుకూడ కాంగ్రెస్ పార్టీ వారులాగ ఆలోచించకూడదు ఉన్నారు. వారందరూకలిసి తయారు చేసిన రిపోర్టులో ఉన్న విషయమిది. కాంగ్రెసు వారినట్లయితే ఉత్పత్తి

తప్పకుండా పెరుగుతుందని వారు స్పష్టం చేశారు ఇప్పుడు hired labour ద్వారా వ్యవసాయం చేయిస్తున్నారు, వీరంతా, భూమాయుంటే స్వయంగా చేసుకుంటే ఉత్పత్తి తప్పకుండా పెరుగుతుందని వారు చాల స్పష్టముగా చెప్పారు.

(శ్రీ కె వి రంగారెడ్డి:—Exemption చేయబడినవాటిని కూడ ఎంచితే ఉత్పత్తి పెరుగుతుందని కూడ చెప్పారు

(శ్రీ బి ఎల్లారెడ్డి —ఆ విషయంకూడ చెబుతాను రెండవ పంచవర్ష ప్రణాళికలో ఒక విషయం చెప్పారు

"It is important that some effective steps should be taken in this direction during the Second Five-Year Plan so as to afford opportunities to the landless sections of the rural population to gain social status and to feel a sense of opportunity equally with other sections of the community"

అని వారు స్పష్టంగా చెప్పారు, వేదవారి ఆర్థికస్థితిని బాగుచేయడానికి వారిని ఇంకా పైకి ఎత్తడానికి భూమి పంపకం కాలా అవసరం అంతో ఇంతో భూమినిచ్చి జీవనాధారం కలుగజేయడం అవసరం ఉంది. స్వతంత్రంగా వారికాళ్ళ మీద వారు నిలబడే వీలుకల్గా చేయాలని చెప్పాము. దానిని అనుసరించే Land Reforms Committee వారుకొన్ని మార్గాలు నిర్వహించారు. వారుకూడా ఈ విషయం స్పష్టంగా చెప్పారు. వారేకాదు, కొఠారి వారు మీరు నియమించిన Land Reforms Committee వారుకూడా ఈ విషయాన్ని దీర్ఘంగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చారు. వారు ఇట్లా చెప్పారు.

"In the first place, supply of land in relation to the number of people seeking it is so limited that not to put a ceiling on individual holdings would be irrational and unjust."

వారు ఇంకా ఏమి చెప్పారంటే—

"Secondly, under the present technique of cultivation, managerial capacity and financial resources of an average cultivator in India, the optimum size of a holding has to be fairly low."

"The Committee has therefore recommended that the optimum size should be three times the size of the economic holding. Optimum size అంటే ఎంత వుంటే పెట్టుబడి ఎక్కువ లేకుండా వాని మూలంగా ఉండగలదని చెప్పారు. వీరిమాట ఎత్తితే ఎగిరి గంతులు

చెప్పారు పేదవారికి భూమిలేని వారికి న్యాయం కలుగజేయాలన్నా వారి క్లోరికలను కొంత వరకైనా తీర్చి భూమి దాహాన్ని కొంత వరకైనా తీర్చాలన్నా, భూపరిమితిని వీలైనంత తగ్గించి పెట్టాలని చెప్పారు ప్లానింగ్ కమిషను వారు, లాండు పేనల్ కమిటీవారు, కాంగ్రెసు పార్టీవారు ఏర్పరిచిన Land Reforms Committee వారు అట్లా చెప్పినప్పటికీ, మన రివెన్యూమంత్రిగారు ఏమి చెబుతున్నారంటే పేదవారికి భూమిని పంచాలనే ఉద్దేశం ఉన్నప్పటికి అది ఉత్పత్తికి దెబ్బతగులకుండా ఉండాలనే క్రొత్త విషయాన్ని ప్రతిపాదిస్తున్నారు భూపరిమితిని తగ్గించి పెడితే ఉత్పత్తి తగ్గుతుందని రివెన్యూమంత్రిగారి ఉద్దేశం కావచ్చును కాని వారెవరూ ఈ రకమైన అభిప్రాయాన్ని చెప్పలేదు ఆ కమిటీలలో ఉన్నవారంతరు చాలా అనుభవం ఉన్నవారు, నిపుణులు కాంగ్రెసుపార్టీ వారు నియమించిన Land Reforms Committeeలో కూడా నెహ్రూగారు, జె సీ. కుమారప్పగారు మొదలైన వారున్నారు. వారు తమ అనుభవాన్ని పురస్కరించుకుని అన్ని విషయాలు ఆలోచించి ఆ రకమైన అభిప్రాయానికి వచ్చారు. Land Panel Committeeలో కూడా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు ఉన్నారు. వారుకూడా అదే అభిప్రాయానికి వచ్చారు. భూమిపై సీలింగు ఇంకా తగ్గించి పెడితే ఉత్పత్తి తగ్గుతుంది అనే మినహాయింపులవేళ్ళి అందుకొరకే పెడుతున్నామని రివెన్యూమంత్రిగారు దీర్ఘమైన ఉపన్యాసము ఇచ్చారు

ఉపముఖ్యమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి):— మీ కమిటీవారు చెప్పిండి వారు గారవిస్తున్నారో అదే చెప్పండి.

(శ్రీ వి. ఎల్లారెడ్డి:— అదే చెబుతున్నాను, వారికి నమ్మకం ఉండకపోవచ్చును. కాని మరొకటి కూడా చెబుతున్నాను. భూమి సంస్కరణలు ప్రవేశపెట్టి భూమి పంపకం చేసే చోటులో ఏమి జరిగిందో అలో చించండి. మనదేశంలోని ప్రభుత్వం గవర్నమెంటు తరపున పై వాతావరణానికి ఒక రిపోర్టును పంపుతుంది. చెట్టి వారు అక్కడ భూసంస్కరణలు చివిధంగా అమలు జరిగాయో, భూమి పంపకం ఎట్లా జరిగిందో, మోసాలాయాల్ని చెలనడానికి ఏమి చేశారో అంతా పరిశీలించారు. వారు అక్కడ ఏమి జరిగినదో పెలియ పెట్టా ఒక రిపోర్టును సమర్పించారు. అక్కడ జరిగినదానిలో భూమి పంపకం మళ్ళుండగా పేపులున్నారు. భూమి పంపకం చాలా పేన్నిధిగా సాయిడ్డ జరిగింది. ఫలితంగా ఇప్పటి వరకూ ఇంకా ఇంకా ఇంకా

115 మిలియన్ల ఎకరాలు తీసుకుని భూమి పంపకం చేశారు ఎంతమందికి పంపకం చేశారు—80 కోట్ల మంది రైతులకు పంపకం చేశారు అంటే ప్రతి ఒక్కరికి చాలా తగ్గించి భూమిని పంపకం చేయడంవల్లనే అది సాధ్యమైనది చాలా తక్కువగా పరిమితి పెట్టి భూపంపకం చేయడంవల్ల అక్కడ ఉత్పత్తికి దెబ్బతగిలివచా అలోచించి చూడండి 1949 వ సంవత్సరంలో 10 కోట్లు 81 టన్నులు ధాన్యం ఉత్పత్తి అయినది 1959 వ సంవత్సరంలో వ్యవసాయ సంస్కరణలు అమలు జరిగిన తరువాత 15 కోట్ల 64 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయింది 1958 వ సంవత్సరం తీసుకుంటే 25 కోట్ల టన్నులవరకు ధాన్యం ఉత్పత్తి పెరిగింది అయితే మన దేశంలో ఉన్న పరిస్థితి ఏమిటి? 1958 వ సంవత్సరంలో 27 కోట్ల 66 లక్షల ఎకరాలు సాగుచేస్తే 7 కోట్ల 35 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయినది చైనాలో 30,32,84,000 ఎకరాలు సాగుచేస్తే 27 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయినది అంటే ఇక్కడకు అక్కడకు దాదాపు మూడు రెట్లు ధాన్యం ఉత్పత్తి అయినదన్నమాట. రెండు దేశాలు పురాతన పద్ధతులలో వ్యవసాయం చేస్తున్నవే. ఇక్కడ భూసంస్కరణలు అమలు జరగలేదు అక్కడ అమలు జరిగాయి దీనిని బట్టి భూపరిమితిని తగ్గించి సీలింగు పెట్టడంవల్ల ఉత్పత్తి తగ్గుతుందనే అభిప్రాయం పూర్తిగా తప్పు అని అర్థం అవుతుంది. అందుచేత భూపంపకం చేయడంవల్ల పేదలకు భూమిని పంచడంవల్ల ఉత్పత్తి తగ్గదు; తగ్గకపోగా పెరుగుతుందని ఇప్పుడే మనవి చేశాను. నిరూపించాను. చాలా మంది అభిప్రాయాలు అట్లానే వున్నాయి. అనుభవము కూడా అదే రకంగా ఉంది. ఒక్కోళ్ళ అనుభవము బయటపడి ఉన్నది వెల్లడికావాలి. వెలుగుకోకుండా ఉంచే ప్రయత్నం అనేపించుకుంటుందని మనవి చేస్తూవున్నాను. ఆయితే యిప్పుడు యీ బిల్లును పరిశీలిద్దాము. ఈ బిల్లు ప్లావెంగు కమిషనువారు ఏ ఉద్దేశ్యములతో చెప్పారో చాటికి అనుగుణంగా ఉన్నదా అంటే లేదని తరువాత నేను వివరించబోయేదానినిబట్టి స్పష్టమవుతుంది. వారు ఏ ఉద్దేశ్యాలతో చెప్పారో వాటికి పూర్తిగా విరుద్ధముగా తయారైనది ఇప్పుడున్న బిల్లు. ఇప్పుడు భూసంస్కరణల చరిత్ర చాలా క్రమాపాగా తయారైనదని నేను మనవి చేయదలచుకున్నాను. హైదరాబాదు ప్రభుత్వం ఉన్నప్పుడు, విశాలాంధ్ర రాక పూర్వము యిక్కడ హైదరాబాదు చట్టం ఒకటి ఉంది. ఆ చట్టంలో ఉన్నది చేసినది యేమిటో యిప్పుడు రంగారెడ్డిగారు వివరించి చెప్పారు. ఇంతకు పూర్వం 3,600 రూపాయలు పరిమితి పెట్టాము. దానినే యిప్పుడు కట్టుబడి ఉన్నామని చెబుతున్నారు. అప్పుడు ఏదైతే నిర్ణయించామో దానినే ఇప్పుడు నిర్ధారించి బిల్లును రూపొందించామని చెబుతున్నారు. దానివల్ల ఏమిటో ఎవరిని సంతృప్తిపరచాలనుకున్నారు? ఎవరిని సంతృప్తిపరచలేదు. దానిలో 3,600 రూపాయలు పరిమితి పెట్టడమేకాకుండా కుటుంబం చాలు

చెప్పినట్లుగా ఆదాయము కొలతబద్దగా తీసుకుని ఎకరాలలో నిర్ణయించారు, అది మరచిపోతున్నారు ఆరు ఎకరాల నుంచి తొమ్మిది ఎకరాలవరకు మాగాణి నిర్ణయించారు తక్కువకు తక్కువగా ఆరు ఎకరాలు, ఎక్కువకు ఎక్కువగా తొమ్మిది ఎకరాలవరకు ఒక కుటుంబ కమతానికి ఉంచారు దానిని సీలింగులోకి మారిస్తే ఎంత అవుతుంది? 27 ఎకరాల నుంచి 40 ఎకరాలవరకు అవుతుంది, దాంట్లో ఉన్న దానిని ఎట్టి మార్చేస్తే అయితే యిప్పుడు దేనికైతే "మేము కట్టుబడి ఉంటామ"ని చెబుతున్నారో దానిని మించిపోయారు. దానిని మించి మొత్తం బిల్లు యొక్క ఉద్దేశ్యము నెరవేరకుండా అసలు ఉద్దేశానికి భిన్నంగా తయారుచేసి పెట్టారు అయితే ఇంకొకటి. దానిలో కొలుదారులకు ఒక రక్షణ యిచ్చారు చాలా రక్షణ యిచ్చారు ఆ రక్షణ యీ బిల్లులో యేమీ లేదు. "వేరే చట్టం తీసుకు రాబోతున్నాం, దానిలో అన్నీ పొందుపరుస్తాం, దీంట్లో అవసరం లేదు" అని చెబుతున్నారు కాని ఆ విషయం తరువాత మనవిచేస్తాను. అది ఏ విధముగా నష్టదాయకమైనదో మనవిచేస్తాను. అది ఏ విధముగా నష్టదాయకమైనదో మనవిచేస్తాను. దాంట్లో మేత భూములకు (grazing lands) పరిమితి లేదు దీంట్లో పెట్టారు తద్వారా మూడవ భాగం తప్పించారు అది ఎందుకు పెట్టడం లేదు? అది ఎందుకు మరచిపోతున్నారు? దాని మేరకు పెట్టామని ఎందుకు చెబుతున్నారు? అందువల్ల "దానిబట్టి మేము ఇది పెట్టాము" అనడంలో అర్థములేదు. ఆ తరువాత కళావెంకట్రావు గారు ఒక బిల్లును మనముందు ప్రవేశపెట్టారు ఆ బిల్లు పెలెక్ట్ కమిటీకి పోయి యీ విధముగా తయారై వచ్చింది. "సీలింగు రూ.400 రూపాయలకు పెట్టారు అది చాలా పెంచి పెట్టారు ప్లానింగు కమీషను వారి అభిప్రాయానికి భిన్నంగా ఉన్నది. అది అవాస్తవం" అని మేము అనుకున్నాము. ఆ పద్ధతిని మార్చి చాలా మార్చి అయితే పోతున్నారు. దానివల్ల ఒక్క కుటుంబములో అయిదుగురు ఉంటే దానిని మించి దేనికోసమైనా పిల్లలెదిగినప్పుడు పిల్లలేదు. కాబట్టి కుటుంబం అని పెట్టే definition ప్రకారం చూస్తే దానిలో ఉండే ప్రతి వ్యక్తి ఆయనకు పెంచుకోవడానికి అవకాశం ఉంది. ఆ విధముగా చూస్తే 27 నుంచి రూ.400 రూపాయల వరకు ఆదాయము యిస్తేకుటుంబాలకి భూమికి ఒక కుటుంబం వారు ఉండవచ్చు కుటుంబ నిర్వచనం ఎలా పెట్టారు. ఆంతవరకు ఉండవలసిన పరిస్థితి. అదేవిధముగా మాంజరు భూములకు వాటిని కూడా grazing lands పెట్టారు మొత్తం కొంచెం అది కూడా పరిమితి 80 వేల రూపాయల వరకు పెరుగుతుంది. అయినప్పుడు అదే వాటి పరిమితిలోనే ఉండని చూస్తారన్న నమ్మకం లేదని, పంచదార్ల జిల్లా దళితవర్గాల్లో పిల్లల నెలవారీ జీతాలలో మార్పులు తీసుకురావాలని మనవిచేస్తున్నాము. దానికోసము పోరాడుతాము.

సెలెక్టు కమిటీకి బోయినప్పుడు కొంచెం మంచి మార్పులు వస్తాయని ఆశించాము. మామూలుగా సెలెక్టు కమిటీకి బిల్లు పోయేటప్పుడు చాలా చక్కగా తయారై వస్తుందని ఎవరైనా అశిస్తారు కాని జరిగింది యేమిటి? మరీ అధ్వాన్నంగా తయారై వచ్చింది సెలెక్టు కమిటీ నుంచి వచ్చిన బిల్లులో మినహాయింపులనే పేరుతో క్రొత్తగా కొన్ని వచ్చాయి ఇదివరకు కళావెంకటరావు గారి బిల్లులో మినహాయింపులు (exemptions) లేవు దీంట్లో మినహాయింపులను ప్రముఖముగా తీసుకువచ్చి పెట్టారు మొత్తం వ్యవహారమే బిగ్గుగా తయారుచేశారు ఏమీ లాభంలేకుండా తయారైనది "వారు 5,400 రూపాయలు పరిమితిగా పెడితే మేము 3,600 వరకే బద్దులమై ఉండి పెట్టేవాము" అని రంగా చెడ్డిగారు మమ్ములను నమ్మించి చూస్తున్నారు అసలు, వీరు అవలంబించిన పద్ధతిలో 3,600 రూపాయలు అన్నా 5,400 రూపాయలన్నా 2,600 రూపాయలన్నా భూమిలోకి మార్చవప్పుడు యేమి చేశారు? అంతే కాకుండా తగ్గించి పెట్టారా, పెంచించి పెట్టారా చెప్పవలసివస్తే కొలతబద్ద పది? మాటవరుసకు 100 ఎకరాలలో ఆదాయము 9,000 ఎస్తుంది, అంతను ఒగ్గిస్తే 5,600 రూపాయలు రాదు అని చెప్పవచ్చు చానిని అనుసరించాము అనుకోవడంలో యేమీ అర్థము లేదు. వారు అనుసరించిన పద్ధతి చూస్తే చాలా హెచ్చుగా పెట్టారు ఫస్టుక్లాసు మాగాణి guaranteed water sources గల భూమి 27 ఎకరాలకు పరిమితి పెట్టితే మేము 26 ఎకరాలకు పరిమితి పెట్టామున్నాము. ఆ చాలాలోకి మార్చివప్పుడు యేమి జరిగింది? వారు రెండు తరగతులుగా పెడితే వీరు నాలుగు తరగతులుగా పెట్టారు మొదటి తరగతి భూమి డాబాపు మాగ్యాణం లేదని చెప్పవచ్చు చాలా exceptional గా కొద్దిగా ఉంటే ఉండవచ్చు డాబాపు లేదనే చెప్పవచ్చు రెండవరకం డాబాపు కొంచెం హెచ్చు ఉండదు. ఆది కూడా స్వల్పంగా అవకాశం లేదని చెప్పడానికి వీలులేదు. కాని స్వల్పం, కొంచెం మించదు. నా దెక్కిన ప్రకారం యీ మూడు జిల్లాలలో ఎక్కడ చెక్కడ ఎంత ఉందని ఆలోచించి మాసుకుంటే అంతకన్నా మించి లేదు. సెలెక్టు కమిటీ సమావేశాలలో రంగా విషయం వచ్చినప్పుడు అధికారులను అడిగితే సమాధానం లేదన్నారు. కొందరు చాలా స్వల్పమని చెప్పారు. చాల చక్కగా ఉంది, ఎక్కువ లేదని చెప్పారు. ఈ విషయంగా మీ రెండు తరగతులలో ఏవి అసలు nominal అన్న మాట. ఆ తరగతుల రెండు భూమి చాల స్వల్పము. అంటంటే బొత్తిగా లేదని కాదు. అయితే మొత్తం రెండు తరగతులలో మాగాణి మొత్తమైనవి. మాగాణి భూమిలో చెప్పిన రెండు తరగతులు చాల మంచివైనవి. "ఎ" "బి" తరగతులు guaranteed sources of water కలవి. రెండింటిలో హెచ్చు చేసి చూస్తే, "ఎ"కి 15 ఎకరాలు ఉంటుంది, "బి"కి 15 ఎకరాలు work out అవుతుంది. వీటిలోనుంచి ఎంతమేరకు తగ్గిస్తే

గోదావరి కాలువల క్రింద ఉన్న భూమి, 45 ఎకరాలలో రెండుసార్లు ఆబీకాబీ రెండు పంటలు పండే భూమి అయితే ఒక పంట పండుతూ నమ్మకమైన water sources ఉన్నటువంటి, కాలువల క్రింద ఉండే భూమి, projects క్రింద ఉండే భూమి ఉంటుంది అది 54 ఎకరాలు వుంటుంది అటువంటిది తెలంగాణాలో ఎంత పెట్టారు? 27 ఎకరాలకు మించి పెట్టలేదు రెండు పంటలుపండే భూమి అయితే ఇంకా తగ్గుతుంది అంతకంటె తక్కువ రకము భూమి 40 ఎకరాలకు మించి పెట్టలేరు, కాని ఇప్పుడు మొదటి రకముల భూమి 45 ఎకరాల నుంచి 54 ఎకరాల వరకు సీలింగు పెట్టారు అయితే 5వ రకము చాల అధ్వాన్నముగా వుంది? దాని అర్థమేమిటి, శ్రీ రంగారెడ్డిగారు చెప్పినప్పటికి నాకర్థముకాలేదు వారి దృష్టిలో వుందో లేదో నాకు తెలియదు, కాని దీనిలో వున్న విషయము ఒకటి

వారు class (e) ను వివరిస్తూ ఎర్రపునీటికి అడ్డలు వేసుకొని, పారించుకొని పండించుకొంటే దానిని మాగాణిగా ఆంధ్రలో లెక్క కడుతున్నారు. ఆ రకమైన వాటిని తెలంగాణాలో మెట్టభూమిగా లెక్క కడుతున్నారు, కాబట్టి దానిని కూడ మెట్టభూమియొక్క రకములో చేర్చడం జరిగిందని అన్నారు. 5 మాపాలము ఎక్కువగాకుండా నీటి ఆధారము వుండే చెరువులు ఏవైతే వున్నవో అటు వంటి ఆధారభూతమైన భూములు కూడ ఈ class (e) క్రిందకు వస్తాయని స్పష్టముగా చెందుపరచడం జరిగింది. దానిప్రకారము చూస్తే 24 ఎకరాలు family holding అవుతుంది. దానికి 4½ రెట్లు ఎంత అవుతుంది? 108 ఎకరాలు అవుతుంది. అంటే 108 ఎకరాలు మాగాణి సీలింగు అవుతుందన్నమాట. తెలంగాణాలోని ఏవో కొన్ని ప్రాంతాలు తప్ప మిగిలిన ప్రాంతాలలో వున్న చెరువులన్నీ కూడ దాదాపు ఈ category క్రిందకే వస్తాయి. అందులో ఏమీ సందేహము లేదు. చెరువుల క్రింద వున్న వరి భూములు కూడ ఈ వరి క్రిందకే వస్తాయి, పరిశీలిస్తే 108 ఎకరాలు సీలింగు అవుతుందన్నమాట. అలా అయితే ఇంకా మైన భూమి యిస్తులుతుందా చెప్పండి. ఆంధ్రప్రాంతములో 27 ఎకరాలువుంటే ఇక్కడ 108 ఎకరాలవరకు పోయింది. తెలంగాణాలో కూడ 40 ఎకరాలకు మించకూడదని చేసి 27 ఎకరాలకు పడడానికి వీలులేదు అటువంటప్పుడు 108 ఎకరాలవరకు పోనూనీయ్ దానిని గురించి ఏమి మాట్లాడరే, దాపరిస్థితి చెప్పిటో తెలంగాణాలో వరి భూమి ఎంతవున్నదో అది అంతా ఇలాగే వుందనడానికి వీల్లేదు. ఈ సీలింగు చేయడమాత్రం చేశారుగాని అంతకంటె దీనిమీద ఇంకా ఏమీ మేము వుండదని చెప్పలేదనుకో మాప్రాంతం వారు కూడ కొంచెం కష్టపడి పిల్లా పీచులతో కలసి వెళ్ళి class (e) భూమిని ఆంధ్రాలోకి చెప్పుకోడానికి, మాకెందుకు కొమ్మనకు నెప్పుకోడానికి ఉపయోగిస్తుంది. అప్పుడు అభ్యంతరమేమి

ప్రయోజనము లేదని చెప్పదలచుకొన్నాను. తరాల విషయం చూడండి. దీనిని తరాలలో ఎందుకు పెట్టవలసి వచ్చింది? తరాలు నిర్ణయించడం అసలు సైంటిఫిక్ అని మిగతావన్నీ సైంటిఫిక్ కాదని మంత్రిగారు వివరించి చెప్పారు సైంటిఫిక్ ఏమిటోగాని ఈ తరముల గూర్చి చాల అభిప్రాయాలు చెపుతారు అన్నమాట Settlement Officers యొక్క అభిప్రాయాలు వున్నవనుకోండి ఒక్కొక్కచోట 3, 4 సార్లు settlement అయిన ప్రదేశాలు వున్నవి ఒక్కొక్కచోట ఒకసారే settlement అయినది ఉందన్నమాట 3, 4 సార్లు settlement అయినప్పుడు అక్కడ తరాలను మార్చడము కూడ జరిగింది. లేనిచోట మొదట్లో ఎంచవుందో అదే వుందన్నమాట ఆరకముగా ఈ మధ్యకాలములో అనేక మార్పులు జరిగినవి. ఉత్తేతరము అనుకొన్నవి అవి మారి ఇంకా తగ్గిపోయినవి. తక్కువ తరాలను అభివృద్ధి చేసుకొనడమువల్ల అభివృద్ధిఅయి పైతరాలలోనికి మారినవన్న విషయము అందరు గుర్తించినదే. ఇట్లా వున్నప్పుడు సైంటిఫిక్ ఎట్లా అవుతుందో అది సైంటిఫిక్ కానేకాదు ఒక్కొక్క మనిషికి ఎంతభూమివుంది, ఏ తరములో ఎంత వుంది? అని తేల్చిచెప్పడం కష్టమని చెప్పే మంత్రిగారు అంటున్నారు ఆ లెక్కలన్నీ తీసినా ఏమీ ప్రయోజనము వుండదు పనిలేని మంగలి పిల్లితల గొరిగేడనే సామెత ఒకటి మనకు వుంది అలాగే మనకు కూడ ఏమీ పనిలేక ఇవన్నీ చేసుకోవడం తప్ప మరొకటి ఏమీ కాదని చెపుతున్నాను. చామూపాగా work out కాకపోయేదా చెప్పండి. ఒక్కమనిషికే అన్నితరాల భూములు వుండవచ్చునని వారు చెప్పారు. తెలంగాణాలో Land Commission వారు అన్ని ప్రాంతాలను తిరిగి చూసి చామూపాగా నిర్ణయిస్తే సరిపోతుందని వారు ఒక అభిప్రాయానికి వచ్చారు. ఒక్కొక్క వ్యక్తిలో భూమిని దృష్టిలోకి తీసుకొనే 3 ఎకరాలనుంచి 9 ఎకరాలవరకు తరి పెట్టారు. కాని అది ఇప్పుడు సమంజసముగా లేదన్ని అది సైంటిఫిక్ కాదని మంత్రిగారు అంటున్నారు. మరి ఏది సైంటిఫిక్? అసలు ఇది అనర్థదాయకమైనది, ఉపయోగములేనిదిను. దీనివల్ల ఏమీ సాధించేది లేనప్పుడు నిరుపయోగకరమైన పద్ధతిని పెట్టుకోడానికి బదులు సమంజసముగా work out అవుచున్న ఒక పద్ధతిని పెట్టుకోవడం మంచిదికాదా? ఆ పద్ధతిని వదలిపెట్టి ఎక్కువ శ్రమతోను, ఎక్కువ ఖర్చుతోను కూడనదానిని తీసుకొని వచ్చారు. సైంటిఫిక్ దానిని తీసుకొని వచ్చి అది పరిపూర్ణమైనదని చెప్పడం అర్థములేని విషయమని మనవిచేస్తున్నాను.

ఒక్క grazing lands అని అన్నారు. ఒక కమతానికి పరిమితి నిర్ణయించుకొన్నపుడు 'మేతకొరకు' అని చెప్పి భూములను ప్రత్యేకించడములో అర్థమున్నదా? ఏమీ అర్థము లేదు. ఆ పేరుతో కొంత భూమిని మినహాయించుకొని తప్పనిసరి పరిస్థితులలో మేతకు కొంత భూమిని వుంచుకోడానికి తప్పనిసరి పరిస్థితులలో మేతకు కొంత భూమిని వదలివేస్తున్నాను చేర్చను

లో మూడవ భాగము ఈ 'మేతకొరకు భూమి' అనే పేరుతో మినహాయించుకొనడం జరుగుతోంది

ఇక, మినహాయింపుల సంగతి వున్నది మినహాయింపులలో తోటభూములు వున్నాయి తోటభూములన్నిటిని మినహాయిస్తే ఇక మిగిలేభూమి ఏమీ వుండదనే అనుకొంటున్నాను. వేలకొలదీ ఎకరాలు వున్నవారికి ఏదైనా మూడు నాల్గు ఎకరాలు మిగిలేది వుంటే ఈ మినహాయింపువల్ల ఆ భూమి కూడా మిగలకుండా చేయాలనే ఉద్దేశంతోనే ఈ విధంగా చేయబడింది అదీగాక ఆ మినహాయింపుకు ఒక పరిమితి లేదు ఒక వ్యక్తి 2 వేల ఎకరాలలో నాలుగు మామిడిచెట్లు వేసి తోటని చెప్పుకోవచ్చు. "ఇన్ని ఎకరాలే వుండాలి" అనే పరిమితి లేనందువల్ల ఎన్ని వేల ఎకరాలనైనా తోట అనే పేరుతో వుంచుకోవచ్చు. దానికి కాలపరిమితి కూడ పెట్టలేదు ఏదో ఫలానా రెండు సంవత్సరాల క్రిందటివరకు కోటలకువున్న పాటిని పరిగణనలోకి తీసికొంటామని చెప్పబడలేదు. ఇప్పటికీ కూడా తోటలు వేసుకోవానికి అవకాశం వుంచేట్లుగా దీనిని పెట్టాము. తెలంగాణా చట్టంలో కూడా ఇటువంటి డిక్లరేషన్స్ వున్నాయండీ అని ఎవరైనా అడగవచ్చు. తెలంగాణా చట్టంలో తోటలకు కొంత మినహాయింపు వున్నది. దానికి కాలపరిమితిని అంటే "1952 సంవత్సరం వరకు వున్న తోటలు" అని పెట్టారు బిల్లు 1956 లో పాసయి అయింది. ఆ విధంగా మినహాయింపు ఇస్తే అప్పటి రెక్కల ప్రకారం నాల్గువేల ఎకరాలకు మించదు. ఏ విధంగా మోసినా ఇప్పటికికూడా 10 వేల ఎకరాల కంటె మించదు. తెలంగాణా చట్టంలో ఆ విధంగా ఒక పరిమితి పెట్టటంవల్ల భూమిలో తోటలను వేయటానికి వీల్లుకలేకపోయింది. కాని ఇప్పుడు ఎంతైనా పండవచ్చునని వుంది వేల ఎకరాలున్న పెద్ద మనుషులు. ఎకానికి 3, 4 చెట్లు ఏవో నాలు తోటలని చెప్పుతూ కష్టం రాదు. భూమిని పిలిగనుండి తప్పుకొనేటానికి కొద్ది డబ్బు ఖర్చు అయినా పరిసరి నాల్గు చెట్లు నాటుకొనే దానికి ఇప్పటికీ కూడా అవకాశం వుంది. "చెట్లను నరికి వాయిదాలో పెట్టుకోవటం వాళ్ళకి లక్ష్యంగా పెట్టారు" అంటారు. అంత అశాస్త్రీయమైనదీ వుండదు. అయితే ఎలాగున్నా కష్టం పెట్టి తయారైనవాళ్ళు అట్టిదానిని వదిలి పారిపోతారా ఎవరూ పెట్టుకోమంటూ పెట్టుకోలేదురా అని రేపు అడిగితే దానికి మాత్రం ఏం చేస్తాం. అది మానవస్వభావం తప్ప మనం చేసేది కాదు. కేవలం ఇంతలో పారిపోకుండా ఏదైనా చేయాలి. ఎవరికి, భూమిలేని వాళ్ళకి ఇంత ఎకరాలనేది లేదు. పెట్టకు లేదు. అదో పాపాత్మకి లేదు. ఎంతమంది వున్నారు వాళ్ళకి అనేది కూడా తెలియదు. పెట్టుమీద ఆధారపడ్డ వాళ్ళెంతమంది వున్నారనేది కూడా తెలియదు అని చెప్పటం వాళ్ళని ఎగదోయటం వంటిది. అందుచేత మేము ఇవ్వలేదు. చిన్న కుటుంబం అనేదానికి ప్రాతిపదిక ఆధారం ఏమిటి. కొందరికి ఒక ఎకరంలో వుంటుంది. కొందరికి ఎక్కువ

ఎకరాలలోపు, మరికొందరికి అయిదు ఎకరాలలోపు ఉన్నంతమాత్రాన అవి చిన్న బండాలు కావు. వాటిపై వారు ఆదాయాన్ని తెచ్చుకొని వాటిని చక్కగా పోషించుకొంటున్నారు అందుచేత వారు చెప్పేదానిలో అర్థంలేదని, సరుకులేదని మనవిచేస్తున్నాను షుగర్ కేన్ తోటలను. షుగర్ మిల్స్ చేత నడుపబడ (operated by the sugar mills) చెరుకుతోటలను కూడా మినహాయించారు దానికి కూడ కాలపరిమితి లేదు ఎంత area వుండాలనేది కూడ లేదు ఫ్యాక్టరీకి ఇంతదూరంలో వుండాలనే నియమం కూడా లేదు సీలింగ్‌ను అనుసరించి వచ్చిన భూమిలో పరిసాగు చేస్తుంటే దానిలో ఇప్పుడు చెరకులోటరు మెంబరుగా వున్న 50 మైళ్ళు 100 మైళ్ళ దూరంలో వున్నా ఒక factory management కు అప్పగించవచ్చు ఫ్యాక్టరీకి ఎంతదూరంలో వున్నా వుండాలి, వేల ఎకరాలు చెరుకు తోటలుగా వుండటానికి అవకాశం వుంది సీలింగ్ మండి భూమిని తప్పించటానికే ఈ విధంగా పెట్టటం జరిగిందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి అదే ఉద్దేశం దాన్లో ఉద్దేశం లేదని నేను మనవిచేస్తున్నాను.

ఆ [illegible] ఎక్కడ ఎంతదూరంలో వుండాలి అనే నియమం ఎక్కడైతే భూస్వామ్యులు పెద్ద మనుషులు చూపి ఉంటుందో, అది కూడ రాకుండా ఈ అవకాశము కలుగజేశారు భూమి మిగిలిపోయినట్లయితే, దీనిని చేద్దాము అని ఆలోచించి, "efficiently managed farms" అంటే బాగా manage చేయబడే వ్యవసాయ క్షేత్రములు అనే చేరుతో అది కూడ రాకుండా పరిమితి పెట్టారా అంటే లేదు. Efficiently managed farms అనే పేరుతో వందల ఎకరాలు దాచుకోవటానికి వీలు కలుగజేశారు. అది కూడ ఒకే చోటనే ఒక compact area గా ఉండాలని అనలేదు. అట్లాగాకుండా compact blocks అని అన్నారు Blocks అంటే అక్కడక్కడ బ్లాకులుగా ఎన్ని ఎకరాలైనా పరిమితి లేకుండా ఉండవచ్చును. అయితే తెలంగాణా చట్టములో కూడ efficiently managed farms అని ఉన్నదికదా అని చెప్పవచ్చు. అవాడు Land Commission వారు దేశము, అంతయు ఒక పదవస్థిరముపాటు తిరిగి, అన్ని విషయాలు, దేశములోని పరిస్థితులు విచారించి, సలహాచాలి మాత్రమే compact areas అని నిర్దిష్టంగా చెప్పారు. చైనా వారు కొన్ని పదవులు పెట్టారు. ఆ పదవులను శోధించి ఆయా ఉండాలని అన్నారు. అంటే వారి ఉద్దేశములో ఎక్కడ వరకు, అక్కడ ఒక మూల మూలంచి, ఇది అంతా ఒక compact area అని అనలేదు. అయితే Land Commission కు అప్పగించటంలో ఉన్నవారు ముఖ్యమంత్రిగారు, వారు ఇప్పుడు ఉపరాష్ట్రపతి Home Minister గా ఉన్నారు. వారికి తెలియదు. వారు [illegible] ఉన్నారో [illegible] అన్నారు కూడ పెద్దలు [illegible]

Very rare" అన్నారు ఇంత పెద్ద పెద్ద areas అప్పుడు చాలా తక్కువగ ఉన్నవని అన్నారు అలాంటివి సీలింగు క్రిందికి వచ్చేటట్లు చేశారు ఆ Act లో areas అని అంటే, ఈ బిల్లులో blocks అని అన్నారు. Block అంటే అయిదు ఎకరాలు ఒక block కావచ్చు పది ఎకరాలు కావచ్చు ఇంతకు తప్ప ఎక్కువ ఉన్నదానిని ఒక compact area అని నిర్ణయించింది అప్పటి ప్రభుత్వమే కదా. అంతేకాని ఎన్ని ఎకరాలైనా ఒక block క్రిందికి తెచ్చి, ఏమి మిగలకుండా ఆ ప్రభుత్వము వారు చేయలేదు మిగిలింది పంచకుండా తప్పించుకోటానికి ఈ ప్రభుత్వము ఈ విధముగ చేసింది. అంతకు తప్ప మరేమి కాదు ఈ బిల్లునుబట్టి భూస్వాముల వద్ద నుంచి వచ్చే భూమి ఒక సెంటు కూడ వచ్చేటట్లు కనబడదు ఈ విధముగ బుద్ధిపూర్వకంగా చేసినట్లు కనబడుతున్నది ఇది స్పష్టము ఈ విధముగ చేయటానికి ప్రయత్నాలు అన్నీ కాంగ్రెసు నాయకత్వం వహించినవారి వెనుక ఉన్న పెద్ద పెద్ద భూస్వాములవే ఈ నాయకత్వం ఎవరిది? భూస్వాములదేనని చెప్పవచ్చు. మంత్రివర్గమును నడుపుతున్నది కూడా వారేనని చెప్పవచ్చు. వారే ప్రభుత్వంలో ప్రబలమైన స్థానములలో ఆక్రమించుకుని ఉన్నారని తేలుతున్నది వీరందరు ఇదివరకు Justice party లో ఉన్నవారే. వారి రక్షణ కోసమే ఈ బిల్లును భూములు పంచటానికి వీలులేని విధముగ తయారు చేయించారు. అందులో సందేహము లేదు. వారు చెప్పినట్లుగానే ఈ మంత్రివర్గము నడుచుకుంటున్నది. మంత్రివర్గములో ఉన్నవారు భూమినిమిగిలేటట్లు ఈ బిల్లును తయారు చేయాలని ఉద్దేశ్యము ఉన్నప్పటికిని, భూస్వాముల influence కు లోబడి పోవలసిన పరిస్థితి ఏర్పడినది అందువల్లనే ఈ బిల్లు ఇంత అశాభంగముగ వచ్చింది. ఇది చాలా శోచనీయము విచారకరము. అసలు మొదట్లో ఈ బిల్లుకు పేరు ఒకటి పెట్టారు. తర్వాత ఆ పేరును మార్చి మరొక పేరు పెట్టారు. ఈ నాటి ప్రభుత్వము వెనుక మంత్రివర్గ నాయకుడు, Chief Minister గా సంజీవయ్యగారు ఉన్నారు. వారు హరిజన జాతికి చెందిన వారు. వెనుకబడిన జాతికి చెందిన వారి కులమునుంచి వచ్చారు. అలాంటివారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికిని, వారు వెనుకబడిన జాతికి చెందినప్పటికిని, వారు భూసంస్కరణల యొక్క అసలు ఉద్దేశ్యమును వ్యతిరేకముగ, భూస్వాముల రక్షణకోసము వారికి లోబడి ఈ బిల్లును ఈ విధముగ తయారు చేయించారు మంత్రివర్గమునకు చెందిన పార్టీ పెద్దలలో ఉన్నది గనుక, ఈ బిల్లును వారికి ఇష్టమైనవిధముగ తెచ్చారు గనుక దీనిని పాస్ము చేయిస్తారు. ఇప్పుడు మేము దీనిని చాలా వ్యతిరేకించినను, మార్చే మార్గాలేవీ ప్రయోజనము లేదు. ప్రజాస్వామ్యములోనే వారు ఎన్ని వివరణలు చెప్పినను, వారి బ్రహ్మాండమైన బలముతో ఈ బిల్లును చట్టరూపంలోకి తీసుకొని రావటానికి తీర్మానాలను ఇస్తున్నారు. ముఖ్యమంత్రిగారు హరిజన కులముందువరకే చెందినవారు గదా, వారి

జన జాతికి ఈ బిల్లు ద్వారా సహాయపడుతారని ఆశించాము హరిజనులందరు నోళ్లు తెరుచుకుని ఆశించుకుని కూర్చున్నారు కాని ఈ బిల్లు వారికి చాలా ఆశా భంగము కలుగజేసింది బిల్లులో పేదవారికి సహాయము జరుగుతుందని ఆశించి, వారికి స్వాగతము ఇచ్చాను. మా ఆశలను నిరాశ చేశారు.

కొందరు గౌ॥ సభ్యులు — ఎండమావులు!

*శ్రీ బి. ఎల్లారెడ్డి — అవును నిజముగానే మా ఆశలు అన్ని ఎండమావులే అయినవి. ఈ బిల్లువల్ల ఎండమావులనే అర్థము అయిపోయింది మాటలు తీపి, చేతలుచేదు అనే విషయము ఉన్నది రాష్ట్రములో ఉన్న బహుళ సంఖ్యాకులుగా ఉన్న పేదవారికి ఈ బిల్లు ఏ విధముగాను లాభించకుండా ఉంటే, మేము ఏమి చెప్పాలి? Socialistic Pattern of Society ని నిర్మిస్తామని ప్రభుత్వము తరపున ఎన్నో సిద్ధాంతాలు విరుచూపిస్తున్నాము. దానివల్ల అందరికీ సమానత్వం ఏర్పడుతుందని ఆశపెట్టారు. అది ఏర్పడింది ఎక్కడ? భూస్వాములు భూస్వాములుగానే ఉన్నారు ధనవంతులు ధనవంతులుగానే ఉండిపోతున్నారు పేదవారు పేదవారుగానే ఉండిపోతున్నారు. సమానత్వం అనేది ఎక్కడ? అందువల్ల ఈ బిల్లు ద్వారా పేద ప్రజలను మోసము చేయడము తప్ప మరేమీ లేదు ఇది కాంగ్రెసుపార్టీవారికే బిల్లు కాని, పేదవారికి బిల్లు కాదు ఇది అంతా నాటకము బూటకము అని చెప్పవలసిందే. అనాడు భూసంస్కరణలను గురించి మొదట్లో ప్రభుత్వం చెప్పింది ఏమిటి? ఇప్పుడు చేసింది ఏమిటి? తెలంగాణాలో అనాడు ఏమి చెప్పారు? తెలంగాణాకు సంబంధించిన బిల్లు ఆ విధముగ అనాడు ఎందువల్ల తెచ్చారు? ఈనాడు ఈ విధముగ ఎందుకు తెచ్చారు? మొదట్లో చెప్పినట్లుగా ముందు ఒక బిల్లును తెచ్చి, అందులో వున్న విషయములు చెప్పి, ఇప్పుడు దానిని మార్చి, మార్చి, బొత్తుగా పనికిమాలినదిగా ఎందువల్ల తయారు చేయవలసివచ్చింది? ఈ బిల్లు ద్వారా పేదవారికి సహాయము దొరకదు. ఇది ఒట్టి పనికిమాలిన బిల్లు. ఇది భూస్వాములకే ఉపయోగిస్తుంది. దీనిని మార్పు చేయకపోతే ప్రయోజనము లేదు. దీనికి మేము పార్టీ కొలాలము అని చెబుతూ, దీనిని వ్యతిరేకిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ వి. రాజగోపాలనాయుడు (తవణంపల్లి)—అధ్యక్షా, ఈ పీలింగుబిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఈ బిల్లు సందర్భములో నే కమ్యూనిస్టువారు కూడా ఈ సభలో మాట్లాడుతూ కాంగ్రెసులో భూస్వాముల పెత్తనం మాత్రమే ఉన్నదని అన్నారు. ప్రభుత్వ ప్రతిపాదనలతో భూస్వాములకు వాయిదాలు ఉన్నట్లు ఈ బిల్లు రుజువుచేస్తున్నదని అన్నారు. ఇటీవల శ్రీ రెడ్డిగారు చెన్నారెడ్డి వేసిన సందర్భంలో ఒక పథకం కమ్యూనిస్టులు కాంగ్రెసులో కమ్యూనిస్టు

మిత్రులు ఉవ్వాళని చెప్పారు అది ఆంధ్రప్రభ పత్రికలో వచ్చింది నేను చదివినాను. ఈనాటి కాంగ్రెసులో ఉన్న నాయకత్వమే కమ్యూనిస్టు నాయకత్వమని అనుకుంటున్నాను. దీనికి అనుగుణ్యంగాను, గతములో All India Congress Committee కి సెక్రటరీగా ఉండివచ్చిన, ప్రస్తుతపు P.W.D. మంత్రి అయిన మన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు కోదూరులో ఉపన్యసిస్తూ కమ్యూనిస్టులకు, కాంగ్రెసువారికి మధ్య ఎలాంటి భేదములేదు కాని 1942 వ సంవత్సరములో జరిగిన peoples war లో మాకు వారికి వారి యొక్క పద్ధతులను గురించి అభిప్రాయ భేదములు ఏర్పడినందువల్ల చీలిపోయామని, అంతకంటే మరేమీలేదని చెప్పారు. ఇంతే కాకుండా పండిట్ నెహ్రూగారు కూడ కేరళకు వెళ్ళినప్పుడు వారి ఎన్నికల సందర్భములో కాకుండా ఎన్నో సార్లు కమ్యూనిజమును గురించి చెప్పారు ఏమని అంటే, " I have no difference with Communism But I have difference with Communists " వీటి నన్నింటిని బట్టి కాంగ్రెసులో ఉన్న నాయకత్వము ఎలాంటి నాయకత్వమో, ప్రజలందరు అర్థము చేసుకోగలరని నేను అనుకుంటున్నాను. ఈవాడు ప్రభుత్వము భూమి గరిష్టపరిమితి బిల్లును ఒక దానిని తీసుకునివచ్చి ప్రవేశపెట్టి, దీనిని పరిశీలించమని కోరడము సరికాదు. Land policy ని isolate చేశారు. భూమి గరిష్ట పరిమితి బిల్లును తీసుకుని రాబడము వేదవారికి భూములను పంచిపెట్టటానికి, కమ్యూనిస్టులను ఎదిరించటానికేనని ప్రభుత్వము చెబుతున్నది ఇలాంటి బిల్లు ప్రజలలో ప్రచారము చేయటానికి పనికి వస్తుందేకాని, ఈ బిల్లువల్ల వేదవారికి ఒక పెంట భూమి కూడ పంచటానికి మిగలదు అని అంటున్నాను ఇంతవరకూ వేదవారికి భూములను పంచుతామని చెప్పిన నివాదములు వింటూవచ్చాము. ఇది ప్రజలను మోసము చేయటానికి ఉపయోగిస్తుంది, ఇది సరైన బిల్లు అప్పుడా కాదా అనేది మీకే వదిలి, అప్పుడు కమ్యూనిస్టు నాయకత్వము కాంగ్రెసులో ఉన్నదని అంటున్నాము. అది ఎట్టు అని నన్ను ప్రశ్నించే ఎడల నేను అది రుజువు చేయటానికి సిద్ధముగ ఉన్నాను. వాగ్దానము లేకపోయినము మరల ఒక పార్టీ పదవి పోయే [illegible] అది ఏమనిచెబుతున్నది? అందులో కాంగ్రెసువారు నిర్ణయించిన [illegible] ఇంటర్మీడియట్ సీలింగు పరిమితి చేయాలనిఉన్నది. అది దేనిని [illegible] ఎంత భూమికి పీటు పడదు, నీళ్ళంగు [illegible] అయితే పదిహేను భూమి అంతయు [illegible] Co-operative Farming కొరకు ఏర్పాటు చేయాలని ఆ బిల్లులో ఉన్నది. కాని ప్రభుత్వమువారు [illegible] ఇంతకు పూర్తిగా విరుద్ధముగా ఉన్నది. ప్రభుత్వము చేసేదానికి, చెప్పేదానికి ఎక్కడైనా కూడా [illegible] ఈ చేసి చెప్పిన [illegible] ఇది చేసేదాకా [illegible]

పార్టీవారు పరిచయించిన గ్రంథము కాదు దీనికి వేరు "The Twelfth Year of Freedom" అని పెట్టబడినది అదేవిధముగ 'Andhra Peasantry" అని Stalin వ్రాసిన పుస్తకము Peoples Publishing House వారు ప్రచురించారు. మొదటిది కాంగ్రెసు వారు ప్రకటిస్తే, రెండవది కమ్యూనిస్టులు ప్రకటించిన గ్రంథము ఈ రెండు గ్రంథములలోను ఏమి వ్రాయబడిందో వేరు వేరుగా చదువు తాను ఈ రెంటి ప్రకటనలలోను ఎలాంటిభేదమైన ఉన్నదేమో మీరే ఆలోచించి చెప్పవలసిందిగా కోరుతున్నాను

"LAND POLICY · The need for a definite land policy and its speedy implementation received added emphasis during the year in the context of the ideal of a Socialistic pattern of society. A concrete form to the land policy was given by a resolution on 'Agrarian Organisational pattern' passed at the Nagpur Session of the Congress The resolution was based on the Report of the Agricultural Production Sub-Committee of the All India Congress Committee The two vital decisions contained in the resolution are those on Ceiling on Land Holdings and Joint Co-operative Farming It recognised that while redistribution would not solve the question of adequate size of holdings on the basis of peasant farming, the measure of ceiling has sociological and psychological aspects which make it a very significant plank in any programme of agrarian reforms. At the same time, it has been made clear that the proposed ceiling would be a ceiling on land and not on incomes, that it would be a ceiling not on talent or efficiency but on the ownership of land. The resolution stressed that legislations relating to ceilings as well as abolition of intermediaries should be completed by the end of 1959. The Congress also recognised that it would be impossible to rehabilitate the millions of landless labourers and holders of uneconomic units on an individual basis The obvious answer was some form of co-operative farming. The Congress felt that though co-operative pooling of resources did not increase the *per capita* availability, the working of resources in economic units would result in efficiency and both the community as well as the peasants forming the co-oprative would derive distinct economic gains. This method of social change had the additional advantage of preserving such values as individual initiative and democratic procedures during and after the change. Hence the decision that the future agrarian pattern should be that of co-operative joint farming. By and large, this was the best solution, the only other alternatives being either maintenance of status quo with dwarf farms or herding all

uneconomic farms into collective farms which involved questions of social values and attitudes The Congress, however, emphasised that as a first step, prior to the institution of joint farming service co-opecatives should be organised throughout the country within the next three years Thus the basic principles of the new policy consist in the imposition of ceilings on land holdings and the formation of service co-operatives, leading to the formation of joint co-operative farms This policy is intended not only to step up production, but to transform the whole rural life through the infusion of a spirit of co-operation in every aspect of village activity"

This is from Stalin's "ON THE PEASANTRY"

"Our task in the rural districts is to destroy the landlord and smash the resistance of the exploiter and the kulak profiteer For this purpose we can rely firmly only on the semi-proletarians, the 'poor peasants.' But the middle peasant is not our enemy He vacillated, is vacillating and will continue to vacillate. The task of influencing the vacillators is not identical with the task of overthrowing the exploiter and defeating the active enemy. The task at the present moment is to learn to come to an agreement with the middle peasant, while not for a moment renouncing the struggle against the kulak and at the same time firmly relying solely on the poor peasant, for it is precisely now that a turn in our direction on the part of the middle peasantry is inevitable."

"The way out lies, firstly, in the transition from the small, backward and scattered peasant farms to amalgamated, large-scale common farms, equipped with machinery, armed with scientific knowledge and capable of producing a maximum of grain for the market. The solution lies in the transition from individual peasant farming to collective, to common farming."

"I have in mind our practice in abolishing the private ownership of land, our practice in nationalizing the land, our practice which liberates the small peasant from his slavish attachment to his little plot of land and thereby helps the change from small peasant farming to large-scale collective farming.

"Indeed, what is it that has tied, still ties and will continue to tie the small peasant of Western Europe to his small-commodity farming? Primarily and mainly the fact is that he owns his little plot of land, the existence of private ownership of land. For years he saved up money in order to buy a little plot of land. He

bought it, and of course he does not want to part with it, preferring to endure all privation, prefering to sink into barbarism rather than part with his little plot of land, the basis of his individual farm "

"In actual fact, the collective farms are a form of cooperatives, the most striking form of producers' cooperatives There are marketing cooperatives, there are supply cooperatives, and there are also producers' cooperatives The collective farms are an insepararable and integral part of the cooperative movement in general, and of Lenin's cooperative plan in particular. To carry out Lenin's cooperative plan means to raise the peasantry from the level of marketing and supply cooperatives to the level of producers' cooperatives, of collective farm cooperatives, so to speak."

దీనిలో మొట్ట మొదటిది వమిటంటే భూస్వాములను తీసివేయాలనేది. దీనిని కమ్యూనిస్టులు tactics అంటారు కమ్యూనిస్టు భాషలో, కాంగ్రెసుభాషలో దీనిని తంత్రజ్ఞత అని అంటారు ఈ సంబర్భంలో ఎందుకోసం భూస్వాములను తీసివేయాలి ? భూస్వాములను తీసివేస్తే భూములన్నీ వేద వాళ్ళకు పంచి పెట్టవచ్చునని ఉద్దేశము పంచి పెడతారా లేదా అనేదాన్ని గురించి మళ్లీ మాట్లాడుతాను రెండవది భూస్వాములను తీసివేయాలన్నట్లయితే, వ్యవసాయదారులు, మధ్యతరగతి రైతులు, భూస్వాములు అందరు ఏకంగా ఉన్నట్లయితే అది సాధ్యంకాదు కాబట్టి ముందుగా భూస్వాములను తీసివేయాలన్నారు కనుక మధ్యరకపు రైతులను, పేద రైతులను, వ్యవసాయ కూలీలను అంతా ఏకం చేసి మొట్ట మొదట భూస్వాములను తీసివేయాలనేది కమ్యూనిస్టుల యొక్క tactics. అలాగే కాంగ్రెసుయొక్క తంత్రజ్ఞత కూడా. అందుకోసమే ఈవాడు భూమి గరిష్ట పరిమితి బిల్లు తెచ్చారు. నేను ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలనుకొంటున్నాను మన ఆర్థిక శాస్త్రజ్ఞులే కాకుండా, మన జాతీయ ఆర్థిక శాస్త్ర వేత్తలు, అంతే కాకుండా మన జాతీయ నాయకులు కూడ ఒక మాట చెప్పారు. భూములమీద ఎక్కువగా ఈవాడు వో వ్యక్తి ఉన్నట్టి, అందువల్లనే భూములమీద వొత్తడివి తగ్గించి వారిని ఇతర రంగాలలో పంపివేయటమే, ఇతర ఆదాయాలు వారికి చేకూర్చటమో చేయటమే, ఈదేశము బాగుపడుతుందని చెప్పినారు. ఈ సామాన్యమైన సూత్రము 30 సంవత్సరాల 50 సంవత్సరాల క్రిందనే ఆలోచన చేయబడి వున్నది. ఈ విధంగా ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పినటువంటిది, దానితోపాటు అమలుకొనవలసినదిగా చెప్పినటువంటిది ఈ విధానాన్ని మరచిపోయి ఈవాడు

ఏమి చేస్తున్నారు? ఈనాడు భూములలోనే వారందరిని కుప్పిస్తామని అంటున్నారు ఈనాడు industries ఏమైన పెంచి, వాటిలోకి ఎక్కువగా ప్రజానీకాన్ని తీసుకువెళ్ళారా, లేదు భూములు తక్కువగా కలిగినటువంటి బ్రిటన్ మొదలైనటువంటి దేశాలలో కూడ భూమి మీద pressure లేకుండా, industries ఎక్కువ చేసి ప్రజలను అందులోకి తీసుకువెళ్ళారు కాని ఈనాడు కాంగ్రెసు గవర్నమెంటు ఏమి చేస్తున్నది? అసలు అందరిని భూమిలోనే కుక్కాలంటున్నది అంతేకాదు, ఈనాడు బంజరు భూమి ఉన్నది దాన్ని గురించి కమ్యూనిస్టు సోదరులు చెప్పారు. ఇంతకుముందు కళా వెంకటరావుగారు కూడ చెప్పరు ఆంధ్రలోనే 30 లక్షల ఎకరాలు cultivable land ఉన్నదన్నారు కాని, ఇక్కడ 41 లక్షల ఎకరాలు ఉన్నదని చెప్పబడింది. దానితోపాటు current fallows గాని లేదా ఇతర fallows గాని చేర్చి ఒక కోటి చిల్లర ఎకరాలు ఉన్నదనికూడ చెప్పినారు 12 ఏళ్ళలో గనుక ఈ బంజరు భూమి గనుక ఇచ్చినట్లయితె land hunger ఎంతో తగ్గిపోయి ఉండేది. కాని, ఎందువల్ల కాంగ్రెసువాళ్ళు ఇవ్వలేదు? ఎందువల్ల fail అయిపోయినారు? ఎందువల్లనంటే, landless labour ఎక్కువగా ఉన్నప్పుడు, అసలు ఎలాంటి ఆస్తులు గాని లేనటువంటివాళ్లు ఈ దేశములో కోట్లాను కోట్లుగా ఉన్నప్పుడే, ఈలాగు గరిష్ట పరిమితి బిల్లును తప్పనిసరిగా చాలామంది బలపరచడానికి వీలుంటుందనే ఉద్దేశంతో కాంగ్రెసువాళ్లు ఇంతవరకు భూములను పంపకం చేయకుండా ఈ భూమిధాహం ఎక్కువగా అయ్యేట్టట్లు తనకు తామే చేస్తూ వచ్చారని నేను చెపుతూఉన్నాను. ఈవాడు ఈ విధమైన గరిష్ట పరిమితి బిల్లు తెస్తూఉన్నారంటె, వేదవాళ్ళందరు కూడా ఓహో, కాంగ్రెసు ప్రభుత్వము ఈ బిల్లు తెచ్చింది. దీనిని కమ్యూనిస్టులందరు support చేస్తున్నారు కాబట్టి మనకు ఏదో రాబోతున్నదని అనుకోంటారు అందుకోసమన, వీరందరిని చెచ్చగొట్టడానికే ఈ విధంగా చేసినారని నేను చెపుతున్నాను.

గరిష్ట పరిమితి బిల్లు తెచ్చినారు, ఈనాడు మంత్రిగారు చెప్పారు. ఈ పరిమితి మించి మిగిలిన భూమినంతా పేదలకు పంచిపెడతామని చెప్పారు. అలాగే కమ్యూనిస్టు సోదరులు కూడ చెబుతున్నారు. ఏమనంటే, భూమిని పేదలకు పంచిపెట్టాలి, పరిమితి యింత ఎక్కువ పెంచకూడదు అంటున్నారు. ఇంకా ఎక్కువ భూమిని తీసుకోవాలని కమ్యూనిస్టులు చెబుతున్నారు. అసలు మొత్తం ఉండే భూమిని వున్న వారిని తీసివేయడమే కాకుండా, అసలు ఇలా చెండు చాక్షిలాబారి పంపకాలు మాత్రం చేయనున్నారు. భూమిలేని వారికి భూమిని పంచిపెట్టడమనేది ఈరోజు మాటలు చెబుతున్నారు. చిన్న చిన్న రైతులు ఎవరికి ఉండే కొద్దిపాటి

భూమిలో వ్యవసాయం చేసుకొనే వీలుండదు Co-operative farming కావాలంటున్నారు సీలింగ్ పైన వచ్చే భూములలో Co operative farming చేయాలనుకొంటున్నప్పుడు, నాగపూర్ తీర్మానం పాలసీగా పెట్టుకొన్నప్పుడు వీరవారికి భూములు ఉంటాయా ? అని అడుగుతున్నారు 'On peasantry' అని Stalin వ్రాసినది ఉన్నది అది వారి సిద్ధాంతం Communists ఈనాడు భూములు యిస్తామని చెప్పవచ్చును కాని ఆ సిద్ధాంతానికి వ్యతిరేకంగాపోయే అవకాశం ఉన్నదా ? లేదు కాబట్టి కమ్యూనిస్టులుకూడ, కాంగ్రెసువారు యివ్వకపోతే తాము తెచ్చియిస్తున్నట్లుగా వేదవారిని భ్రమింప జేసేందుకు వేసిన ఎత్తుగడయిది అందువల్ల నేను ఈ వేళను ద్వారా వీరి ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను— ఈనాడు భూమికలవారిని నాలుగు ముక్కలుగా చేయాలని ప్రయత్నం ఉన్నది. రష్యాలో అలాగే చేశారు. మొదట గరిష్ట పరిమితి పెట్టారు, పెట్టి మిగతావారిని తీసివేశారు మిగిలినవారిని rich peasants అనే పేరుతో 'కులక్' అని పేరు పెట్టి వారందరిని eliminate చేసి, Concentration Camps కు తోలి చంపేశారు Middle peasantry ని చేశారు వ్యవసాయ కులీకరణ కలిపి, ఆర్థికంగా దిగ్బంధంచేసి వారందరినీ Collective Farms కు తోలారు కొట్లాటలు జరిగి రైతాంగం ఎంతో resist చేస్తే వారిని చంపేశారు దారుణమైన పనులు జరిగాయి చైనాలో జరిగిన విషయాలుకూడ 1958 ఆగస్టు 16 ఆంధ్రప్రభలో చదివాను రష్యాలో జరిగిన వ్యవసాయ సంస్కరణల పద్ధతివలన చాల నష్టంకలిగి రక్తపాత మైనదని చెప్పారు. మొట్టమొదట గరిష్ట పరిమితిపెట్టి వారందరిని తీసివేయాలని చైనాలో అనుకొన్నారు. కాని Middle peasantry resist చేయగలదు, ప్రభుత్వాన్ని ఎదుర్కొగలదు, వారి బలిమి పోయినందున రష్యాలో స్టాలిన్‌కు ఎదుర్కోలు వచ్చింది. అది రాకుండా ఉండాలంటే middle peasantry ని వదిలి పేదలుగాఉన్న చిన్న రైతులను Collective Farms లోకి తీసుకు రావాలని చైనావారు అనుకొన్నారు. Middle peasantry ని వదిలివేసి పేద రైతులతో Collective Farms పాగించారు Collective Farms లో పోకడ్యాలు కల్పించి, Middle peasantry కి ఎలాంటి వెసులుబాటు కల్పించకుండ ఆర్థిక దిగ్బంధంచేస్తే వారుకూడ విధి లేక Collective Farms లో చేరవలసి వచ్చింది. ఆ విధంగా చైనాలో tactics మార్చారు. ఈనాడు కాంగ్రెసుకూడ చైనావారి tactics adopt చేస్తోంది. మనదేశం మంచి చైనాకు delegation పోయివారి వచ్చారు. ఈనాడు కాంగ్రెసు Co-operative Farming ను policy గా పెట్టుకొని చైనావారి tactics ను అనుసరిస్తున్నాడు. చైనాలో ఎలా middle peasantry ని వదిలి చిన్న రైతులను తీసుకొచ్చారు అదే విధంగా కోఆపరేటివ్ ఫార్మింగ్‌కి తీసుకొవాలని కాంగ్రెసు

తలపెట్టింది దానిని కాదనడానికి వీలులేదు Middle Pesantry ని యిప్పుడు వదీ అనకుండా మొట్టమొదట Co-operative Farming పెట్టి, తరువాత వారిని ఆర్థిక దిగ్బంధంలో పెట్టి middle peasantryని లాక్కొని రావడానికి ప్రయత్నం చేస్తున్నారు ఇలాంటి ప్రయత్నంలో కాంగ్రెసువారు, కమ్యూనిస్టులు కూడ ఉన్నారు వారిద్దరి మధ్య ఇది ఒక race, పోటీ పడుతున్నారు వ్యవసాయ దారులకు అస్తి హక్కులు లేకుండ చేయడానికి చూస్తున్నారు అయితే చైనాలో ఒకటి ఉన్నది Without compensation, they can confiscate any property. కాని మనదేశంలో compensation యివ్వాలి Override చేసేది ఎట్లా? కాని reasonable restriction on fundamental rights అనేది ఉన్నది ఈనాడు యీ రైతాంగాన్ని Co-operative farming లోకి తోలడానికి ప్రయత్నం చేస్తున్నారు Middle peasantry ని తాకేది లేదని ఒక అయుధం అయారు చేశారు Consolidation of Holdings Act తెచ్చారు ఇది రైతాంగానికి నాలుగు చోట్ల ఉన్న భూమిని ఒకచోట శిసుకురావడానికి కాదు. ఇలాగైతే Co-operative farming అవసరం లేదు. Co-operative farming is not only consolidation of holdings, but also consolidation of cultivation కనుక కాంగ్రెసువారు co-operative farming తెవడం నిజమయితే అది తప్పకుండ consolidation of cultivation అవుతుంది. అప్పుడు consolidation of holdings తో అవసరం లేదు. కాని co-operative farming తెస్తే, 'voluntary' అని అన్నారు కాబట్టి, ఆ మధ్యలో ఎవరైన ఉండి ఒప్పుకోనప్పుడే వారిని కోసకు తరిమివేయడానికి వీలుగా, consolidation of holdings అనే ఆయుధాన్ని తెచ్చారు. రైతాంగం యొక్క పొట్టకొమ్ము నిమూలంగా నిర్జించి వారందరిని Concentration Camps లాంటి Co-operative farming, Collective farmingలోకి వేలడానికి ఈ చట్టాన్ని ఆయుధాలంటివి. "మాది collective farming కాదు, co-operative farming" అంటున్నారు Stalin చెప్పారు నేను చదివి వినిపించాను. Collective farming అంటే Producers Co-operative Societies కాని మరేదో వేరని చెప్పారు Communists, అలాగే కాంగ్రెసువారు Co-operative Societies కావాలంటున్నారు. మేము తప్పు చూడలేదు. గతిపరిణామ దృక్పథంతో ఒక angle లో చూస్తే, ప్రోగ్రెసివ్‌గా కనిపిస్తుంది. కాని నేను warn చేస్తున్నాను— ఈనాడు Congress benches లో Communist benches లో ఉన్నవాళ్ళు చాలా మంది రైతు బిడ్డలే. కాని Marx సిద్ధాంతము పునాదిపై రైతాంగానికి మేలుకోరుతూ కాదు వీరు. వీరిని కూడా రైతాంగంపైన దాడిలో కాంగ్రెసు మంచిదా, communists మంచిదా రైతాంగం అంతా తెలుసుకోవాలి

ఈ బిల్లును వ్యతిరేకించాలని కోరుతున్నాను. ఇది discriminatory గా ఉంది లందరు ఆలోచించాలి. ఎనాడు సీలింగ్ రు 3,600 లు ఉండాలని కమ్యూనిస్టు కోరుతున్నారు కాంగ్రెసుకూడా అంత ఆదాయం వచ్చే భూములనే పర్చాటు చేస్తున్నాము అని అంటున్నది నెహ్రూగారు ఎన్నారు– ఇన్‌కంమీద సీలింగ్ పెట్టటలేదు, ఆస్తిమీద పెట్టుతున్నామన్నారు. ఆస్తిమీద పెట్టితే income ఎట్లా వస్తుందని అడుగుతున్నాను. ఎవరికో industries ఉండి భూములు ఉన్నవారి మాట కాదు భూములనే నమ్ముకొన్నవారి గతి ఏమిటి? Income పెరుగుతుందా? రు 3600 లకు సరిపడిన భూములు ఉంచుకొని స్వంతంగా వ్యవసాయం చేయాలంటే, యితరత్రా ఆదాయం ఎట్లా సంపాదిస్తాడు? కౌలుదార్లకు యిస్తే ఆదాయంరాదు. ఇది discrimination in society అవుతుంది Intermediaries ను, జమీందార్లను abolish చేసిన పద్ధతి దీనికి అనుసరించడానికి వీలులేదు. ఈనాడు భూస్వాములుగా ఉన్నటువంటివారు– అనే పేరుతో వ్యవసాయదారులలో కొంత భాగమును నిర్జించడానికి పూనుకొనకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. రు 3600 ల ఆదాయ పరిమితికి యిలర ఆస్తులవారు ఒప్పుకొనలేదు ఈనాడు వారిని touch చెయ్యటలేదు భూస్వాములు అనే పేరుతో వ్యవసాయదారులలో ఒక భాగాన్ని isolate చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కాని ఇతర ఆస్తులవారు ఒప్పుకొనుటలేదు ఈవిధంగా రైతాంగాన్ని సమూలంగా తుడిచిపెట్టాలనే ఉద్దేశంతో చేస్తున్న పన్ను గడ అయినా మన దీనిని నేను పూర్తిగా ప్రతిఘటించ దలచుకొన్నాను. ఈ బంజరు భూముల కథ మనం తేల్చాలి 'రైల్వేలైన్స్ ప్రక్కన చాలా భూమి ఊరికే పడిఉండటం నాకు ఆశ్చర్యంగాఉంది' అని యీ మధ్య నెహ్రూగారు అన్నారు. 'ఇతర దేశాలలో రైల్వేలైన్స్ ప్రక్కన ఇంత విస్తారమైన భూమి ఎక్కడాలేదు' అని వారు అన్నారు. ఈ దేశంలో రైతులు ఏమైపోయారు, కూలీలు ఏమైపోయారు, అని అన్నారు. ఈనాడు రైతులు, భూమిలు ఎక్కడ వీలైతే అక్కడ భూమి దున్నుకోటానికి ప్రయత్నం చేస్తున్నారు. చెరువు కట్టలు దున్నుతున్నారు. చెట్లు, గుండ్లు లేనటువంటి కొండలుకూడ దున్నటానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని యీనాడు యీ బంజరు భూములను దున్నటానికి ఎవరు అడ్డు? రైతులు కూలీలు పోవడంలేదుగా ఉన్నారా? లేదు. వాళ్ళకు యీ బంజరుభూమి యిస్తే దానికి ఇవ్వలసిన పన్ను అంత కాదు. ఈ బంజరు భూములు దున్నటానికి ఎవరు అడ్డు అంటే– ఈనాడు ఉన్న ఫారెస్ట్ ప్రొటెక్షన్ అడ్డువాని రైతులుగాని, కూలీలుగాని అడ్డుకారు. ఎక్కడ ఉన్నే ముఖ్యమంత్రిగాని, రెవిన్యూమంత్రిగాని 'రైతులందరు బంజరు భూములు దున్నుకోవచ్చును' అని ప్రకటన చేయమనండి. ఇది రెండు ఐదేళ్ళు ఎక్కడైనాసరే కాంత భూమిలోని ఫలసాయం అందరికి చెంది

తున్నాను ఏడు రినాలలోగానే బంజరు భూమిఅంతా రైతులు, కూలీలు దున్ను కొంటారు "కో—ఆపరేటివ్ ఫార్మింగ్ తీసుకు రాబోతున్నాము, కలెక్టివ్ ఫార్మింగ్ తీసుకు రాబోతున్నాము. ట్రాక్టర్స్ రాబోతున్నవి, బుల్‌డోజర్స్ రాబోతున్నవి" అని చెప్పి దేశంలో ఉన్న ప్రజలను భ్రమకొల్పేదానికి ప్రయత్నం చేస్తున్నారు. అసలు మనకు ట్రాక్టర్స్ అవసరంలేదు ప్రస్తుతం మనదేశంలో ఉన్న ట్రాక్టర్స్ సంగతి మన వ్యవసాయ శాఖామంత్రి గారికి బాగా తెలుసు వచ్చిన ట్రాక్టర్స్‌లో సగం విరిగి మూలపడి ఉన్నవి. మిగతావి ఏమాత్రం ప్రయోజనం లేనటువంటి స్థితిలో ఉన్నవి ఆంధ్రప్రాంతంలో ఉన్నటువంటి రైతులు కూలీలు అనే ట్రాక్టర్స్—భూమి దున్నుకోవచ్చునని ప్రభుత్వం ప్రకటిస్తే—బంజరు భూములను, రైత్వేలైన్స్ ప్రక్కన ఉన్న భూములను దున్నటానికి ప్రయత్నం చేసేదానికి సత్తాకలిగి ఉన్నారు. అటువంటి శక్తిసామర్థ్యాలు ఉన్న వారిని ముందుకు పోనివ్వకుండా, బంజరు భూములను పంచుకోనివ్వకుండా చేస్తున్నది యీ కాంగ్రెస్ ప్రభుత్వము. ఒక సంవత్సరం లోపల బంజరు భూములన్నీ పంచిపెడతామని చెప్పారు. బంజరు భూములను పంచిపెట్టకూడదనే సిద్ధాంతాన్ని మనస్సులో పెట్టుకొని, బంజరు భూములు పంచటానికి అలస్యం చేస్తున్నారు ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే పేదవారికి బంజరు భూములు యిప్పించాలని కోరుతున్నాను.

నష్టపరిహారం ఇచ్చే విషయంలో కూడ డిస్క్రిమినేషన్ ఉన్నది. నష్టపరిహారం ఇవ్వటంలో 'ఈక్వల్ ట్రీట్‌మెంట్ అఫ్ లా' ఉన్నదా లేదా అని ప్రశ్న వేసుకోవలసి వస్తున్నది. కేవలం ఇవ్వదలచుకొంటే ఒక రేటున నష్టపరిహారం, భూమిగా ఇవ్వదలచుకొంటే ఇంకో రేటున నష్టపరిహారం ఇవ్వాలని చెప్పటంలో వ్యాయం ఏమాత్రం లేదు. ప్రొవిజన్ ఫారంలో ఉండివాగాని, బానిబి తీసుకొంటున్నప్పుడు బానికి ఒకే విధమైన నష్టపరిహారం ఇవ్వాలా, అక్కరలేదా అని ప్రశ్నిస్తున్నాను. కార్డర్స్‌లో ఒక షేర్ కు నాలుగు రెట్లు, పది రెట్లుకూడ నష్టపరిహారం ఇస్తున్నారు. వాని ఇక్కడ అసలు మార్కెట్ వేల్యూ ఇవ్వటానికికూడ ఇప్పుకోవటం లేదు. ప్రభుత్వం ఒక సూత్రమనేది లేకుండా ఇష్టం వచ్చినట్లు నష్టపరిహారం ఇవ్వవచ్చునా అని అడుగుతున్నాము. ఇన్నిమినహాయింపులు ఆర్డినెన్సులు ఇచ్చి ప్రభుత్వం వారు మభ్యపెడుతున్నారు. ప్రివిపర్స్ గూర్చియుండి, నష్టపరిహారం ఎంత చెల్లిస్తున్నామని కూడ ప్రశ్న, ఏ విధంగా చెల్లిస్తున్నారు అన్నది దృష్టిలోకి తీసుకోవాలి. రైతులు ఎవరి ప్రభుత్వం ఎందుకు ఇంత డిస్క్రిమినేషన్ చేస్తే మాకెందుకో మాకు అర్థంకావటంలేదు. భూమి పరిమితిగా చెల్లించుకొన్నారు. రైతులకు చెల్లిస్తున్న భూమి ఖరీదు కూడ వీరుచేసి ఇవ్వటంలేదు. రైతులు చెల్లించే మొత్తాన్ని ఖరీదు వేసుకొంటారు

కాంగ్రెస్‌వారు, కమ్యూనిస్టులు ఒకే గోల చేస్తున్నారు. రైతులు పండించే ధాన్యానికి ఎక్కువ ధరలు ఉండకూడదు, రైతులకు ఎక్కువ భూమి ఉండకూడదు —అని అంటున్నారు నేషనల్ సిలింగ్ ఆన్ ఇన్‌కమ్ లేదు రైతులమీద టాక్సెస్ ఎక్కువగా వేయండి అని ప్లానింగ్ కమీషన్ చెబుతున్నది, నెహ్రూగారు చెబుతున్నారు. చివరకు రైతులకు నష్టపరిహారం ఇవ్వటంలో కూడ డిస్క్రిమినేషనేనా ఎందువల్ల ఆ విధంగా చేస్తున్నారు? రైతులు ఆందోళన చేయరనా? రైతులు పోట్లాడరనా? ఏ ఉద్దేశంతో ప్రభుత్వంవారు ఈవిధంగా చేస్తున్నారో వాకు అర్థం కావటంలేదు ఈ డిస్క్రిమినేషన్ పాలసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత వరకు వదలదో అంతవరకు కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టుపార్టీకి మధ్య భేదం లేదని చెప్పవలసిఉన్నది ఈనాడు కాంగ్రెసువారు కాంగ్రెస్ వారుగా గాక, కమ్యూనిస్టులుగా ఉన్నారు. కాంగ్రెసువారు కమ్యూనిస్టు వాయకత్వానికి లొంగి పోతారా? గాంధీగారినవ్వడమండి మాక్స్‌వాదకు, ఈ దేశాన్ని తీసుకుపోవాలని అనుకొంటున్నారా? గాంధీ కత్వాన్ని అసలు ఈ దేశంలో ఉంచాలని అనుకొంటున్నారా? ఈ విషయాలను ఆలోచించాలని కోరుతున్నాను కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలలో ఉన్న రైతులందరు ప్రభ్యాండమైన ఈ తరతాన్ని ఎదుర్కోటానికి సంసిద్ధమై ఉండాలి లాండ్ రిఫారమ్స్ పేరుతో భూమికి గరిష్ట పరిమితిని పెట్టటం గురించి మాత్రమే కాదు, రైతాంగం మొత్తం నాగపూర్ రిజల్యూషన్‌ను ఎదుర్కొంటే తప్ప లాభం లేదు. ఇది ప్రాపర్టీమీద పడుతున్నట్టు వంటి నమ్మకంలేదు అని పెద్దలు చెప్పిఉన్నారు మొట్టమొదట యీ ప్రాపర్టీమీద పరిమితి ఉంచాలనే ఆలోచనను మనం దేశంలో వైడఒల్లినట్లయితే, ఆ సిద్ధాంతాన్ని ప్రజలచేత అంగీకరింపజేసినట్లయితే, ఆ ప్రజలమ మనము ఖయించినట్లేనని లెనిన్ గారు చెప్పిఉన్నారు. తర్వాత రైతులకు ప్రాపర్టీ అన్నదే వీలుపడదు అని వారు చెప్పి ఉన్నారు. దానిని కూడా వక్కాణించి ఉన్నారుగనుక, కమ్యూనిస్టులకు ఈ విషయం బాగా తెలుసు, కాబట్టి ముందుగా కాంగ్రెస్ వారు ఆ విషయాన్ని తెలుసుకోవాలి. ప్రాపర్టీమీద గరిష్టపరిమితిని ఒకసారి నిర్ణయించిన తర్వాత, అసలు రైతులకు మీరు ఆస్తినే వీలుపడదా? గరిష్టపరిమితి విధించడానికే విషయం కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీలమధ్య ఒక విచాదాస్పదమైన క్వశ్చన్‌గా తయారైనది. "కాంగ్రెస్‌వారు పి.800 నికరాదాయం వచ్చే భూమిని వీలింగ్‌గా నెట్టుకుంటున్నారు. అది వర్తించదు. వారు 36,000 నికరాదాయం వచ్చే భూమిని సీలింగ్‌గా నెట్టాలి కాబట్టి దానిని నిర్ణయించాలి." అని రేపటినుండి కమ్యూనిస్టులు ఆందోళన సాగిస్తారు. ఇదిమరకు ఎంత ప్రమాదంగా తయారైందో చూడండి. కమ్యూనిస్టు పార్టీమీద దేశాన్ని రక్షించాలంటే మాకొన్ని రూలు అవసరము అని చెప్పారు. కాంగ్రెస్ నవర్ణ నెలలు నా వీలుపడదు

భూసంస్కరణలు అవసరమని అంటే నేను సంతోషించేవాడిని ఈనాడు కమ్యూనిస్టులు చెప్పినది తప్పు అయితే, దానిని ఎదిరించాలి. వీరోచితంగా కమ్యూనిస్టుల దగ్గర నేను ఓడిపోతే నాకు అభ్యంతరంలేదు గాని, కమ్యూనిస్టులు జయిస్తారేమో ననే ఉద్దేశంతో వారి పద్ధతులను, పాలసీలను అనుసరించటం నేను ఎన్నటికీ సహించను ఈ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీవారు కమ్యూనిస్టులకు లొంగిపోయి వారి పద్ధతి తీసుకువస్తారా? కాంగ్రెస్ గవర్నమెంటు నిలబడటానికి కమ్యూనిజంను స్థాపించటానికి కాంగ్రెస్ పార్టీవారు ప్రయత్నం చేస్తారా? కమ్యూనిజాన్ని స్థాపించి కాంగ్రెస్ గవర్నమెంట్ నిలిచినా అది మాకు అక్కరలేదు అసలు మన దేశంలో కమ్యూనిజం రాకూడదనేదే మా ఉద్దేశ్యం గరిష్టపరిమితి ఎంత ఉండాలి అనే విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీవారు పోట్లాడుకొంటుంటే, అసలు గరిష్ట పరిమితి అన్నది మనదేశంలో నిలుస్తుందా? అసలు ఆస్తి మన రైతులకు నిలుస్తుందా? గోచిపాతరాయడు గోచీ లేనటువంటివాడికి తన గోచీలో కొంత వంచి పెట్టమంటాడు. అవిధంగా అసలు రైతులకు ఆస్తియే నిలవకుండాపోయే పరిస్థితి వస్తుందని నాకు భయంగా ఉంది. అందువల్ల ఈ గరిష్టపరిమితిని మొట్ట మొదటనే ఎదిరిస్తే తప్ప ప్రాపర్టీ అన్నది యీ దేశంలో నిలవదు. కమ్యూనిస్టులు ఈ ప్రాపర్టీని ఈ దేశంలో నిలవనివ్వరు ప్రాపర్టీ అన్నది యీ దేశంలో నిలవాలంటే, తప్పనసరిగా ఈ బిల్లును ఫస్ట్‌టూటో ఎదిరించాలి. ఈ బిల్లును మనమందరం పూర్తిగా ఎదిరించకతప్పదు. ఎదిరించకపోతే రేపు కాంగ్రెస్ కమ్యూనిస్టులమధ్య కొట్లాటలో, ఆ తంత్రంతో ప్రాపర్టీ అన్నది దేశంలో నిలవకుండాపోయే ప్రమాదం ఉన్నది. ప్రజలను ఆ ప్రమాదంనుండి రక్షించాలంటే, ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని ఉప ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను ఈ బిల్లును ఉపసంహరించుకొన్నట్లయితే దేశంలో ప్రాపర్టీని నిలబెట్టినవారు అవుతారు. గ్రామీణ సిద్ధాంతానికి నిలబడినవారు అవుతారు. కాన్‌స్టిట్యూషన్‌లో ప్రాపై డ్ చేసిన ఫండమెంటల్ రైట్స్‌ను ప్రవాదించినవారు అవుతారు. కాబట్టి ఈబిల్లును వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ బి. అప్పలస్వామి (పాలకొల్లు-పశ్చిమగోదావరి): అధ్యక్షా, ఈ భూసంస్కరణల్లోని ఇబ్బందులన్ని పార్టీ చూస్తూనే వచ్చాము. నాకు ఒక అనుమానం వస్తున్నది. కమ్యూనిస్టులు, ప్రతిపక్ష పార్టీవారు దమ్మానంగా ఒక్కటే కలుసుకొని మాట్లాడుకొని ఈ బిల్లును వ్యతిరేకించి, యీ బిల్లు పాస్ కాకుండా చేద్దామని మాట వినిపిస్తున్నట్లు తెలుస్తున్నది. కమ్యూనిస్టులూ తాము ప్రజలతరపునే వెళుతున్నామంటారు, ప్రతిపక్ష పార్టీవారు తాము ప్రజలతరపునే వెళుతున్నామంటారు. వీరందరు మారు మనస్సు పుచ్చుకొని, యీ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి రాజగోపాల నాయుడు :— "కుట్ర" అన్నమాటను ఉపసంహరించుకొంటే మంచిది

డెప్యూటీ చైర్‌మెన్ — అది అన్‌పార్లమెంటరీ వర్డ్ కాదు

శ్రీ ఎల్ లక్ష్మీదాను — కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశంలో సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీని స్థాపించాలనే ఉద్దేశంతో, దేశంలో ఉన్న అంతస్థులను తగ్గించాలనే ఉద్దేశంతో యీ భూసంస్కరణలను ప్రవేశపెట్టటం జరుగుతున్నది మన దేశంలో చాలామంది భూమిలేని బీదవారు ఉన్నారు మనదేశంలో పెచ్చుగా అంతస్థులు ఉండటంవల్ల, వాటిని తగ్గించాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వంవారు యీ సీలింగ్ బిల్లును ప్రవేశ పెడుతున్నందుకు మన ప్రభుత్వానికి అభినందనలు అర్పిస్తున్నాను. ధైర్యసాహసాలతో అస్తులపైన సీలింగ్ తీసుకు వస్తున్నందుకు కమ్యూనిస్టులు, ఇతరులు, అందరూకూడ యీ ప్రభుత్వానికి అభినందనలు అర్పించవలసిన అవసరం ఉన్నది

రాజగోపాలనాయుడు గారు రైతులను చంపేస్తున్నారు అని అంటున్నారు ఈ ceiling రైతుల మీదే కాదు అన్ని ఆస్తులపైన వచ్చి తీరుతుంది అని మనవి చేస్తున్నాను ఈ సీలింగు వల్ల పెద్ద భూకాముందులను, రైతులను చంపుతున్నాం అన్నారు 100 ఎకరాలకంటె పెచ్చు ఉన్న రైతులు ఎంతమంది ఉన్నారో statistics ఉన్నాయి. అవి చూసుకుంటే వారు అంత బాధపడవలసిన అవసరం లేదు. కమ్యూనిస్టు సోదరుల సంగతి మనకు తెలుసు. కాంగ్రెసు వారు ఏ reform తీసుకువచ్చినా యిది చాల తప్పు అని, ప్రజలలో కాంగ్రెసు పలుకుబడి పెరిగిపోతుందేమోనన్న భయంతో ఏవేవో సాకులు చెప్పుతూ ఉంటారు.

శ్రీ చి. విశ్వేశ్వరరావు (భీమవరం) — 100 ఎకరాల పై పాశ్చను affect చేస్తుందా ?

శ్రీ ఎల్. లక్ష్మీదాను :— వారు కమ్యూనిస్టు దేశాల మాదిరిగా ఎవరికీ ఆస్తి లేకుండా కొరడాలు పట్టుకొని పరిపాలన చేయాలనే ఉద్దేశ్యం కాంగ్రెసుకు లేదు. దానికి కాంగ్రెసు ఎప్పుడూ స్పష్టంగా చెబుతుంది. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు సాగుచున్నాయని వారు చెప్పారు. పిన్న టాపిక్‌లో పెద్దకు పెద్ద ప్రజాస్వామ్యం చెప్పితే బాగుండదు. వ్యవసాయంలో ఉన్న వారికి ఉద్యోగం లేదు. వారికి ఉద్యోగం ఇవ్వటం వల్ల ఇంకా ఎక్కువ labour dispute వచ్చినవి అంటే, కాంగ్రెసు ప్రభుత్వం మంత్రులు నిర్ణయించారు. వెల్ల

కుంటున్నారు అని చెప్పే తాహత్తు ఈ నాడు ఈ పార్టీలకు ఉన్నది కమ్యూనిస్టుల మాదిరిగా, చైనా మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తే ఆ బెంచీలలో స్వతంత్రులు ఉండరు, కమ్యూనిస్టులు ఉండరు అనే సంగతి వారు తెలుసుకోవాలి

శ్రీ వి విశ్వేశ్వరరావు :— మా తరువాత కాంగ్రెసు వారు కూడా ఉండరు.

శ్రీ ఎల్ లక్ష్మణదాసు :— మేము ఎప్పుడూ ఉంటాము. ఒక్కసారి హృదయపూర్వకంగా గమనించుకుంటే స్వరాజ్యం వచ్చిన మరుక్షణంలోనే దేశంలో ప్రతి ఒక్కరికి voting హక్కు యిచ్చి దేశాన్ని 10 సంవత్సరాల నుంచి పరిపాలన చేస్తున్నది కాంగ్రెసు ప్రభుత్వమేనని తెలుస్తుంది ఉదాహరణకు రష్యాను తీసుకోండి ఈ పదేండ్లలో ఎవరు Chief Minister అవుతున్నారో, ఎవరు ఎగిరిపోతున్నారో, అయిపోయిన అయన ఎక్కడికి వెళ్ళిపోతున్నాడో, ఏమీ తెలియకుండా ఆ అయిదుగురిలో జరిగిపోతున్న వ్యవహారాలు గమనించుకుంటే ఈ నాడు భారతదేశం ప్రపంచానికంతటికి ఆదర్శనీయమైన పరిపాలన సాగిస్తున్నందుకు ప్రతి భారతీయుడు గర్విస్తాడు

శ్రీ పి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) —అవునవును. ఎక్కడపడితే అక్కడ అనుకుంటున్నాడు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— అనుకుంటున్నారు. ముగింపు చేస్తున్నాను. 1956లో ప్రకాశం గారి ప్రభుత్వాన్ని పడగొట్టిన తరువాత ఆంధ్ర ప్రజానీకం ఎటువంటి తీర్పు యిచ్చినదో కమ్యూనిస్టు సోదరులకు తెలుసు. స్వరాజ్యం సరిపోదంటే మీరు కాంగ్రెసు రూపక్క ఆలోచించండి. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చి దేశంలో ప్రతి ఒక్కరికి తిండి కల్పించాలనే ఉద్దేశంతో ఫ్లాన్లు తయారు చేస్తున్నారు రాజకీయకారణం మీద ఈ నాడు ఈ ceiling bill ను తీసుకువచ్చాము. వేలం వెర్రిమీదే కాదు. ఎక్కిన అన్నులైన కూడ సీలింగ్ వస్తుంది. పట్టణాలలో పెద్ద పెద్ద మిద్దెలున్నవారికి, బ్యాంకులలో ధనం ఉన్నవారికే విడిచిపెడతామని కాదు. దేశంలో దరిద్రం తాండవిస్తూ ఉంటే ఎంతో మేడలైనా, మిద్దెలైనా పగులుతాయని అనుకోవడం భావకవిత్వం. దేశశ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని వారి ఆస్తులకు మీరు ఏ రక్షణలు యిస్తున్నారు "మీరు యింత యిస్తే మేము యింత యిస్తాము" అని ఏ ఒప్పందమైనా జరిగిందా ప్రతిపక్షంలో ఉన్నవారు కోరుకోవడం అది కోరుకుంటున్నాము. మాకు మద్దతు చేయడానికి కమ్యూనిస్టులు ఎవ్వరూ అవసరంలేదు. రాజగోపాలనాయుడు గారు, వైవు మద్దతులతో ఎన్నికలకు వెళ్ళినప్పుడు వారి సంస్థలను ఆహ్వానించలేదు. ఈ నాడు రాజగోపాలనాయుడు గారు వ్యాఖ్యానించి

పార్టీ ఈ దేశంలో గాని, ఏ దేశంలో గాని ప్రపంచానికి ఏమైనా అవకాశం ఉన్నదా? అటువంటి పార్టీలో రాజగోపాలనాయుడు గారు చేరడం వైశాఖం యొక్క దురదృష్టం కాదా?

శ్రీ వి రాజగోపాలనాయుడు (ఆవరంపల్లి) — అది ఎన్నికలలో తెల్చవలసిన విషయం

శ్రీ ఎల్ లక్ష్మణదాస — ఎన్నికలలో యిప్పుడు మా గారు ఎంకా చూడ బోతున్నాము ఇంకా 20 ఏండ్లవరకు దేశంలో యింకొ పార్టీ పరిపాలన చెయ్య డానికి అర్హత లేదని నేను గట్టిగా చెపుతున్నాను

శ్రీ జి ఎల్లమందారెడ్డి — 30 ఏండ్లకు అయినా పోయేది భాయమని ఒప్పు కున్నారు గదా! 50 ఏండ్లకు అయినా మిమ్మల్ని తీసివేస్తాం తొందరపడకండి.

శ్రీ ఎన్ తె ఎ కృష్ణావతారం (తాడేపల్లిగూడెం—జనరల్) — ఒక పార్టీని అలా నిరసనగా మాట్లాడడం అంత సమంజసంగా లేదు

శ్రీ ఎల్ లక్ష్మణదాస — ఇప్పుడు చెప్పేవారు, కాంగ్రెసుపార్టీని వాళ్లు దుమ్మెత్తి లెడుతూ ఉండేటప్పుడు ఈ మాట అని ఉంటే నేను చాల సంతోషించే వాడిని ఒక సిద్ధాంతం ప్రకారం కాంగ్రెసు దేశాన్ని అభివృద్ధి చేయాలని ప్రయత్నం చేస్తోంది ఈవాడు మనమేకాదు, కాంగ్రెసు ప్రభుత్వం ఈ పది ఏండ్లలో సాధించిన సాధన స్వతంత్రం సంపాదించిన ఉద్దేశం కూడ సాధించలేనిది అగ్నిదేశాలవారు ఒప్పుకున్నారు. ఈ బిల్లును మనం ఒక సిద్ధాంత రీత్యా తీసుకువస్తు న్నాం. ఆస్థుల్లైన పరిమితి పెడుతున్నాం. ఆ సిద్ధాంతాన్ని ప్రతిపక్షాలూ అంగీకరించి ఉంటే — exemptions ఉన్నాయి. పోటలు పెంచు ఉన్నాయి. ఇన్ని వందల ఎకరాలు ఉన్నాయని అమలు చేయడానికి వీలు అయ్యేదికాదు. మనం మొట్టమొదట 6,400 ఉండాలని నిర్ణయం చేసుకున్నారు, కాని పెద్దలు Planning Commission వారు 8,000 ఉండాలని, తోటలు మీదయంతో ఎక్కువ exemptions విషయంలో ఏ ఉద్దేశ్యంతో ఉంచమన్నారో మాకు తెలియదు. దేశానికి తోటలు కూడ చాల అవసరం. ఈ పని చేసిన కాలమే ఎర్రచెట్లుగా ఉండిపోయేది. భూమిని కాదేసుకుండా ఉండేటట్లుగా ఉంచమన్నారు అదే ఉద్దేశం ప్రభుత్వానికి కలిగినాయి మరొక కానన్ని మరొక amendment తీసుకువచ్చేవారు. కాని ఈ ప్రధానమైన సిద్ధాంతానికి ప్రతిపార్టీవారు అంగీకారం తెలిపినారని నేను ఆశించాను. అభినందనలు రావలసిందే. కమ్యూనిస్టు దేశాల మాదిరిగా సమిష్టిగా మనకి ఇవ్వడము తీసుకోవడము లేదు. ప్రైవేటీకరించి

ఒప్పించి ప్రజాప్రతినిధులను ఒప్పించి, ఈ ఆస్తులతో ఆగుదాము, తక్కినదానితో బీదలము బాగుచేద్దాం అనే ఉద్దేశ్యముతో తీసుకువచ్చిన బిల్లు యిది ఈ ప్రధాన సిద్ధాంతాన్ని మరచిపోయి, ఈ బిల్లువల్ల ఎవరికీ భూములు రావు అని అన్నారు. మనకు లెక్కలలో చెప్పారు కోటి ఎకరాలపైన భూమి ఉన్నది దేశంలో. రాజగోపాలనాయుడుగారు యిప్పుడే చెప్పారు దేశంలో ఉన్న భూమినంతా దున్నుకోమంచే పదురోజులలో వస్తారు అని అన్నారు ఆవిధంగా ప్రభుత్వం చేస్తే పదురోజులలో అల్లకల్లోలమై ఒకరిని ఒకరు చంపుకొని దేశంలో ఎంత అరాజకమైన పరిస్థితి వస్తుందో రాజగోపాలనాయుడిగారికి తెలియలేదు.

శ్రీ వి రాజగోపాలనాయుడు — Personal explanation, Sir. కాంగ్రెసు ప్రభుత్వమే ఈనాడు అడ్డుగా ఉన్నది రైతులు అడ్డుగా లేరు, కూలీలు అడ్డుగా లేరు. కాంగ్రెసు ప్రభుత్వం rules అనేవి పెట్టి బంజరుభూములను దున్నుకోడానికి వీలులేకుండా చేస్తున్నారు ఇదివరకే యిచ్చివేసి ఉండవలసింది అలాగ ఇవ్వలేదు. కాంగ్రెసు ప్రభుత్వమునదే తప్పు అని నేను చెప్పాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— కాంగ్రెసు ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేస్తున్నదో వారికి తెలుసు. దేశంలో ఉన్న భూములు సేకరించి పంచిపెడదామని ఎంత ఆతృతతో ఉన్నదో వారికి తెలుసు ఒక్క సంవత్సరములో భూములన్నీ పంచి పెడతామని ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు చెప్పారు ధనవంతుల చేతులలో యిటువంటి భూములు ఉంటే వెంటనే స్వాధీనం చేసుకోడానికి కూడ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. భూములు పంచిపెట్టడం విషయంలో చాల జాగరూకత వహించాలి. పంచిపెట్టిన తరువాత వారికి సహకారం యివ్వాలి. భూమిలోకి మనిషి వెళ్ళినంత మాత్రాన వంటలు పండవు. ఆ విషయాలన్నీ సమగ్రంగా ఆలోచించుకుని ఎవరు deserving ఎవరికి యివ్వాలి అనే విషయాలన్నీ ఒక పథకం వేసుకొని, ఆ పథకం ప్రకారం ఒక పంచవత్సరంలో ఈ భూములు పంచిపెట్టడానికి ప్రభుత్వం నిర్ణయం చేసుకున్నది. దేశంలో ఉన్న భూమినంతా అందరికీ సమానంగా అరఎకరం, ఎకరం చొప్పున పంచిపెట్టినంతమాత్రమే సిద్ధాంతం కాదు. మరి నూరు కుటుంబాలు నడపడానికి తగిన భూమి ఉంచి మిగిలిన భూమి అంతా పేదలకు పంచడమే కాకుండా ఎంతవరకు వ్యష్టులు కల్పించి యివ్వడానికి కూడ వారిని ఆదుకునే చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పనికి పూనుకుంటున్నది. ఈ పేద వేసిన నిర్ణయమే పట్టిపట్టుమా ఉండదు. అవసరాలు కదుతున్నాయి. ఏ పరిస్థితులలోనైనా 100 ఎకరాలు ఉంచినవ్వవచ్చు నీవు చెప్పిన తరువాత దాని తరువాత దాన్ని 50 ఎకరాలు కావచ్చు వదిలిన భూములు కూడ పంచిపెట్టవచ్చు అవసరాలు ఉన్నాయి. ఇది ఒక process. దీనితో మనం అందరము సహకరించి యిటు

వంటి ఉత్తమమైన శాసనాన్ని తీసుకువచ్చినప్పుడు దానియొక్క మూలసిద్ధాంతాన్ని మనం అంతా అంగీకరించాలి Prohibition విషయంలో failure అయింది అన్నారు. ఇవాళ కాకపోతే ఇంకో ఏడేండ్లకైనా దేశానికి ఎంతో క్షేమకరమైన శాసనం అది ప్రతి reform విషయంలో మొట్టమొదట కొంతవరకు ఆటంకాలు బాధలు, సక్రమంగా నడుస్తున్నాయా, లేదా అనే అలోచనలు కలగవచ్చు దుర దృష్టవశాత్తు ఈనాడు మన శాసనసభలో రెండు పక్షాలు స్వతంత్రులు, కమ్యూనిష్టులు అభివృద్ధి నిరోధకంగా ప్రవర్తిస్తున్నందుకు చాల విచారిస్తున్నాను ఇటువంటి శాసనాలు తీసుకువస్తున్నందుకు ప్రభుత్వాన్ని అందరు ప్రోత్సహించవలసి ఉన్నది ఏమైన అవకతవకలు ఉండి, కాజేసుకుంటున్నారనే తలంపు వచ్చినవాడు దీనియొక్క నడవడిని చూసుకొని మనం amendments తీసుకురావచ్చు. మార్పులు చేయవచ్చు అంతమాత్రంచేత ఈ శాసనం కేవలం భూస్వాముల శాసనం అనేది కాదు యిది. ఈ శాసనంద్వారా దేశంలో వున్న ప్రతి ఒక్కరికి ఈనాడు మనం వార్నింగ్ యిస్తున్నాం. వారు కాపిటలిస్టులైనివ్వండి, వ్యాపారస్థులు కానివ్వండి, అందరూ దేశక్షేమాన్ని జాగ్రత్తగా గమనించాలి నిజానికి, రెండు మూడు ఏళ్ళనుండి ప్రభుత్వం యీ శాసనమును తీసుకొస్తున్నట్లు ప్రకటించడమే ఎంతో మేలుకలుగజేసింది అందుకు ఒక విషయం మనవిచేస్తాను అవిధంగా ప్రభుత్వం ప్రకటించకపోయినట్లయితే ఈనాడు వ్యాపారస్థులంతా తాము బ్లాకు మార్కెటులో సంపాదించే డబ్బుతో భూములు కొనేసి శ్రేతాంగానికి లేకుండా చేసేవారు దానిని ప్రభుత్వం అరికట్టింది. అందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి. ఈ బిల్లులో వున్న ప్రధాన సిద్ధాంతాన్ని మనం ఏకీభావంతో అంగీకరించాలి. సెలెక్టు కమిటీలో అనేక రోజులు కూర్చొని చర్చించి, అనేక ప్రాంతాలకు వెళ్ళి పరిస్థితులను పరిశీలించి యీ బిల్లును తీసుకువచ్చారు దీనినివ్వుడు కోర్టులకు పంపాలనడం న్యాయం కాదు. అన్నిపార్టీలవారు యీ సిద్ధాంతాన్ని support చేసినట్లయితే యీ ప్రభుత్వమునకు యింకా బలంచేకూరి, ఈ విధంగానే యితర properties మీద కూడా ceiling నిర్ణయించడానికి వీలుకుంటుంది. ఈ విధంగా plan period లోనే మనం అనుకునే అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసుకుని, పదేళ్ళతో యీ దేశం యితర దేశాలతో సమానమైన స్థితికి రావడానికి ఒక ప్రయత్నమవుతుంది. కనుక సిద్ధాంతరీత్యా యీ బిల్లుయొక్క గొప్పదనాన్ని గమనించి, అందరు సహకరించవలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ జి. హనుమంతరావు:— అధ్యక్షా, నాకేవిషయములో అవకాశమును కల్పించినందుకు తమకు ధన్యవాదములు అర్పిస్తున్నాను.

ఈరోజు బిల్లుకు సంబంధించిన ముచ్చట్లలో ఒకవైపు కాంగ్రేసులో కమ్యూనిష్టుల ప్రభావం, మరొకవైపు కాంగ్రేసులోని పెట్టుబడిదారీ వర్గం యొక్క

ప్రభావం యీ బిల్లుపై వుందని, పెద్దపెద్ద భూస్వాములకే యీ బిల్లు వుపయోగపడుకుందనే ఒక అభిప్రాయం మనం యింతవరకు మాట్లాడినవారి నుండి విన్నాం ఈ రెండు అభిప్రాయాలను, యీ బిల్లు యొక్క ప్రతిబింబాన్ని పరిశీలించినప్పుడు, యీ వుభయ వైఖరులకు సమన్వయం కాని వైఖరిలో యీ బిల్లునమోదుపరచబడిందని మీ ద్వారా నేను సభకు తెలియజేయదలచుకున్నాను

ఈ నాడు దేశంలో వున్న నాయకత్వాన్ని గురించి చాలా తీవ్రంగా వాదోపవాదం జరిగినది అయితే యీనాడు భూసంస్కరణలకు సంబంధించి అభివృద్ధి నిరోధకమైన పరిస్థితిలో కార్యక్రమాలు జరుగుతున్నవనుకోనేవారికి, దానికి వ్యతిరేకంగా ఆలోచించే వారికి కూడా పాక్షు తగులుతున్నది కనుక యీ ఉభయ వైఖరులను సమన్వయం చేసుకుని, ఒక నూతన పంథాను సృష్టించుకుని ముందుకు పోవలసిన అవసరం ఎంతయినా వున్నదనే అభిప్రాయమును మీ ద్వారా తెలియజేస్తున్నాను

అధ్యక్షా, తమకు తెలుస్తుననుకుంటాను తెలంగాణా ప్రజల యొక్క ఒక గొప్ప చారిత్రాత్మకమైన బ్యాక్‌గ్రౌండుతో, చారిత్రాత్మకమైన చట్టసభలో యీ శాసనం యిదివరకు హైదరాబాదు రాష్ట్రములో నమోదుపరచబడినది ఆ శాసన నిధి యింతకుముందు మనముందు వున్నదన్నమాట అది పూర్తిగా అమలు జరుగకముందే విశాలాంధ్ర అవతరణ జరిగింది. తరువాత ఒక బిల్లు యీ సభ ముందు ప్రవేశపెట్టబడింది. తరువాత అదే బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలించి యీ నాడు మన ముందుకు పంపినది ఇది వరకు చారిత్రాత్మకమైన బ్యాక్‌గ్రౌండుతో వచ్చిన బిల్లును తప్పకయంచుకుని యీ బిల్లును పరిశీలించినట్లయితే, యిదివరకు బిల్లులోని లోపాలు సవరింపబడి, ఉత్కృష్టమైన స్థితిలో వస్తుందని ఆశించిన వారందరికీ యిది నిరాశ కలిగించిందని చెప్పక తప్పదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. దీనిముందు హైదరాబాదు బిల్లు చాలా పుత్కృష్టమైనదిగా వున్నదని, తరువాత, సెలెక్టు కమిటీ ముందుకు ప్రస్తుతం మనముందు వున్న బిల్లు వెళ్ళినప్పుడు చాలా మార్పులు జరిగినవి. ఆ మార్పులు ప్రజలను ఏ విధంగా బాధించినవంటే, అసలు యీ బిల్లు సెలెక్టు కమిటీకి వెళ్ళకపోయినా బాగుండేదని అని చాలా ఆవేదన చెందుతున్నారు. ఈ బిల్లుకోసం విపరీతాలు అవసరం లేకపోయినా, యీనాడు కొందరి ఆదాయం రూ.10000 లకు పెక్కులే ధాలుపై అవకతవకలున్నాయని మనవిచేస్తున్నాను. ఇటువంటి పనియొక్క ప్రతిఫలితంగా Planning Commission వారు ఇచ్చిన పెద్ద పెద్ద పథకాలు ఆగిపోయినాయి. ఈ నేపథ్యంగా మాట్లాడుతూ యిదివరకున్నాయని, పిలుపులు యిచ్చియుండే వాడు తీరుయే ప్రమాణం ఎంతవరకు ఉంటుందిం అనే దృష్టితో ముందు ఆలో

చించాలి Income ను basis గా తీసుకొనకుండా నెటిల్మెంటు పద్ధతుల ప్రకారం ఏకరెజిని లెక్కలోకి తీసుకొనే ఎద్దతి scientific కాదని నేను అనుకుంటున్నాను. అందులోను కొంత అనునూనం వుంది

నెటిల్మెంటులు నిర్ణయించడంలోను, అసెస్ మెంటు రేట్లు నిర్ణయించడంలోను ఆంధ్ర తెలంగాణాలలో వ్యత్యాసాలు ఉన్నాయని నెటిల్మెంటు ఆఫీసరులు చెప్పినట్లుగా కూడ యీ రిపోర్టులలో ఉన్నది. ఏకరేజ్ బేసిస్ తీసుకున్నప్పుడు యూనిట్ ఎంత తీసుకున్నారు? ఫామిలీ హోల్డింగుకు ఒక స్లో యూనిట్ తీసుకున్నారా, రెండు ప్లో యూనిట్స్ తీసుకున్నారా, లేక మూడు ప్లో యూనిట్స్ తీసుకున్నారా? ఏకరేజ్ బేసిస్ తీసుకున్నప్పుడు సెల్టు కమిటీవారు దీనిని దృష్టిలోకి తీసుకోవలసిన అనునూనం కలుగుతున్నది ఏకరేజ్‌ని బేసిస్‌గా తీసుకుంటే ఫామిలీ హోల్డింగుకు ఎన్ని ప్లో యూనిట్స్ వస్తాయి? ఎన్ని జతల ఎడ్లతో, ఎన్ని నాగళ్ళతో ఆ యూనిట్ భూమిని సేద్యం చేయడానికి వీలుంటుందో తెల్సుకొని, దానివారా ఎంత చేయరాని ఏకరే నిర్ణయించి ఉంటే సైంటిఫిక్‌గా ఉంటుంది తెలంగాణాలోని అణాదారి, ఆంధ్రలోని తరముల పద్ధతులను సమన్వయం చేసి, ఒక సిద్ధాంతానికి వస్తే సైంటిఫిక్‌గా ఉండేదని నేను భావిస్తున్నాను ఆంధ్రప్రాంతంలో ఒక జమీందారుకి తరములవారీ లెక్క ప్రకారం కొంత భూమి ఉండవచ్చు, తెలంగాణాలో అణాలవారీ లెక్క ప్రకారం 16 అణాలనుంచి 4 అణాలవరకు రకరకాలైన భూములు ఉన్నాయి ఏకరేజ్‌ని బేసిస్‌గా తీసుకొని అసెస్‌మెంట్ చేయాలంటే చాల ఇబ్బందులు ఉంటాయి. తెలంగాణాలో భూసంస్కరణల బిల్లు వచ్చినప్పుడు ఒక ఫామిలీ హోల్డింగుకు మినిమమ్ 800 రూపాయలు ఉండాలని, దానికి నాలుగున్నర రెట్లు ఉండవచ్చునని నిర్ణయం చేశాము, అది చాల సైంటిఫిక్‌గా నుండెను. ఇప్పుడు ఏకరేజ్ తీసుకొని క్లాస్ ఎ నుంచి హెచ్ వరకు క్లాసిఫికేషను చేశారు. దీనివల్ల, 100 నుంచి 500 ఎకరముల వరకు సీలింగు పరిమితిలోనే ఉంటాయి. అప్పుడు పోషల్ ఇన్‌స్టిట్యూషన్స్, సెక్ట్ ఎంప్లాయీస్ మొదలు, భూమి లేని వారికి భూమిపివ్వడం మున్నగు పరుద్దేశాలన్నీ కూడ విచ్ఛిన్నమైపోవడం అయిపోతాయి. అందువల్ల, ఇన్‌కం బేసిస్ తీసుకుంటే బాగుండేది. ఏకరేజ్ బేసిస్ చాల సైంటిఫిక్ అని వాదిస్తున్నారేమో గాని, కంక్లూజన్స్‌కు రావడంలో చాల ఇబ్బందులు ఉన్నాయని నేను భావిస్తున్నాను. ఉందువల్ల, దీనిని తీసి పరిశీలించాలి. మాచాలంటే, సీలింగు కి.600 కంటె మించవచ్చుము. హైదరాబాదు చట్టములో బేసిక్ యూనిట్‌గా 800 రూపాయలు ఉంచాము. ఇప్పుడు కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ ఎక్కువ అయిపోయి, ఆదాయాలు వచ్చే స్థితిలో మార్పులు ఉన్నాయి కనుక, ఒక వేది మంచివారి ఆదాయాలు తీసుకొన్న విషయాన్ని చాలిక్యులేట్ చేసి, అసెస్ మెంటు

చేయడానికి నిర్ణయాలకువస్తే అవి చాల సైంటిఫిక్‌గా ఉంటాయని నేను భావిస్తున్నాను.

సెనెన్సీకి సంబంధించి వేరే ఒక బిల్లు ప్రతిపాదిస్తానని మంత్రిగారు చెప్పారు అది ఎప్పుడు వస్తుందో ఈలోగా సీలింగు బిల్లు పాస్ అయిపోతే అసెస్ మెంటు జరుగుతుంది కదా. సెనెన్సీ క్రింద ఉన్న భూమిని సీలింగులోనికి తెచ్చే అవకాశంలేదు. భూస్వామికి వున్న భూమినే సీలింగు నిర్ణయించడంలో తీసుకుంటారు. ప్రొటెక్టెడ్ సెనెన్సీ క్రింద, సాధారణ సెనెన్సీ క్రింద ఉన్న భూములు లెక్కలోనికి రావు. ఈ బిల్లుకు సెనెన్సీ బిల్లుకు ఏమీ సంబంధం లేదని మంత్రిగారు చెప్పారు మరి, బిల్లు ఏ విధంగా తెస్తారో తెలియదు అనేక కాంప్లికేషన్సుకు దారితీస్తుందేమోనని భయంగా వున్నది. రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు లెక్కలు దాఖలు చేయడంలో ఇబ్బందులు వస్తాయేమోనని అనుమానంగా ఉన్నది. ఇందుకు పూర్వం తెచ్చిన ముసాయిదా బిల్లులో యీనాడుంచే సెనెంట్స్ అందరూ కూడ భూస్వాములుగా మారిపోవుటకు ఒక ప్రొవిజన్ ఉండెడిది. ఇప్పుడు కూడ, ఆ విధంగా తెచ్చినట్లయితే బాగుండేది. ఇప్పుడు రెవిన్యూ ఆఫీసరులకు కొంత పని కల్పిస్తున్నారు. వారాపని చేయడంలో బారపాట్లు జరుగుతాయని నేను భావిస్తున్నాను. తెలంగాణాలోని ప్రొటెక్టెడ్ సెనెంట్స్‌కు యీ బిల్లువలన ఇబ్బందులు కలుగుతాయని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

ఈ బిల్లులో ఎగ్జంప్షన్స్ విషయం చాల విచిత్రంగా వున్నది ఎ నుంచి పాన్ వరకు భూమిని క్లాసిఫై చేశారు ప్లానింగు కమిషను ఒప్పుకోలేదు కాబట్టి ఎగ్జంప్షన్స్ తెడుతున్నాము అంటున్నారు కాని, 5400 కు ప్లానింగు కమిషను ఎందుకు ఒప్పుకొనలేదో, మళ్ళా యిప్పుడు ఎగ్జంప్షనులు ఇస్తే ఎందుకు సమ్మతిస్తున్నారో చాల విచిత్రంగా ఉన్నది. బిల్లును ఉన్నట్లుగా వుంచి, 5400 ఉంచినట్లయితే ఎవరికీ ఏమీ ఇబ్బంది లేకుండెడిది. హైదరాబాద్ ప్రభుత్వం చేసిన చట్టములో నరసమానముగా లేకపోయినప్పటికీ కూడ ప్రొటెక్షన్ ఫీల్డ్ ఆఫ్ లెజిస్లేషన్ అని చెప్పుకునే అవకాశముండెడిది. సీలింగు 8600 రూపాయలని పెట్టి, అన్ని రకాల ఆభిప్రాయాలకు, అరోపణలకు అవకాశమిచ్చే విధంగా ఎగ్జంప్షనులు ఇచ్చే ప్లానింగు కమిషనువారు ఏ విధంగా సమ్మతము తెలిపినారో, యీ ప్రభుత్వం వారు ఆ ఎగ్జంప్షనులను ఏ విధంగా తగ్గించివేశారో అర్థం కాకుండా ఉన్నది. దీనిని పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి కమలాదేవి (శ్రీ కె. వి. రంగారెడ్డి)—ప్లానింగు కమిషను తిరిగి ఆమోదించుకుంది. వారు పరిపరిధి అతిక్రమణ చేస్తున్నారు, అది వారైన విధించారు.

*శ్రీ డి హనుమంతరావు (జగత్యాల్) — నేను చదవకుండ ఆక్షేపణ తెలుపడం లేదు 5400 రూపాయలకు సీలింగుకు ప్లానింగు కమిషను ఒప్పుకోని కారణం, మరి అన్ని ఎగ్జంప్షనులకు ఒప్పుకొంటున్న కారణం అర్థం లేకుండా ఉన్న దని మనవి చేస్తున్నాను

శ్రీ కె వి రంగారెడ్డి — వారు, చదువలేదు కనుక అయోమయంగా ఉన్నది నేను చెప్పిన ఉపన్యాసం విన్నా అయోమయంగా ఉండకపోను

శ్రీ డి హనుమంతరావు — అర్థం చేసుకోవాలనే ఉద్దేశంతో మంత్రిగారి ఉపన్యాసమును విన్నాను ఐదారు విధాలుగా గ్రేజింగ్ ల్యాండ్స్‌కు ఎగ్జంప్షన్స్ ఇచ్చారు ప్లో యూనిట్‌ను దృష్టిలో పెట్టుకొని, ఫామిలీ హోల్డింగును నిర్ణయించినట్లయితే వైటిఫిక్ కంక్లూజన్స్ వచ్చేవని మనవిచేస్తున్నాను ప్లో యూనిట్‌కు గ్రేజింగ్ ల్యాండ్ ఎంత ఉండాలనేది ఆలోచించినట్లు కనబడదు. ఏ క్లాసు భూమి అయితే 6 ఎకరాలు ఫామిలీ హోల్డింగు అవుతుంది మూడవ వంతు గ్రేజింగు ల్యాండుగా విడిచిపెట్టాలన్నారు ఒక్క నాగలితో సేద్యం చేసే రైతు గ్రేజింగు ల్యాండుగా ఎంత విడిచిపెట్టుకుంటాడో ప్రాక్టికల్‌గా మనకు అనుభవంలో ఉన్నది

తోటలకు ఎగ్జంప్షన్స్ ఇచ్చారు 200 ఎకరాల నుంచి వేయి ఎకరాల వరకు తోటలు ఉంటున్నట్లు వింటున్నాము

శ్రీ కె వి రంగారెడ్డి :— 600 ఎకరాలు కూడ ఉన్నది

శ్రీ డి. హనుమంతరావు :— 200 ఎకరాలు మినిమమ్ అని చెప్పాను 200 ఎకరాలు మామిడితోట వుంటే ఆ రైతుకు వచ్చే ఆదాయం 3600 కు మించుతుందో, తగ్గుతుందో గమనించాలి. ఫామిలీ హోల్డింగు, యూ తోటలో వచ్చే ఆదాయం యూ రెండూ కలిసి ఎన్ని వేలు అవుతుంది ? ఇట్లా వుంటే, సాంఘిక న్యాయం ఎట్లా కలుగజేయగలుగుతారు ? భూమిని చుట్టుకోవడంలో పెల్ఫ్ ఎంప్లాయిమెంటు ఎట్లా ఇవ్వగలుగుతారు ? ఈ విషయాలన్నీ కూడ ఆలోచించాలి. దీనికిమించిన విచిత్రమైన సంగతి మరొకటి ఉన్నది. ఎఫిషియంట్లీ మేనేజ్డ్ ల్యాండ్స్‌కు మినహాయింపు ఇచ్చారు. దీనినిబట్టి 40 ఎకరాల భూమి వున్న వాడు ఒక ట్రాక్టర్ కొనుక్కోవటమన్నారు. A practical man cannot afford to be sincere అని చెప్పుకుంటే— మీ ఆబ్జక్షనే చాలా ప్రాక్టికల్ ఆబ్జక్షనే అని చెప్పగలుగుతాము. ప్రాక్టికల్‌గా ఉండే పద్ధతులలో ఈ బిల్లులో ఏ మోసం చేయాలని అనుకున్నామో, మోసంలోని అన్ని వర్గాలను నివారణ చేసే పద్ధతిలో

ఈ బిల్లును చేసామని మనం అనుకోవచ్చును, కాని how far are we sincere to our convictions– మన నిజాయితీ ఎంత ఉందో మరల ఆలోచించి పునఃపరిశీలించాలని మనవిచేస్తున్నాను.

*శ్రీ టి ఎ రాఘవులు (కొవ్వూరు–రిజర్వుడు) –అధ్యక్షా, ఈ బిల్లు చాలా ముఖ్యమైనది ఈ బిల్లు పట్ల సమాజంలో ఉండెటువంటి అన్ని తరగతులవారు, అన్ని వర్గములవారు చాలా ఆసక్తిని చూపుతూ వచ్చిన విషయం తమకందరికి తెలిసినదే వేదలైనవారు తమకు భూమి లభిస్తుందేమో అని ఆశతో వారూ ఆసక్తి చూపించారు అంతే కాదు దానివల్ల సాంఘిక న్యాయం జరుగుతుందని, దానివల్ల ఇతర రంగాలలోకూడా అనేకమైన మార్పులు వస్తాయనే భావంతో చాలా ఆసక్తి చూపుతున్నారు దానిని అనుసరించే రాజకీయ పక్షాలు కూడా ఏ బిల్లు యెడల కనబరచనంత ఉత్సాహం, అందోళన ఆవేశం చూపుతూ అనేక రకాలైన భావాలతో ఈ బిల్లును ఒక చేతి కర్రగా–ఊత కర్రగా తీసుకుంటూ, ఉపయోగించుకుంటూ అటు ప్రెస్సులోను ఇటు ప్లాటుఫారములపైనకూడా దానిని ఆధారంగా పెట్టుకుని ఎంతో అందోళన జరుపుతూ వచ్చారు. బిల్లు రూపంగా ఇప్పుడు మన యెదుట ఉంది ఈ బిల్లును ప్రతిఘటించే వారిని రెండు తెగలుగా మనం భావించవచ్చును. ఈ రెండు తెగలలో ఒక తెగకు చెందిన వాడానికి ప్రాతినిధ్యం– మన మిత్రులు, సభ్యులు రాజగోపాలనాయుడుగారు ఏహించారు ఈ బిల్లును ప్రతిపాదించినప్పుడే అమాత్యశేఖరులు ఒక విషయం చెప్పారు. ఈ బిల్లు ఉద్దేశం మొదటిది అధికాభోగ్యోత్పత్తి, రెండవది, సాంఘిక న్యాయం; ఈ రెండూ సమన్వయం చేయాలనికూడా వారు చెప్పారు. అది చాలా ముఖ్యమైన మాట. మన రాజగోపాల నాయుడుగారు ఒక వాదానికి ప్రతినిధి అని చెప్పాము. వారు చెప్పినదికూడా మనవి జాగ్రత్తగా ఆలోచించాలి. భూమి అనేది చాలా విచిత్రమైన విషయం– ఇది ఒక commodity అవుతుందా, లేక దానికంద classify చేయాలనేదికూడా మనం చాలా ఆలోచించవలసి ఉంటుంది. పెద్దలు, శేబాంశాలు మనకు కలుగుతూ వచ్చింది. వినోబాజీ భూదాన యజ్ఞాలలో భూమి ఒకటి, భూమి పుడమి పట్టం చేసి, కాము, అన్నదాత పిండలాగా జాతీయమవడానికి కుంచించడానికి మన దేశంలో వ్యవహారం కాదు, మనకు అతిథిగా ఉండేదెవరో చెప్పుకోవడం చెప్పుకోవడానికి దానిని ప్రేమించాలి సామో అనే పద్ధతిలో చెప్పుకున్నారు. ఈ భూమిని గురించికూడా ఎలా కొంత వివరించి మాట్లాడుతారో అనే భావంతో వేరొకవిషయాన్ని విడిచి పెడదామని. అయితే భూమి అనే మాట ప్రత్యేకమైన అవసరాలు ఉన్నాయని మాత్రమే కాదు సాంఘిక న్యాయమే కాకుండా ఎన్నో కారణాలకు అంటే మైన ముడిపదార్థం దాని మీద ఉండి రసాయన అవసరాలకు

CC-0. Prof. Jayashankar Telangana Digital Archive. Digitized by eGangotri

వలసిఉంది వృత్తిలోను, జీవనానికి, భుక్తికి,—ఆగ్జన మొదలుకొని ఆహారం విషయంవరకు ప్రతివారు ప్రతి నిముషం unconscious గా భూమినే లెక్క పెట్టుకుంటున్నాడనేది ప్రాతిపదిక అయిన విషయం ప్రాణప్రదమైన విషయం— అమూల్యమైనది భూమి అని చెబుతున్నారు అందుచేతనే అన్ని రాజకీయ పిడాతి వారు దానిని గురించి తీవ్రంగా ఆలోచించడం జరుగుతోందని నేను అనుకుంటు న్నాను కేవలం మానవ వృత్తికి విరుద్ధమైన బిల్లు ఇది రాజ్యాంగంలో చెప్పబడిన ప్రాతిపదిక, మౌలికమైన సూత్రాలకు స్వతాలకు విరుద్ధంగా ఉంది ఒక మానవుడు స్వేచ్ఛగా భారతీయపౌరుడుగా ఆస్థిని గడించుకుని అనుభవించే హక్కు ఏదైతే ఉన్నదో దానిపై సూత్రప్రాయంగా గరిష్ఠ ప్రమాణం అనేది పెడుతున్నారు, అంతేకాక ఇతరత్రా ఆస్థులనన్నింటిని విడిచిపెట్టి ఒక్క భూమిని వేరుచేసి, దానిని ఒకవిధంగా విశేషంగా ఆలోచించి దానిపై మాత్రమే గరిష్ఠప్రమాణం పెడుతున్నారు ఈ విధంగా ఒక రకమైన అన్యాయమైన వివక్షత చూపుతున్నారు — ఈ రకంగా రాజగోపాలనాయుడు గారు వాదించారు. అయితే మనం ఒక సంగతిని మరిచిపోరూడదు భూమి అనే దానిని ఇండస్ట్రీస్ లో పెట్టుకుని దానిని సంస్కరించగలిగితే మన జీవితంలో ఇతరత్రా ఆస్థులను డించే విధానాల మీద కూడా ఎంతో ప్రభావం ఉంటుందనే సంగతి ఈ వాదం చేసేవారు గమనించ వలసిందని నేను మనవి చేస్తున్నాను. ఒక్కసారి basis అయిన భూమి విషయమై ఆలోచించి సీలింగు పెట్టగలిగితే దాని ప్రభావం ఇతర రంగాలలో గడించే ఆస్థులపై కూడా ఉంటుందనే సంగతి మనం ఒప్పుకోవాలి అని మనవి చేస్తున్నాను. నాది అని ఒకటి ఉండాలని, నేను గడించాలని అనుకోవడం మానవప్రవృత్తిలోఉందని దానిపల్లవచ్చే ఉత్సాహాన్ని తీసివేస్తే సమాజంకోసం గడించడం అనేది కాని, సమాజాన్ని ఉద్ధరిస్తున్నాను అనే భావంతో కష్టపడడం కాలి ఉండదు. కనుక, ఈ బిల్లును అధికోత్పత్తి పేరుతో తెస్తున్నప్పటికి, దానివల్ల ఉత్పత్తి కుంటుపడుతుంది. అనేవాదం ఒకటి ఉంది. ఇదికూడా సాధ్యమైన వాదం కాదు. Ownership అనేది ఎప్పటికి మారకుండా ఉండే భావంకాదు. అది చాలా fluid concept, elastic concept. Ownership is nothing more than a bundle of rights. Ownership స్వామ్యం అనే దానిలో అనేక హక్కులు ఇమిడి ఉన్నాయి. స్వామ్యం అనేది మొత్తం ఒకే వ్యక్తిలో ఉండాలా, అనేక మంది ఒకే సమయంలో స్వామ్య కలిగి ఉండవచ్చునా అనే సంగతి మాము అర్థంచేసుకోవచ్చును. వెన్ను వాజెమిలో ఉంది, దాని owner నేను కావచ్చును. ఇతరులు వెళ్ళినప్పుడూ వారి అనుమతితో పోవచ్చేటట్లు ఉండవచ్చు ఉపయోగించుకోవచ్చును. Possession, ownership, fractional ownership ఈ భావాలన్నీ మానవుడు క్రమక్రమంగా అభివృద్ధిచేసుకొన్నాడు. వీటిలో కొన్ని

సీలింగ్‌లో ఉన్నంతమాత్రాన ఆభూమి నాదికాదే అనే భావంతో మానవుడు అస్తవ్యస్తమై మనోవ్యాధితో చచ్చిపోయే పరిస్థితిరాదు వాకు 10 ఎకరాలు ఉండవచ్చు ఆ 10 ఎకరాల డైటిల్ డీడ్సు తీసుకువెళ్ళి బ్యాంకులో పెట్టవచ్చును. 10 ఎకరాలుగట్లు తీసివేసినా అందుకు సంబంధించిన valuable document ఉంది. 10 ఎకరాలు owner ను అనే భావం వాకు ఉండవచ్చును Immediate possession లేనంత మాత్రాన ownership కు దెబ్బ తగులుతుందేమో అని initiative నాశనమై పోతుందేమోఅని ఉత్పత్తిమూలానికే దెబ్బ తగులుతుందనే వాదం అన్యాయం అందులో 20వ శతాబ్దంలో మానవుడు పెరుగుతున్నాడు. అభ్యుదయకరమైన భావాలు అనేక రంగాలలో వచ్చినట్లే ఈ రంగంలోను వస్తున్నాయి అయితే మిత్రులు రాజగోపాలనాయుడు గారు ఒక చిక్కు ప్రశ్న లేవదీశారు. కష్టపడి ఒక్కొక్కతరానికి ఒక్కొక్క మడిచొప్పున గడించారు. దానికి నామమాత్రమైన పరిహారం ఇచ్చి తీసుకోవడం మోసంకాదా, దోపిడీ కాదా, confiscation కాదా అని అంటున్నారు ఈ విషయంలో తమకు ఒక విషయం మనవి చేస్తాను. ఇటువంటి ప్రశ్నలు మన దేశంలోనే రాలేదు అమెరికాలో అబ్రహాం లింకన్ కాలంలో ఇదే రకమైన ప్రశ్నవచ్చింది, వారు slave trade abolish కావాలని అన్నారు Slaves ను డబ్బుపెట్టి కొనుక్కుని పశాఖీ తోటలో పెట్టుకొని ఉంటున్నవారు ఆ శాసనంవల్ల భీకరుగా అయిపోతున్నాడు, అది వ్యాయమా, ఆనాడు వున్న పద్ధతి ప్రకారం కొనుక్కున్నాడు కదా, వ్యాయసమ్మతంగానే చేపాడుకదా, వానికి ఏ నష్ట పరిహారం ఇవ్వకుండా slave trade abolish చేస్తామంటే ఎట్లా అని constitutional pundits పాయింటు raise చేసారు. భూమి అనేది వాది అని అనుకోడం పొరపాటు, ఎవరైనా భూమి నాదిఅని అంటే భూమే నవ్వుతుంది! భూమిని గురించి ఆధేక కోణంలో విస్తృతార్థంలో ఆలోచిస్తే 20వ శతాబ్దంలో మనం వున్నాము. మహాత్మాగాంధీ వంటివారు ఉన్నప్పుడు కాలం భూమి ఆవేది ఇతరుల ప్రాణాలకు సంబంధించిన స్వవిషయం, దానిని వా చేతిలో పెట్టుకొని, వా ఇష్టం వచ్చినట్లుగా, అకరం వాడికి ఉన్నట్లు ఉందా, లేదా అనే విషయం ఆలోచించవలసిందిగా బాగును చేయమనే చెప్పాడు వాకు ఉందా freedom గురించి రాజ్యాంగం చెబుతోంది అందరూ hey freedom ends where your nose begins, వా ఫ్రీడం ముక్కు దగ్గర ముగుస్తుంది అంటూ సలహా ఇచ్చినట్లు వాని ఫ్రీడంకు మరొకరి ముక్కు తగలకుండా freedom ఉండడానికి లేదు. స్వాతంత్ర్యం, స్వేచ్ఛ అనే మాటలు మనిషిలో పాడుగా బాని వ్యాకాంక్షలు తీర్చే అవ్యాయ మైతే, స్వాతంత్ర్యం అనేది భూమి పట్టాలకోసం శతాబ్దాలనుండే ఉండవలసి ఉండదనీ అందరు మనం మరచిపోలేదని చెబుతున్నాను.

అయితే రెండవపక్షం నుంచి ప్రతిఘటించే వారు కూడా లేకపోలేదు. "కమ్యూనిస్టు సోదరులు కాంగ్రెసువారు ఒకలే చెబుతున్నారు" అని రాజగోపాల నాయుడుగారు చెప్పారు. ఇది చిత్రాతి చిత్రమైన విషయము. "మీరు అసలు భూస్వాములు ఇది భూస్వాములను రక్షించే బిల్లు భూస్వాములను సంస్కరించేది కాదు" అని కమ్యూనిస్టులు చెప్పేది చెవులార వింటూకూడా "వారు మీరు అన్న దమ్ములు ఇద్దరూ ఒకటై చేస్తున్నారు" అనడం ఎంతవరకు న్యాయము వారు తెలుగులోనే చెబుతున్నారు ఇంగ్లీషులో చెప్పడంలేదు. వీరిలోని logic నేను అర్థంచేసుకోలేక పోతున్నాను "మీరు కేవలం అభ్యుదయ భావాలకు విరోధులు, ఇదంతా నేతి బీరకాయ మాదిరిఉంది ఈ బిల్లువల్ల ఎవరికి ఎటువంటి సాంఘిక వ్యాయము కాదు. ఆధికోత్పత్తి కాదు" అని కమ్యూనిస్టు సోదరులు చెబుతూంటే "ఈ బిల్లు పెట్టి ప్రపంచాన్నీ పాడు చేస్తున్నారు. ఉత్పత్తి నాశనం అయినపోతున్నదో అవి రాజగోపాల నాయుడుగారు చెప్పుతున్నారు. ఇది వింటూ ఉంటే ఒక్కొక్కసారి శాంకోపాంజాను ఊహించుకున్న విండ్ మిల్లు మీద యుద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది విండ్ మిల్లు అన్నపద లేదు Sancho panza fighting against the wind mills అదే నాకు చాల చిత్రంగాఉంది మనం ఒక విషయం మరువకూడదు ఇటు కుడిప్రక్క ఉంది అటు వామపక్షం ఉంది. ఈ రెండు పక్షాల మధ్య నలిగిపోకుండా సమాజంలో విప్లవాత్మకమైన మార్పును సాధ్యమైనంతవరకు ఎవరి మనస్సు కూడా బాధపడకుండా అహింసాత్మకమైన ధోరణిలో మార్పు తేవాలనే భావంతోచేసిన బిల్లు. అయితే వారు తెలుసునను. ఈ బిల్లు శాసనం కాకముందు యీ బిల్లు గురించి ప్రచారం జరుగుతున్న సందర్భంలో అద్భుతమైన మానసిక విప్లవం భావ ప్రపంచంలో జరిగింది. అనేకమంది అప్పుడే భూములను అమ్ముకోడం, పేదవారికే అమ్మడం జరిగింది. ఇది గొప్ప మార్పు కాదా? "కేవలం Land reforms చేసిన తరువాత surplus land ఉండదు, పప్రకార్థ సేద్యం వస్తుంది. రైతులు కూలీలుగా మారిపోతారు భూమిలేకుండా" అని చెబుతున్నారు, భూమి అప్పుడే లేకుండా పోయింది. అదికూడా గమనించాలి. భూమి పేదవారికే దొరికిందా, భిన్న ఎకరాలు వచ్చిందా, ఎకరాలు వచ్చిందా ఈ గ్రామంలోని పేదవారికే వచ్చిందా అవేశాలు కాకుండా భూమికి సంబంధించిన యూజమాన్యం గురించి భావవిప్లవం జరిగింది. అది ఆచరణలో చాల ఆలోచింపచేస్తుందని మనసు చేస్తున్నాను. నిజమే, పేదవారికి భూములు ఇచ్చి ఉంటే ఆహారపరిస్థితి కష్టంగా ఉన్న సందర్భంలో మీరంవారికి తోడ్పడి వారిని ఆదుకోవాలి. ఈ సందర్భంలో ఉన్న ఆపత్కరణం గురించి ఎత్తిచూపడం బాగా జరిగింది. ఆలోచిస్తున్నదే కాని మనచేతులోకి వీలులేదు. కమ్యూనిస్టు సోదరులు ఒక విషయం చెప్పారు. "మీరు వేసేటటువంటి మార్పు ఏ కొద్దిమంది మార్పు

కానేకాదు మినహాయింపులతో కూడిన వ్యవహారం నేతి బీరకాయలో నేయి ఎంత ఉందో, Land reforms వల్ల మిగిలే land అంతే దీనివల్ల జరిగే సాంఘిక న్యాయం ఎంత ?" అని చెబుతున్నారు మనదేశంలో పొరుని సగటు ఆదాయము 270 రూపాయలు. పట్టణ ప్రాంతాలు పల్లెప్రాంతాలు కలుపుకొన్న సగటు ఆదాయం అది పల్లెప్రాంతాలను దృష్టిలో పెట్టుకుంటే లెక్క వేస్తే ఇంకా తక్కువగా ఉంటుంది ఒక కుటుంబంలో అయిదుగురు వున్నారనుకోండి. 5 × 270=1350 దానికి సుమారు 2½ రెట్లు ఆదాయం 3,600 అనే concept వచ్చింది. దానికి మూడు రెట్లుకూడా కాదు అయితే మన మిత్రులు లక్ష్మణ దాసుగారు చెప్పినట్లు ఒక ప్రక్కన ఉన్నటువంటి వారికి మరొక ప్రక్కన లేనటువంటి వారికి మధ్యపూర్తిగాని నిమ్నోన్నతములు తగ్గించాడానికి drastic గా కాకుండా నెమ్మది నెమ్మదిగా ఏ విధానం అవసరమో ఆ విధముగా బిల్లుతెచ్చారు మనది పేదదేశం అని చెప్పినప్పుడు 270 రూపాయలు మాత్రమే తల సగటు ఆదాయముగా ఉన్నప్పుడు 5 మంది కలిగిన కుటుంబానికి 3600 రూపాయలు ఆదాయమువస్తే భూకుండం ఉండడంవల్ల వచ్చేది యేమీ కాదు. ఇది ఎన్నో రెట్లు కాదనే సంగతి మరచి పోకూడదు ఈ బిల్లు చాల ప్రాముఖ్యమైనది. మనమంత్రి వర్యులు ఉద్దేశించిన అధికాహారోత్పత్తి, సాంఘికన్యాయం కలుగజేయడమే కాకుండా దేశశ్రేయస్సును ముందుకు తీసుకుపోయే భాగంలో చాల ప్రాముఖ్యత వహిస్తుందని మనవిచేస్తూ యీ బిల్లును హృదయపూర్వకంగా సభోర్టు చేస్తున్నాను.

*శ్రీ యమ్ వి కే ప్రసాద్ (చెన్నూరు):-అధ్యక్షా, ఈ Land ceiling Bill మన కానన వేళముందు చాలాకాలం నుంచి ఉన్నది. ఈరోజున అది చట్టం చేయడం కోసరం మనముందు చర్చ జరుగుతోంది. ఇది చాల ముఖ్యమైన బిల్లు అని కూడా మంత్రిగారు చెప్పారు. ఇతర సభ్యులు చెప్పారు. కాని దీనిలో ఉండే వివరాలను చూచినప్పుడు ముందు ప్రతి పక్షం తరపున బిల్లుకెక్కిగారు ప్రధాన విషయాలు వివరించారు. ఏ ఆశయంకోసమైతే యీ బిల్లు ప్రవేశ పెట్టబడిందో ఆ ఆశయం ఏ మాత్రం నెరవేరదని, ప్లానింగ్ కమీషను చెప్పిన పద్ధతి ప్రకారం గాని యితివరకు ప్రోగ్రాము ప్రమాణం చేసిన చట్టంలో ఉన్నవాటికికూడ విరుద్ధమయిన ఉండని వేరే ప్రజలకు మాట్లు పెంచడం యీ బిల్లుద్వారా కొన్ని చోటులు జరిగింది. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ప్రతిపక్ష పార్టీ తరిన్ను రాజకీయాలు గాయపడిగారు కూడా ఈ బిల్లును స్వాగతించారు. అంటే దీనిలో అద్భుతమైన మంచి కనిపించబట్టి కనిపిస్తూండాలి. భూకాంక్షలున్న వీ

పారేస్తున్నారు వాళనం చేస్తున్నారు" అని స్వతంత్రపార్టీ తరపున వారి పార్టీ కార్యక్రమంలో వ్రాసి ఉన్నిదానిని ఒప్పుగించారు అది ఊరికే ఏదో సిద్ధాంతాన్ని ఒప్పుగించినట్లు ఉంది. బిల్లులో ఏముందో ప్రొవిజిన్సు ఏమున్నయో చూసినట్లు కనిపించడంలేదు ఏ విధంగా వారుచేసే సిద్ధాంతం ఇప్పుడు ఏ విధముగా అమలు జరుపుతారో ఎక్కడా కనిపించడంలేదు ఎందువల్లనంటే అది ఇక్కడ లేదు కనుక వాస్తవంగా ఈ బిల్లులో సీలింగు పేరట సీలింగు అనేది లేకుండా చేయడం జరిగింది. రెండవది, భూస్వాముల భూములన్నీ యథావిధిగా ఉంచామని గ్యారంటి ఇచ్చారు. దీనికి ఉదాహరణ ఈ రోజున ఆంధ్రదేశములో ఉన్న పెద్ద పెద్ద భూస్వాములు, జమిందారులు కాంగ్రెసు పార్టీలో ఉన్నారు ఇంకా వారు ధైర్యముచేసి స్వతంత్రపార్టీలో చేరినట్లు కనిపించడంలేదు వారందరు ఈరోజున బిల్లును ఆహ్వానిస్తున్నారు. కొంతమంది కాంగ్రెసు సభ్యులు ఈ బిల్లును వ్యతిరేకిస్తూ మాటలాడారు అటువంటి ఎవరో ఒకరిద్దరుతప్ప వారు భూస్వాములు కారు పెద్దపెద్ద భూస్వాములందరు కాంగ్రెసులో ఉండి సెలక్టు కమిటీలో ఉన్న వారు బిల్లును ఆహ్వానించి సెలెక్టు కమిటీలో చేసిన మార్పులతో సంతృప్తి చెంది తిరుపతి కొండమీద చివరసారి ఈ బిల్లు చూశిన స్వయంపానికి సంతోషించి తిరు ప్రసాదం చేయించుకొని ఆనందంతో తిరిగివచ్చారని కొన్ని వార్తలు వచ్చినాయి. కనుక స్వతంత్రపార్టీవారు ఈరోజున ఏదో మొత్తం సిద్ధాంతం పేరుతో దానిని వ్యతిరేకించాలని వ్యతిరేకించడము తప్ప వారు చట్టబద్ధంగా చేశారో దానిని ఆంధ్ర ప్రదేశములోని కాంగ్రెసు ప్రభుత్వము అమలు జరుపుతున్నారని నిజముగా లోలోపల సంతోషిస్తున్నారు. స్వతంత్రపార్టీ వారో వ్యతిరేకించాలని వ్యతిరేకిస్తున్నారు తప్ప అది వాస్తవమైన వ్యతిరేకత కాదు అని మనం అర్థం చేసుకోవలసి ఉంటుంది ఇక ఈ బిల్లు విషయానికి వద్దాము. మనముందు కొన్ని ప్రధాన విషయాలు ఉన్నాయి. నిజానికి కేంద్రంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం వారే అనేక దృష్టితో land reforms గురించి కొన్ని standards పెట్టింది. అంతకు ముందే తెలంగాణాలో ఒక చట్టము వుంది ఈ రెండింటిని మన ప్రభుత్వము వాదని వాటికి విరుద్ధమైన బిల్లును తీసుకొని వచ్చింది. హైదరాబాదు చట్టము unscientific, అది మనికిబాదని చెప్పి, కొత్త పద్ధతులతో, శాస్త్రీయ విధానములో ఈ బిల్లును తీసుకొని వచ్చామని రంగా రెడ్డి గారు అంటున్నారు. 2000 ఎకరాలకు సీలింగు విషయము ఆరోజున మాకు పరిగా తెలియదు. అచరణలో అది సరిగా లేదనో చెప్పారు. అనుభవము ద్వారా శాస్త్రీయ పద్ధతిని చేర్చుకొని దానినిబట్టి ప్రోత్స చట్టము తీసుకొని వచ్చామని అంటున్నారు. కాని ఏమీ మార్పులేదని అంటున్నారు. ఇది చాల ఆశ్చర్యకరమైన విషయము ఆరోజున తెలంగాణాలో ఈ విధానాలన్నీ పెద్ద భూస్వాములు లేరుకాబట్టి ఆక్షేపణలే లేకపోయాయి

గారి సుదాన ఉద్యమము బయలుదేరింది అప్పుడు వాటికి ప్రతిబింబముగా ఆ చట్టము చేయవలసివచ్చింది ఆ చట్టమువల్ల 6 లక్షల ఎకరాలు తెలంగాణాలో పంచడాని, అవకాశం వుందనికూడ తేలింది. ప్రభుత్వమిచ్చిన rules ని బట్టి 6 లక్షల ఎకరాలని తేలింది కాని ఒక్క గుంట అయినా పంచారా అంటే లేదు. తరువాత వాటిని అమలు చేయడానికి ప్రభుత్వము ఏమాత్రము ప్రయత్నము చేయలేదు భూస్వాములంతా చెప్పారు. "అయ్యా, మీరు చేసిన చట్టము ప్రకారము ఇంత భూమి వుంది మీరు తీసుకోండి, మీరు తీసుకోడానికి హక్కు వుంది" అని భూస్వాములు returns ఇచ్చారు కాంగ్రెసు ప్రభుత్వము దానిని తీసుకోలేదు తరువాత భూస్వాములు ఆ భూములను అమ్ముకోడానికి కూడ అవకాశమిచ్చింది ఆ కారణంచేత ఈరోజున భూమి మిగులకుండా పోయింది. దానిని అమలు చేయలేదని ప్లానింగు కమిషన్ విమర్శించింది ఇదివరకు చేసిన సీలింగు చట్టమయితే నేమి, Tenancy Act అయితే నేమి లోపభూయిష్టముగా వున్నాయని ప్లానింగు కమిషన్ చెప్పింది Malafide transfers లేకుండా చేయాలని విమర్శించినది. నేను స్పష్టముగా ఎత్తి చెప్పవలసిన పని లేదు అది దేశమునకంతకూ తెలుసు ఆ చట్టమును అమలు చేయడములో లోపాలు జరిగినందువల్ల కొంతమంది tenants evict చేయబడ్డారు తెలంగాణా అనుభవాన్ని పెట్టి పారేశారు ప్లానింగు కమిషన్ మనముందు పెట్టిన సూత్రాలను పెట్టి పారేశారు ప్రైవేటు వాడు అప్పులోవున్న ప్రావిజన్సు unscientific పేరిట పెట్టివేసి కొత్తరకము బిల్లును తీసుకొనివచ్చి పెట్టారు. తెలంగాణా బిల్లులో కుటుంబానికి 3600 ఆదాయము అని వుంటే, ఇక్కడ 5 మందిగల కుటుంబానికి 60, 70 వేలు ఆదాయమువచ్చే భూమిని వదలిపెట్టడానికి బిల్లును తీసుకొని వచ్చారు. కుటుంబాన్ని ఎందుకు unit గా తీసుకోకూడదు. హిందూ చట్టము ప్రకారము వున్న హక్కును తీసివేయడానికి హక్కు ఏమి ఉంది అని చెప్పారు దానిని మార్పు చేసే హక్కు లేదా constitution కు విరుద్ధమా అనేది మంత్రిగారు చెప్పలేదు. కేరళ రాష్ట్రములో కమ్యూనిస్టు ప్రభుత్వము చేసిన బిల్లును ప్లానింగు కమిషన్ ఆమోదించినది. కుటుంబాన్ని unit గా కేరళ ప్రభుత్వము తీసుకొన్నది. ఇంతకంటె భూమి ఎక్కువ వుండకూడదని వారు బిల్లులో పెట్టారు. దానిని ప్లానింగు కమిషన్ అంగీకరించలేదా? మన ప్రభుత్వముకూడ కుటుంబాన్ని unit గా ఎందుకు తీసుకోలేదు; వ్యక్తినే ఒక unit గా తీసుకొని సీలింగు అనే పేరుతో ఒక అమానుష్యపు వ్యాయామములో ఈ బిల్లును తీసుకొని వచ్చారు. భూస్వాములు తమ భూములను యథావిధిగా వుంచుకోడానికి అవకాశాలు కల్పించారు. భూమి యొక్క అంచనా ఇవ్వాలని వుంటుంది. ఇటువంటి పొరబాటు జరుగకూడ దేశాము. తెలంగాణాలో 6 లక్షలు

ఎకరాలు వుంటుందని అనుకొన్నాము అది పొరపాటు అంచనా అన్నారు. భూస్వాములు ఇచ్చిన Returns వల్లనే తెలింది ప్రభుత్వము నిర్లక్ష్యము చేయడమువల్ల భూస్వాములు అమ్ముకోడానికి కూడా అవకాశము కల్గింది. కళా వెంకట రావుగారి బిల్లులో పెట్టిన ప్రొవిజను అంటే భూమి పంచడంకోసము పెట్టిన ప్రొవిజనుకూడ తీసిపారేశారు Exemptions దీనిలో కొత్తగా పెట్టారు దానివల్ల వస్తుందనుకొన్న 2 వేలు 3 వేలు ఎకరాలుకూడ రాదనుకొని తీసిపారేశారు ఐ 5,400 ఆదాయమునే తగ్గించండి అని ప్లానింగ్ కమిషన్ మిగిలినవారు అంటూ వుంటే ఇంకా దానిని గూర్చి ఇంకా ఎక్కువ ఆదాయమువచ్చే విధముగా సెలక్టు కమిటీ చేసినది అంటే ఇది చాల అపూర్వమైన విషయము. మనము ఉద్దేశించిన ఆశయము ఈ బిల్లువల్ల నెరవేరదని మనని చేస్తూ దీనిని అంగీకరించలేక పోతున్నాము.

*శ్రీ టి రామచంద్రారెడ్డి (పుట్టూరు):– అధ్యక్షా, 5 సంవత్సరాలనుంచి ఈ బిల్లు వస్తుంది, వస్తుందనిచెప్పి చేసులో నలుమూలలనుంచి ప్రజానీకము ఎదురు చూస్తున్నది కనీసము ఈనాటికైనా ఈ బిల్లును తీసుకొని వచ్చినందుకు ప్రభుత్వాన్ని ఒకవైపు ప్రశంసిస్తూ వున్నాను కాని పూజనీయులైన కళా వెంకట రావుగారు ఏర్పాటుచేసిన బిల్లుకు, ఈ దినము రెవెన్యూశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన బిల్లుకు చాల తారతమ్యమువుంది అని చెప్పక తప్పదు. ఈ బిల్లు ఎవరిని ఉద్ధరించుటకు, ఎవరిని తృప్తిపరచుటకు అనేది అర్థము కాకుండా పోతోంది. అసలు Land reforms యొక్క ఉద్దేశమేమిటి? పేద ప్రజానీకమునకు surplus land ను పంచిపెట్టాలనే ఉద్దేశ్యము కదా ఈ బిల్లు అత్యము. 1955 లో కర్నూలులో కల్లూరి చంద్రమౌళిగారు ప్రవేశ పెట్టినారు. కళా వెంకటరావుగారి ప్రభుత్వములో దానికి ఒక స్వరూపము ఇచ్చారు. వారు తలవని తలంపుగా, ఆకస్మాత్తుగా స్వర్గస్థులైనారు. వారు ఇదివరకు చేసిన అప్పటి ప్రతిపాదనలకు, ఈ బిల్లుకు చాలా తారతమ్యం వున్నది. ముఖ్యంగా ఎగ్జెమ్షన్స్ తెచ్చి ఈ బిల్లుకు కళంకము తెచ్చారని చెప్పక తప్పదు. ఎగ్జెమ్షన్స్ అనే చేయితో ఎక్కువ భాగం తీసుకోగా మిగిలిన భూమి పోతూవుంది. రెండోవైపు ఎటువంటి నిబంధనా లేకుండా, ఎలాంటి పరిమితి లేకుండా ఎన్నో వేల ఎకరాలు తోటలు అనే చేయతో మినహాయింపు ఇవ్వటం అన్యాయం, దుర్మార్గమని మనవి చేస్తున్నాము. ఈనాడు ప్రతి భూస్వామునకూ అనే వాళ్ళు క్రింద వందలకొలది ఎకరాలకు మినహాయింపు చేసుకొనే అవకాశం ఈ బిల్లువల్ల కలుగుతున్నది. అందువల్ల ఇక మిగిలే భూమి ఏమీవుండదు. మరి ఎవరిని ఉద్ధరించటానికి ఈ బిల్లు తీసుకువస్తున్నారో అర్థంకాకుండా వుంది. లాంచర్లు, బాండ్ రిపోర్ట్స్ బిల్లు లేకపోయినా ప్రభుత్వం కొనుక్కుంటుంది.

(Mr Speaker in the Chair)

Lands covered by tea, coffee or rubber plantations;

Lands on which orchards are raised, where they constitute reasonably compact areas,

Lands of specialised farms engaged in cattle-breeding, dairying, wool raising or the like,

Sugarcane farms operated by sugar factories,

Efficiently managed farms consisting of compact blocks

అంచె ఆర్ డి వో ను పట్టుకొని వాడికూడా ఆదర్శమైన సుక్షేత్రమే అని ఎగ్జెమ్షన్ తీసుకోటానికి అవకాశం వుంది ఇలా అన్నిటిని ఎగ్జెమ్ట్ చేస్తే చివరకు మిగిలేది ఏమీ వుండదు చివరకు ఇది కొండను త్రవ్వి ఎలుకను పట్టిన తీరుగావుండి తప్ప మరోవిధంగా కాదు ఈనాడు ఇక్కడ 302 మంది యం. ఎల్. ఎ లు వున్నారు. వారందరన్నా నేను అడుగుతున్నాను వారి హృదయాలమీద చేతులు వేసుకొని చెప్పమనండి ఇది సక్రమంగా వున్నదేమో; సంతృప్తిగా వున్నదేమో? వాస్తవంగా లేదనే చెబుతారు. మనం ఏదైనా చేస్తే దానికి ప్రజలనుండి మెప్పు రావాలి. దానివల్ల సత్ఫలితాలు కలగాలి. అప్పుడే అది బాగుంటుందని నా వ్యక్తిగత అభిప్రాయం. అవేమీ దృష్టిలో పెట్టుకోకుండా, ఎవరిని ఉద్ధరించటానికి ఈ బిల్లు తెచ్చారో నాకు అర్థం కావటంలేదు అందుచేత ఇప్పటికైనా ఆలోచించి, కొన్ని మార్పులు చేసి సరైన ప్రతిపాదనలు తీసుకువచ్చి సక్రమమైన విధంగా మార్పులు తీసుకురావడానికి మంత్రులు దీనిని రీకన్సిడర్ చేయాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- తిరిగి రేపు ఉదయం ఎనిమిదన్నర గంటలకు సమావేశ మవుతాము.

The House then adjourned till Half-past Eight of the Clock on Friday, the 1st July, 1960.